ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-4-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 69 పేజీలు : 10+4 వెల : 6.50


రాజస్థాన్‌లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

సిఆర్‌పిఎఫ్ పరీక్షలు ప్రాంతీయ భాషల్లో జరపాలి: స్టాలిన్

5లో



2లో

ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, మదుమలై టైగర్ రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించిన ప్రధాని మోడీ. తాజాగా ఆస్కార్ పురస్కారం పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రంలో నటించిన బొమ్మన్, బెల్లి దంపతులు ఈ సందర్భంగా ప్రధాని మోడీని కలుసుకున్న దృశ్యం

## టైగర్ రిజర్వులో ప్రధాని

### ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలసిన 'విస్పరర్స్' విజేతలు

## వెంటనే వరి కొనుగోలు



### ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

### జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభావార్త తెలిపింది. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,సివిల్ సప్లయ్ కమిషనర్ అనిల్‌కుమార్‌లకు సిఎం ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించి తక్షణ చర్యల్లో భాగంగా సోమవారం ఉదయం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత ఏర్పాట్లు,కార్యాచరణకుచర్యలు చేపట్టాలని సిఎస్ శాంతికుమారిని సిఎం ఆదేశించారు. గతంలో నిర్వహించిన విధంగానే ఈసారి ఏడు వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నింటిని ప్రారంభించి,వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని సిఎం కెసిఆర్ సూచించారు. మూడు రోజుల ముందే పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం మిల్లర్లకు కేటాయించిన ధాన్యంలో ఒక్క గింజను వదులకోమని, ఒక్క రూపాయిని పోనివ్వమని పేర్కొన్నారు. అక్రమాలు చేస్తున్న, డిఫాల్ట్ మిల్లర్లు అధికంగా సూర్యాపేట, నల్గొండ, వనపర్తి, మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, కరీంనగర్, సిరిసిల్లా, పెద్దపల్లి, ≫2

## నా ఫోన్ పోయింది..

### కరీంనగర్ పోలీసులకు బండి సంజయ్ ఫిర్యాదు

### సిద్దిపేట వెళ్లేలోగా పోలీసులే మాయం చేశారు!



**హైదరాబాద్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** తన ఫోన్ పోయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కరీంనగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 5న సంజయ్ అరెస్ట్ సమయంలో పోలీసులకు,బిజెపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో తన ఫోన్ పడిపోయినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మెయిల్ ద్వారా కరీంనగర్ 2 టౌన్ పోలీసులకు బండి సంజయ్ పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా, లీగల్ సెల్ నేతలతో సమావేశం నిర్వహించారు. బిజెపి చేస్తున్న పోరాటాలపై సిఎం కెసిఆర్‌న ప్రభుత్వ నిర్భందం, కార్యకర్తలపై అక్రమంగా పెడుతున్న కేసుల అంశంపై వారితో చర్చించారు. రానున్న రోజుల్లో కార్యకర్తలపై మరింత నిర్భందాలు పెరగడంతో పాటు పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేసి జైలుకు పంపించేందుకు కెసిఆర్ ప్రభుత్వం కుట్రచేస్తుందన్నారు. ఈ తరుణంలో బిజెపి లీగల్ పార్టీ కార్యకర్తలకు పూర్తిస్థాయిలో అండగా నిలవాలన్నారు. ≫2



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సిపిఐ, సిపిఎం నేతల ఉమ్మడి సమావేశంలో ఏచూరి, డి.రాజా, నారాయణ,రాఘవులు, తమ్మినేని తదితరులు

## మోడీకి గుడ్‌బై చెప్పాల్సిందే..

### దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు..

### ఇక లౌకిక శక్తులను ఏకం చేసే ఉద్యమాలు

### సిపిఐ, సిపిఎం నేతల ఉమ్మడి సమావేశంలో ఏచూరి, డి రాజా

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** దేశ సంపదను కార్పొరేట్లకు కటబెట్టడానికి మోడీ కుట్ర చేస్తున్నారని సీపీఐ, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి రాజా మండిపడ్డారు. మతోన్మాదానిన పెంచి పోషిస్తూ రాజ్యాంగాన్ని భ్రష్టుపట్టిస్తున్న మోడీని గద్దె దించితేనే దేశానికి రక్షణ ఉంటుదని అన్నారు. సీపీఐ, సీపీఎం పార్టీల మండలస్థాయి నాయకుల నుంచి రాష్ట్రస్థాయి నాయకులసమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగింది. సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధ్యక్షత వహించారు. సమావేశంలో సీపీఎ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ పాల్గొన్నారు. రెండు కమ్యూనిస్టుల పార్టీలకు చెందిన నాయకుల స్థాయి సమావేశం మొట్టమొదటిసారి జరిగిందని.. ఈ సమావేశం రెండు పార్టీల కలయికకు నాందిగా భావించాల్సి వస్తుందని.. సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర కమిటీలను రెండు పార్టీల జాతీయ ప్రధాన కార్యదర్శులు అభినందించారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ మోడీని గద్దె దించితేనే దేశానికి రక్షణ అని, అందుకోసం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తూ లౌకిక శక్తులను ఏకం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిస్టు ≫2

## మూడోసారి..కలే

### కెసిఆర్ వేధింపులకు మూల్యం తప్పదు

### కొత్తగూడెం ఆత్మీయ సమ్మేళన సభలో పొంగులేటి, జూపల్లి

**కొత్తగూడెం, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విపక్షం, స్వపక్షం చూడకుండా నేతలను ఇబ్బందులకు, వేధింపులకు గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తగు మూల్యం చెల్లించుకోక తప్పదని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు హెచ్చరించారు. ఆదివారం రాత్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి, జూపల్లిలు సీఎం ≫2



ఆదివారం కొత్తగూడెం ఆత్మీయ సమ్మేళన సభలో పొంగులేటి, జూపల్లి


నగల చరిత్రలో, దేశంలోనే తొలిసారి
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ & జ్యోతిష్యం తరపున

రాశి రత్నాలు మరియు బంగారు తాపడం చేయబడిన అడ్జస్టబుల్
నవరత్న ఉంగరంపై కేవలం 3 రోజుల కోసం 90% మినహాయింపు ఆఫరు



పంచధాతువుల బంగారు తాపడపు ఉంగరంలో సహజ రత్నములైన పగడము ముత్యము పచ్చ పుష్యరాగము నీలము గోమేధికము మాణిక్యము వైఢూర్యము అమెరికన్ డైమండ్‌లు పొదగబడి ఉన్నవి

మహా బంపర్ డిస్కౌంట్ మీదట పంచధాతువుల బంగారపు తాపడం గల అడ్జస్టబుల్ నవరత్న ఉంగరపు ధర కేవలం 1490/-లుగా నిర్ణయించబడినది. గురుకుల ఆశ్రమ ధామం తరపున మీ పేరు మరియు ప్రదేశం ఆధారంగా నవరత్న ఉంగరపు సిద్ధి మరియు పూజలు పై ఎటువంటి రుసుము ఉండదు.

సమాజంలో ప్రతిష్ఠ | ధనంలో కొరత లేకపోవడం | ఇంటిలో సుఖం | వాస్తు దోష నివారణ

విదేశీ యానం | గృహ శాంతి | నిరంతర ప్రగతి | సఫలీకృత వృత్తి | ఉద్యోగంలో అభివృద్ధి | మానసిక శాంతి

వ్యాపారంలో వృద్ధి | వివాహ యోగం | సంతాన సుఖం | ధన సమృద్ధి | ఆరోగ్య రక్షణ | ఒత్తిడి నివారణ

ఉంగరాన్ని వేలికి ధరించిన మొదటి రోజు నుండే ప్రతీ సమస్యకు సమాధానం మరియు అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. మహిళలు పురుషులు చిన్న పెద్దలు ఎవరైనా ధరించవచ్చును అందరికీ లాభాలు చేకూరుతాయి. నవరత్న ఉంగర ధారణలో ఎవరేని విద్వాంసుణ్ణి లేదా పండితుడిని అడగాల్సిన అవసరం లేదు, ఎందుకంటే ఇందులో అన్ని నవగ్రహ నివారణలు కూడి ఉంటాయి. దీనిని ధరించడం అత్యంత శుభకరం మరియు లాభదాయకమని భావించబడుతోంది.

పంచధాతువులతో కూడిన బంగారు తాపడపు నవరత్న ఉంగరాన్ని విశ్వాసంతో ధరించడంతోనే అన్ని విధాలైన లాభాలు మొదలవుతాయి. అయినప్పటికీ ఎవరేని వ్యక్తికి ప్రయోజనాలు తక్కువనిపించినట్లయితే జీవితకాలంలో ఎప్పుడైనా 70% సొమ్ము ఖచ్చితంగా వాపసు లభిస్తుంది.

నవరత్న ఉంగరాన్ని ఆర్డరు చేసేందుకు - దయచేసి వాట్సాప్‌నే ఉపయోగించగలరు.
లేదా SMS-Msg- ద్వారా చేయగలరు ఎందుకనగా మీ పేరు చిరునామా మరియు పిన్ కోడ్ మాకు సరిగ్గా చేరవలసి ఉంటుంది,
మరియు మీ పేరిట "సిద్ధి మరియు పూజ" సరిగ్గా జరుపగలము మరియు ఉంగరం మీ చిరునామాపై సక్రమంగా చేరగలదు.


వాట్సాప్ చేయండి 9828310000, 9358033102 ఫోన్ 9166021237, 9672708648

హోం డెలివరీ ఉచితం

రాశి రత్నాల్లో దేశపు నెంబర్-1 సంస్థానం
గృహ నక్షత్ర డైమండ్ జ్యుయెల్లర్స్ (గురుకుల ఆశ్రమ్ ధామ్)
11 మా ఝుండేవాలా మందిరం, జామ్‌డోలీ మార్గ్, జైపూర్

ఆర్డరు చేయండి:- సమయం ఉ.8 నుండి సా.8 గం.ల వరకు

గమనిక:- మీ వద్దకు ఉంగరం చేరినపుడే మీరు 1490/-లు చెల్లించాల్సి ఉంటుంది.

## ఉరుముతున్న కరోనా

### 11 మంది మృతి

### 5 రాష్ట్రాలను హెచ్చరించిన కేంద్ర ఆరోగ్యశాఖ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాలతోపాటు భారత్‌లోనూ కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 5357 కొత్తకేసులునమోదయ్యాయి. అలాగే 11 మంది చనిపోయారు.గుజరాత్‌లోముగ్గురు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇద్దరు, బీహార్, ఛత్తీస్‌ఘర్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఒక్కొక్కరు చొప్పునచనిపోయారు. దేశవ్యాప్తంగా కేసులు పెరుగుతుండటంతో హర్యానా, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ,పుదుచ్చేరి కేరళ రాష్ట్రాల్లో మరిన్ని కఠిన చర్యలుచేపట్టాలని ఫేస్‌మాస్క్‌లు ధరించడం తప్పనిసరిచేయాలని కేంద్రంసూచించడంతో ఆరాష్ట్రాలు తక్షణమే కార్యాచరణను అమలుకు తెచ్చాయి.జిల్లా,పంచాయతీల్లో కూడా ఫేస్‌మాస్క్ ధరించేటట్లు చర్యలుచేపట్టాలని కోరింది. కేరళలో గర్భిణీలు, వయోవృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు మరిన్న జాగ్రత్తలు తీసుకోవాలని 60 ఏళ్లకుపైబడినవారు మధుమేహం, రక్తపోటు ఉన్నవారు మరింతగా అప్రమత్తంగా ఉండాలనిసూచించారు. పుదుచ్చేరిలోకూడా జనసమూహాల్లో ≫2

## 27న బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### 25న నియోజకవర్గాల్లో పార్టీ ప్రతినిధుల సభ

### వరంగల్‌లో బిఆర్ఎస్ మహాసభకు ప్లాన్

### మే నెలాఖరు వరకు ఆత్మీయ సమ్మేళనాలు: మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్9:** పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించుకోవాలని భారత రాష్ట్ర సమితి నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈనెల 27న తెలంగాణ భవన్‌లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నది. ఈ విషయాన్ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఇప్పట్పికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల కార్యక్రమాలకు పార్టీ శ్రేణుల నుంచి మంచి స్పందన వస్తుందన్న ఆయన పార్టీఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ నిర్వహించుకునే కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఈనెల 25వ తేదీన నియోజకవర్గ స్థాయి పార్టీ ప్రతినిధుల సభలు నిర్వహించాలని, ఈ సమావేశాలకు పార్టీ నియమించిన ఇన్‌చార్జీలు,స్థానిక ఎమ్మెల్యేల అధ్యక్షతన కొనసాగాలని పేర్కొన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు సమావేశాల నిర్వహణకు సమన్వయం చేస్తారని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో ఆ రోజు ఉదయమే పండుగ వాతావరణంలో పార్టీ జెండాలను ఎగరవేయాలని,గ్రామాలు,వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమాన్ని ముగించుకొని, ఉదయం 10 గంటల కల్లా నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రతినిధులు సభ సమావేశ స్థలికి చేరుకోవాలని శ్రేణులకు సూచించారు. ఆయా నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో పార్టీ ఆధ్వర్యంలో సాధించిన రాష్ట్రాభివృద్ధి,ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పార్టీ తరఫున చేపట్టిన కార్యక్రమాలన్నింటినీ విస్తృతంగా చర్చించినట్లు కెటిఆర్ తెలిపారు. ప్రతి పార్టీ నియోజకవర్గ ప్రతినిధుల సభ కనీసం 2500-3000 మందితో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామ,వార్డు పార్టీ అధ్యక్షులు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు,మార్కెట్ కమిటీల డైరెక్టర్లు, ఎంపీపీలు,జెడ్పీటీసీలు,జెడ్పీ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు,మేయర్లు, మున్సిపల్ సంఘాల చైర్‌పర్సన్లు,పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్పొరేషన్ చైర్మన్లు,నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ఎంపీలు, జెడ్పీ చైర్మన్లు, ఇతర సీనియర్ నాయకులు ఈ సమావేశాలకు హాజరవుతారని చెప్పారు. ≫2

# టైగర్ రిజర్వులో ప్రధాని


## ఎలిఫెంట్ క్యాంపులో ప్రధానిని కలిసిన 'విస్పరర్స్' విజేతలు

**చెన్నై,చామరాజనగర్, ఏప్రిల్9:** కర్ణాటకలోని బండిపూర్ టైగర్ రిజర్వ్ఫారెస్టును సందర్శించిన ప్రధానిమోడీ అక్కడినుంచి తమిళనాడులోని తెప్పకాడు ఏనుగులశిబిరాన్ని కూడా సందర్శించారు. ఆస్కార్అవార్డు పొందిన డాక్యుమెంటరీ ది ఎలిఫెంట్ విస్పరర్స్ తారలు బొమ్మన్ బెల్లీ జంటను ప్రధాని నరేంద్రమోడీకలిసారు. మదుమలై టైగర్రిజర్వ్వద్ద గంభీరమైన ఏనుగులతోపాటు బొమ్మి, రఘుతోకలిసి ఫోటోలు దిగారు. ఏనుగులకు చెరుకు గడలను అందించారు. బొమ్మన్, బెల్లిని కలవడం ఎంతో ఆనందంగా ఉందని మోడీ ట్వీట్చేసారు. వారితో దిగినఫోటోలను తన ట్విట్టర్ హ్యాండిల్లో షేర్చేసారు. తెప్పకాడు ఎలిఫెంట్ శిబిరంవద్ద ఏనుగులు తమ తొండాలను చాపి ప్రధానిమోడీతో కరచాలనంచేసాయి. అత్యంత హృద్యంగా వీరి జీవనశైలిని డాక్యుమెంటరీగా మలిచి ఆచిత్రానికి ఆస్కార్ అవార్డు రప్పించడంతో ప్రపంచ వ్యాప్తంగా భారత సంస్కృతి సాంప్రదాయాలతోపాటు వన్యప్రాణుల సంరక్షణశైలిని విశ్వవ్యాప్తంచేసారని ప్రధాని మోడీ మావటీలను అభినందించారు.

**ఎనుగు, పులుల మధ్య రెండు గంటు.. ప్రధాని**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ కర్ణాటకలోని బండిపూర్ రిజర్వు ఫారెస్టును సందర్శించారు. మహీంద్రజీపులో ఆయన రెండుగంటలపాటు నిర్వహించిన సఫారీతో వివిధ వన్య ప్రాణులు, పెద్దపులులను సందర్శించడంతోపాటు రిజర్వు ఫారెస్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. బండిపూర్, ముదుమలై టైగర్రిజర్వుల్లో ఎక్కువసేపు గడిపారు. వచ్చేనెల 10వ తేద ఈఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కర్ణాటకకు ఇప్పటివరకూ ప్రధానిమోడీ ఎనిమిది పర్యాయాలుపర్యటించారు. అయితేసారి కేవలం 50ఏళ్ల టైగర్ప్రాజెక్టు వార్షికోత్సవం సందర్భంగా వచ్చిన ప్రధాని బండిపూర్ టైగర్ రిజర్వును సందర్శించారు. చామరాజనగర్ జిల్లాలోని గుండ్లుపేట్ తాలూకాలోను, మరికొంతభాగం నంజన్గూడ్ తాలూకాలోని హెచ్డికోటే ప్రాంతంలోను కలిసి ఉంటుంది. ఈ మొత్తం ప్రాంతంమైసూరు జిల్లాపరిధిలోనికి వస్తుంది. వన్య మృగ సంరక్షణ కేంద్రంలో ప్రధానిమోడీ రెండుగంటలపాటు గడిపారు.

ఈసందర్భంగా ఆయన 50 రూపాయల స్మారక నాణేని కూడా విడుదలచేసారు. బండిపూర్ జాతీయ పార్లుఓ ఈనెల ఐదునుంచి తొమ్మిదివరకూ ప్రజలను సందర్శించేందుకు అనుమతినివ్వలేదు ప్రధాని మోడీ పర్యటన ఉన్నందున ప్రజలకు అనుమతులు నిలిపివేసింది. మూడురో జులపాటు మైసూరులో జరిగే ప్రాజెక్టు టైగర్ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆదివారం మైసూరులో ప్రధానిప్రారం భించారు. తదనంతరం ఆయన తమిళనాడులోని ముదుమలై టైగర్ రిజర్వు, బండిపూర్ టైగర్రిజర్వులను సందర్శించారు.



ఆదివారం కర్ణాటకలోని బాండిపూర్, మదుమలై టైగర్ రిజర్వులోని ఎలిఫెంట్ క్యాంపును సందర్శించి వన్యమృగాలను ఫొటో తీస్తున్న ప్రధాని మోడీ

# ఉరుముతున్న కరోనా

మాస్క్లు ధరించాలని ఆసుపత్రులు, హోటళ్లు, రెస్టారెంట్లు, మద్యం షాపులు, ఆతిథ్య, వినోదరంగ సెక్టార్లు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య కాంప్లెక్స్లన్నింటిలోను విధిగా మాస్క్లు ధరించాలనిసూచించింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అయితే అన్ని ఎయిర్పోర్టుల్లోనూ అత్యధిక ప్రాధాన్యతాక్రమంలో భారత్కువచ్చే ప్రయాణీకులకు విధిగా పరీక్షలునిర్వహించాలని శాంపిల్స్ సేకరించిమూలకణ విశ్లేషణకు పంపించాలని ఆదేశాలుజారీచేసింది. ఢిల్లీలోకూడా కేసులు పెరుగుతుండటంతో ఆసుపత్రులు, పాలిక్లినిక్లు, డిస్పెన్సరీలు మొత్తం పరీక్షలను పెంచాలని ఆదేశాలు జారీచేసింది. కొవిడ్కేసులు పెరుగుతుండటంతో వైద్యరంగనిపుణులు ఎక్స్బిబి.1.16 వేరియంట్ వైరస్కేసులు మరింతగాపెరుగుతున్నట్లు అంచనావేసారు. ఆందోళన చెందాల్సిన పనిలేదని, కొవిడ్ప్రామాణికాలను పాటించి బూస్టర్డోసులు అవసరమయితే తీసుకోవాలని వైద్యఆరోగ్యశాఖ ప్రజలకు హెచ్చరికలు జారీచేసింది. గడచిన 24 గంటల్లో 3726 మంది రికవరీకాగా మొత్తం రికవరీ అయిన కేసులు 4.41 కోట్లుగా ఉంది. ప్రస్తుతం జాతీయ స్థాయిలో రికవరీరేటు 98.74శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.39శాతం అయితే వారం ప్రాతిపదికన చూస్తే 3.54 శాతంగా ఉంది. గత 24 గంటల్లో కేవలం 659 వ్యాక్సిన్డోసులు ఇచ్చింది,. క్రియాశీలకేసులు ఇప్పటివరకూ 32,814కు పెరిగాయి.

మొత్తం మరణాలుకూడా 5,30,954కి చేరుకున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖప్రకటించింది. ఇప్పటివరకూ 220.66 కోట్లడోసులు వచ్చినట్లు చెపుతున్న కేంద్రం 92.27 కోట్ల పరీక్షలునిర్వహించామని ఆరోగ్యశాఖ బులిటెన్లో పొందుపరిచింది. గత 24 గంటల్లోనే 1,57,894 పరీక్షలునిర్వహించారు. ఢిల్లీలో 535 కొత్తకేసులు రాగా పాజిటివిటీరేటు 23.05శాతంగా ఉంది. గత శుక్రవారంరోజున 733 కేసులునమోదయి పాజిటివిటీరేటు 19.93శాంగా ఉంది. దేశ రాజధానిలో గత ఏడాది ఆగస్టు 26వ తేదీ 620 కేసులునమోదయ్యాయి. వాటికిమించి నేడు కొత్తగా వైరస్కేసులు రావడం ఆందోళనకలిగించే అంశం. వైద్యఆరోగ్యశాఖమంత్రి మన్సుక్ మాండవీయ కొవిడ్ ఉధృతిపై అత్యవసరసమీక్షను నిర్వహించి రాష్ట్రాల్లో సోమ, మంగళవారాల్లో మాక్డ్రిల్స్ నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఐసియుపడకలు, ఆక్సిజన్ సరఫరా తగినంతగా ఉండేటట్లు చూసుకోవాలనిసూచించారు. ప్రభుత్వప్రైవేటు ఆసుపత్రుల్లోకూడా కొవిడ్ చికిత్సకు సన్నద్ధతను మరింతపెంచుకోవాలనిమంత్రి ఆదేశాలు జారీచేసారు.

# మూడోసారి..కలే

కేసీఆర్కు వ్యతిరేకంగా స్వరం పెంచారు. రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, లక్షల కోట్లు సీఎం సొంత ఖజానాకు పోతున్నాయని ఆరోపించారు. తెరాస నుంచి బీఆర్ఎస్గా మారడం అంటే మళ్లీ మీరు 1 నుంచి ప్రారంభం అవ్వడమే అంటూ ధ్వజమెత్తారు. రెండుసార్లు తెలంగాణ కావాలని అన్ని వర్గాలు పోరాడి యువత తోడ్పాటు, బీజేపీ కాంగ్రెస్ సహకారంతో తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావాలని కలలు కంటున్నారని, ఉద్యమకారులకు రూ.10 లక్షలు, ఉద్యోగాలు ఇచ్చారనా.? దళిత సీఎం చేశారా కనుక మూడోసారి ఓటు వేయమంటున్నారా అని ప్రశ్నించారు. యువతపై సీఎంకు కనికరం లేదని, ఎన్ని కుటుంబాలకు ఎన్ని ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి ఇచ్చారని వారు ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీ ద్వారా పరీక్షలకు కోచింగ్ పంపితే పేపర్లు మంత్రులు, పీఏలు లీక్ చేస్తే మీ తొత్తులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు. ఎగ్జామ్స్ రాసిన వారికి పరీక్షలు రద్దు చేసినందుకు ప్రతీవారికి రూ.లక్ష ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఎస్టీ, మైనార్టీ రిజర్వేషన్లపై కేంద్రానికి లేఖ రాసి చేతులు దులుపుకుంటే సరిపోతుందా... బిడ్డను రక్షించేందుకు కోట్లు పెట్టి సుప్రీంకోర్టులో లాయర్ను పెడతారా.? రిజర్వేషన్ కోసం కొట్లాడేందుకు లాయర్ను ఎందుకు పెట్టలేదన్నారు. సింగరేణిలో 123 మంది గనుల్లో చనిపోయినా ఏ నాడు ఒక్క కుటుంబానికి పరామర్శించిన పాపాన పోలేదన్నారు. 2014 లో సింగరేణి నిల్వ 3225 కోట్ల రూపాయలు ఉంటే సింగరేణి అప్పు రూ.8 వేల కోట్లు . రాష్ట్ర బాకీ గతంలో రూ.430 కోట్లు ఉంటే ఇప్పుడు బాకీ రూ.24,300 కోట్లు కోర్టులో ఉందని విమర్శించారు. నాలుగేళ్లుగా కేటీపీఎస్ పీఆర్సీ ఇవ్వడం లేదు. కొత్తగూడెం వేదికగా కేసీఆర్ పతనం మొదలైందని అన్నారు. ఈ సభలో జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

వీరందరిని సమావేశాలకు హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యేలు,పార్టీ ఇన్చార్జీలను పార్టీ అధ్యక్షుడు,సిఎం కెసిఆర్ ఆదేశించినట్లు కెటిఆర్ తెలిపారు. సమావేశాలకు హాజరయ్యే పార్టీ ప్రతినిధులకు అవసరమైన భోజనాలు,ఇతర వసతులను ఏర్పాటు చేయాలని,ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు,ఇన్చార్జీలకు కెటిఆర్ సూచించారు. 25న రోజుంతా పార్టీ నియోజకవర్గ ప్రతినిధుల సభ నిర్వహణ జరుగుతుందన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ అన్నీ గ్రామాలు,వార్డుల్లో ఆ రోజు ఉదయమే పండుగ వాతావరణంలో పార్టీ జెండాలను ఎగురవేయాలని, గ్రామాలు,వార్డుల్లో జెండా పండుగ కార్యక్రమాన్ని ముగించుకుని ఉదయం 10 గంటల కల్లా నియోజకవర్గ కేంద్రాల్లోని ప్రతినిధుల సభ సమావేశ స్థలికి చేరుకోవాలని కెటిఆర్ పార్టీ శ్రేణులను కోరారు.

**27న కేంద్ర కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం**

ఈనెల 27న హైదరాబాద్లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కెటిఆర్ తెలిపారు. 27న తెలంగాణ భవన్లో పార్టీ జనరల్ బాడీ సమావేశం ఉంటుందని, పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. సమావేశంలో సుమారు 300 మంది పార్టీ ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సమావేశంలో పలు రాజకీయ తీర్మానాలను ప్రవేశపెట్టి,విస్తృతంగా చర్చించి,వాటిని ఆమోదించుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా భారీ ఎత్తున వరి కోతలు ఉండటం, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో సాధారణంగా పార్టీ ఆవిర్భావం సందర్భంగా నిర్వహించే భారీ సభ, విస్తృత స్థాయి సమావేశం బదులు అక్టోబర్ 10న భారత రాష్ట్ర సమితి వరంగల్ మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

**శ్రేణులకు అభినందనలు తెలిపిన సిఎం కెసిఆర్**

ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి పార్టీ నిర్వహించుకుంటున్న ఆత్మీయ సమ్మేశనాల నిర్వహణపై కెసిఆర్ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలను మరింత విస్తృతంగా,కూలంకషంగా మే నెలాఖరు దాకా కుటుంబ వాతావరణంలో కొనసాగించాలని కెటిఆర్ పిలుపునిచ్చారు.

# వెంటనే వరి కొనుగోలు

జగిత్యాల జిల్లాల్లో పటిష్టమైన టాస్క్ఫోర్స్ను తక్షణమే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగితా అన్ని జిల్లాల్లోనూ రిటైర్డ్ పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులతో కట్టుదిట్టమైన టాస్క్ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం అమ్ముకునే మిల్లర్లను, రేషన్ బియ్యం పక్కదారి పట్టడాన్ని గుర్తించి సమాచారం అందించిన పౌరులకు సైతం రివార్డులు అందడజేయడంతో పాటు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో కేవలం 24లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వరి ధాన్యం పండించేవవారని, కానీ ఇప్పుడు 141లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సేకరణ పెరిగిందన్నారు. ఆరింతలు పెరిగిన ఈ ధాన్యం సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ కెపాసిటీ పెరగలేదని, ఇదే అదనుగా కొన్ని చోట్ల మిల్లర్లు అనైతిక చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. వారిపై క్రిమినల్ కేసులతో పాటు రెవెన్యూ రికవరీన యాక్ట్ను ప్రయోగించి 125 శాతం క్యాష్ రికవరీని సైతం వసూలు చేస్తున్నామన్నారు. డిఫాల్డ్ మిల్లర్లు, అక్రమార్కులను ఉపేక్షించేది లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మిల్లర్ల నుంచి 90శాతం రికవరీ చేసామని, మిగితా పది శాతం శరవేగంగా రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయి పౌరసరఫరాల యంత్రాంగంతో పాటు కలెక్టర్లు ప్రత్యేకంగా దృష్టి సారించిన నిరంతరం పర్యవేక్షణ చేస్తూ రికవరీలో వేగం సాధిస్తున్నామన్నారు.

# ఎపిలో పెరిగిన కరోనా కేసులు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఒమిక్రాన్ సబ్వేరియంట్కు చెందిన ఎక్స్బీబీ1.16(అరుర్యస్) కోవిడ్ కేసులు నమోదవుతున్నట్లు ఏపీ వైద్య,ఆరోగ్య సంస్థ జారీచేసిన జాబితాలో ఈ వేరియంట్ గురించి ప్రత్యేక ప్రస్తావించింది.వైద్యఆరోగ్యశాఖ వర్గాల సమాచారాన్ని అనుసరించి ఈ నెల 6వ తేది ఉదయం నుంచి 7వ తేది ఉదయం వరకు 44 కేసులను, 7వ తేది ఉదయం నుంచి 8వ తేది ఉదయం వరకు 14 కొత్తగా కరోనా కేసులను గుర్తించారు.ఈ లెక్కలను అనుసరించి అంతకు ముందు నమోదయిన కేసులతో కలిపి రాష్ట్రంలో ప్రస్తుతం 144 యాక్టివ్ కేసులున్నాయి.10మంది వరకు బాధితులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఇన్పేషంట్లుగా చేరిన వారిలో జ్వరం,దగ్గు , జలుబు లక్షణాలు ప్రధానంగా కన్పిస్తున్నట్లు వైద్యాధికారులు తెలిపారు.

# మోడీకి గుడ్బై చెప్పాల్సిందే..

ఉద్యమానికి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేస్తున్న సీపీఐ, సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీలను అభినందించారు. తెలంగాణలో మొదలైన ఈ ఐక్యత దేశానికి దిక్సూచిగా ఉందన్నారు. లౌకిక శక్తులన్నీ ఏకమయ్యేందుకు దోహదపడుతుందన్నారు. బీజేపీ మతోన్మాద, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ చెబుతున్న అభివృద్ధి ఆయన చేతల్లో లేదన్నారు. శనివారం హైదరాబాద్కు వచ్చిన ప్రధాని మోడీ తెలంగాణలో తాను అభివృద్ధి చేయాలనుకున్నానని కానీ రాష్ట్రంలోని కుటుంబ పాలన మూలంగా చేయలేకపోతున్నట్టు తెలిపారు. కానీ ప్రజల సొమ్మును ప్రజల అభివృద్ధికి పనిచేయాల్సిన బాధ్యత ప్రధానిపై ఉంటుందన్నారు. కానీ తానేదో సొంతంగా అభివృద్ధి చేయాలనుకుంటే వీరెవరో అడ్డుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రాల అధికారాలను మోడీ ప్రభుత్వం నాశనం చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో బీజేపీ ఈడీ, సీబీఐతో దాడులు చేయించి ఆయా ప్రభుత్వాలను కూలగొట్టడానికి కుట్ర చేస్తున్నారని సీతారాం ఏచూరి విమర్శించారు. ఈడీ, సీబీఐ ఇప్పటి వరకు 5 వేల వరకు కేసులను నమోదు చేయగా.. వాటిలో కేవలం 0.5 శాతం మేరకు మాత్రమే అక్రమాలు జరిగినట్టు తేలిందని గుర్తు చేశారు. మోడీకి నచ్చిన ఇద్దరు, ముగ్గురు కార్పొరేట్లకు దేశంలోని ప్రభుత్వరంగ బ్యాంకులు 7 సంవత్సరాల్లో ఇచ్చిన రూ. 11 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయించారని మండిపడ్డారు. రైతులకు రుణాలు ఇవ్వాలంటే ఇవ్వడం లేదన్నారు. దేశంలోని 40 శాతం సంపద కేవలం 1 శాతం కార్పొరేట్ బడా వ్యాపారుల చేతుల్లో ఉండగా.. 50 శాతం మంది ప్రజల చేతుల్లో కేవలం 3 శాతం సంపద మాత్రమే ఉందని తెలిపారు. మోడీ పాలనలో దేశంలోని పేదలు నిరుపేదలుగా మారుతుంటే.. అదానీ, అంబానీలాంటి కార్పొరేట్ల ఆస్తులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. దీంతో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని నివారించాల్సిన బాధ్యత ప్రధానంగా సీపీఐ, సీపీఎంపై ఉందన్నారు. గత పార్లమెంట్ సెషన్లో ఒక్క రోజు కూడా సవ్యంగా సాగలేదని తెలిపారు. పార్లమెంటులో అదానీ గురించి అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పకుండా.. పార్లమెంటు చరిత్రలో గతంలో ఎన్నడూలేని విధంగా ఎంపీలు అడిగిన ప్రశ్నలకు సంబంధించిన రికార్డులను మాయం చేసిన ఘనత బీజేపీదినన్నారు. మోడీని గద్దె దించితేనే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమన్నారు. 1996లో జరిగిన ఎన్నికల అనంతరమే యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడిందని.. అలాగే 2004లో సాధారణ ఎన్నికల అనంతరమే యూపీఏ ఏర్పాటు జరిగిందని.. రాష్ట్రాల్లో కాంగ్రెస్పై కమ్యూనిస్టుల పార్టీల ఎంపీలు 57 మంది గెలిచినప్పటికీ దేశ భవిష్యత్ దృష్ట్యా యూపీఏకి మద్దతు ఇచ్చామని గుర్తు చేశారు. దేశ ప్రయోజనాల కోసం కమ్యూనిస్టులు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటారని.. అందుకోసం ఎలాంటి త్యాగాలకైనా వెనుకాడరని తెలిపారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కమ్యూనిస్టుల ఐక్యత ఒక్కటే దేశానికి ముఖ్యమన్నారు. 1989లో సీపీఐ జాతీయ కార్యదర్శిగా ఉన్న చంద్ర రాజేశ్వర రావు కమ్యూనిస్టులు కలవాల్సిన అవసరం ఉందని చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ముందుకు తీసుకెళుతున్న బీజేపీని అడ్డుకోవల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల ప్రధానమంత్రి మోడీ మాట్లాడుతూ కమ్యూనిజం అనేది ప్రమాదకరమైన సిద్ధాంతమని అన్నారని గుర్తు చేశారు. నిజమే మోడీ నీలాంటి బీజేపీ వారికి వ్యతిరేకంగా పోరాడే సిద్ధాంతం కమ్యూనిజం అని స్పష్టం చేశారు.



హైదరాబాద్లో ఆదివారం జరిగిన సిపిఎం, సిపిఐ ఉమ్మడి సమావేశంలో డి.రాజా, ఏచూరి

పేద ప్రజలకు, కార్మికవర్గానికి ఇష్టమైన సిద్ధాంతం కమ్యూనిజం అని రాజా స్పష్టం చేశారు. బీజేపీ భిన్నత్వంలో ఏకత్వాన్ని నాశనం చేస్తూ.. ప్రజాస్వామ్యానికి భంగం కలిగిస్తూ హిందూ దేశమని ప్రచారం చేసుకుంటూ మతోన్మాదాన్ని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీని ఓడించి దేశ భవిష్యత్ను కాపాడటం కోసం ఉభయ కమ్యూనిస్టులు ముందుంటారని అన్నారు. ప్రజలు కూడా బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఓటేసి బీజేపీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో కమ్యూనిస్టులే కాకుండా వామపక్షభావజాలం ఉన్న వారు.. లౌకిక ప్రజాతంత్ర శక్తులను కలుపుకొని పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

## వారం - వర్జ్యం

10-4-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తె రేవతి
చవితి ఉ.08-02; అనూరాధ మ.01-13
వర్జ్యం సా.06-36 ల 08-08
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి ఉద్యోగులకు ఆర్థికంగా ఆశాజనకం. వ్యాపారులకు యథాతథం.

**వృషభం:** వాహన యోగం. మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అకారణంగా మానసిక వేదనకు లోనవుతారు. ఉద్యోగులకు ప్రతికూలతలు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కోర్టు వ్యవహారాలకు హాజరు.

**సింహం:** అసంతృప్తిగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** గృహ సౌఖ్యం. వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**తుల:** ఉద్యోగం లభిస్తుంది. ఎదురు చూస్తున్న శుభ వర్తమానం తెలుస్తుంది.

**వృశ్చికం:** వృత్తి వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది.

**ధనుస్సు:** ఆరోగ్యం బాగుంటుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మకరం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నా ఫోన్ పోయింది..

మీరున్నారనే ధైర్యం, కాపాడతారనే విశ్వాసంతోనే కార్యకర్తలంతా కెసిఆర్ ప్రభుత్వంపై పోరాడుతున్నారు. మీరు మాకు అండగా ఉండండి, అధికారంలోకి తీసుకుని వచ్చే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఎక్కడ చిన్న సంఘటన జరిగినా స్పందించాలని,ప్రజా సమస్యలపై పోరాడుతున్నా కార్యకర్తల పక్షాల నిలబడాలన్నారు. తన ఫోన్ మాయమైన అంశంపై బండి సంజయ్ మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నాకు చాలామంది ఫోన్లు చేశారు. ఆ విషయం తెలిసి కెసిఆర్ మూర్ఛపోయారన్నారు. నా ఫోన్ బయటకు వస్తే ఇంకెన్ని విషయాలు బయటకు వస్తాయనే భయంతోనే కెసిఆర్ తన దగ్గరే పెట్టుకున్నట్లు ఉన్నారన్నారు. ఇతరుల ఫోన్ల సంభాషణ వినడమే సిఎం పని అన్నారు. పోలీసులు అదుపులో తీసుకున్నప్పటి నుంచి సిద్దిపేట వెళ్లే వరకు నా చేతిలో ఉన్న ఫోన్ను ఆ తరువాత పోలీసులే మాయం చేశారన్నారు. ఈ విషయాన్ని దాచి పెట్టి తనను ఫోన్ అడగటం సిగ్గు చేటు అన్నారు. బిజెపి కార్యకర్తలు దేనికి భయపడరన్నారు. దేశం, ధర్మం కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 253741
2nd Prize Rs.7000/- 34561
3rd Prize Rs.3500/-
19350 20355 23978 39867 42336
42547 49494 52665 73194 82892
4th Prize Rs.200/-
1733 1849 3740 5150 5468 6401 7932
8247 8658 9405
5th Prize Rs.100/-
0614 1399 2340 2398 2699 3168 7398
7484 7885 8838
6th Prize Rs.50/-
0147 1643 3571 4901 6145 7563 9251
0309 2251 3716 4905 6168 7804 9295
0522 2459 3968 4999 6204 7810 9377
0550 2597 3994 5075 6411 7913 9437
0647 2683 4004 5148 6619 7917 9699
0735 2685 4083 5172 6745 7935 9826
0748 2737 4153 5371 6899 7992 9883
0800 2794 4423 5474 7030 8105 9909
0844 2984 4508 5622 7212 8207 9927
0939 3042 4564 5640 7236 8455 9929
1142 3055 4571 5671 7349 8825
1227 3114 4697 5893 7454 8856
1291 3197 4765 5980 7466 8908
1388 3367 4808 6074 7491 8933
1401 3483 4810 6135 7518 9229

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 123693
2nd Prize Rs.7000/- 90214
3rd Prize Rs.3500/-
01853 05038 06004 19531 28077
40014 45894 56221 79970 80383
4th Prize Rs.200/-
0300 2065 3294 4010 4041 4104 5170
5494 7641 9026
5th Prize Rs.100/-
1060 2564 4290 5309 5555 8426 8607
9265 9546 9586
6th Prize Rs.50/-
0066 1934 3323 4276 6060 7633 9383
0205 2029 3343 4319 6082 7658 9442
0473 2608 3413 4384 6201 7670 9447
0820 2676 3483 4453 6228 7893 9464
0877 2769 3544 4640 6306 7987 9562
0896 2782 3618 4675 6318 8225 9576
0919 2791 3627 4787 6492 8232 9617
1188 2854 3689 5132 6519 8390 9722
1199 2959 3724 5491 6549 8403 9808
1223 2972 3831 5552 6569 8678 9811
1288 3033 4035 5570 6817 9111
1347 3042 4072 5593 6910 9182
1436 3077 4105 5612 7059 9237
1504 3209 4204 5667 7228 9252
1770 3259 4221 5817 7538 9364

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:09/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 651734
2nd Prize Rs.7000/- 45746
3rd Prize Rs.3500/-
06158 10485 18172 29020 34747
60575 65143 71099 75101 95139
4th Prize Rs.200/-
0833 2015 2679 3303 4182 5504 6134
7178 8870 9919
5th Prize Rs.100/-
4837 5078 5304 5618 5800 6920 7336
7364 8109 8178
6th Prize Rs.50/-
0011 1891 3238 4539 5990 7666 9443
0164 1904 3366 4597 6024 7701 9448
0315 1925 3410 4693 6120 7887 9542
0344 2138 3438 4788 6392 8291 9584
0444 2399 3441 4992 6656 8292 9623
0510 2461 3554 5028 6766 8327 9633
0626 2517 3796 5046 7007 8331 9647
0837 2621 3798 5155 7013 8524 9916
0851 2705 3832 5172 7109 8685 9934
0874 2840 3975 5198 7246 8688 9969
0986 2894 4095 5210 7308 8702
1062 2910 4121 5265 7415 8710
1168 2993 4143 5547 7593 8997
1850 3170 4379 5553 7595 9232
1852 3208 4512 5578 7609 9334

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 352472
2nd Prize Rs.7000/- 29356
3rd Prize Rs.3500/-
05817 12435 16091 22442 31708
46502 56330 61421 82645 90463
4th Prize Rs.200/-
0030 0235 0769 1948 2353 4208 5283
5799 9339 9953
5th Prize Rs.100/-
0564 1082 2279 3005 3203 3626 3694
5692 7357 7767
6th Prize Rs.50/-
0055 1386 2960 4240 5870 7345 9381
0094 1520 3024 4243 5900 7362 9454
0183 1714 3277 4435 5914 7370 9456
0258 1748 3312 4619 6056 7713 9522
0274 1892 3345 4724 6165 7954 9549
0450 1900 3411 4953 6305 8068 9589
0460 2093 3419 5091 6447 8316 9662
0691 2164 3571 5140 6470 8515 9758
0713 2304 3630 5170 6702 8628 9825
0844 2407 3740 5247 7000 8707 9911
0917 2462 3773 5280 7053 8789
1258 2717 3833 5453 7067 8876
1285 2740 3954 5564 7146 9011
1292 2788 4105 5620 7263 9299
1383 2942 4116 5683 7332 9351

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 949645
2nd Prize Rs.7000/- 25529
3rd Prize Rs.3500/-
09702 20041 23889 48682 50743
61321 68805 88594 97720 98739
4th Prize Rs.200/-
1647 2116 2833 2971 5053 5364 6525
7084 7768 9764
5th Prize Rs.100/-
0151 0820 1417 2107 4583 5548 5654
5697 7757 8930
6th Prize Rs.50/-
0067 1431 2731 3753 5058 7280 9331
0068 1758 2734 3886 5079 7813 9436
0179 1868 2907 3898 5234 7980 9552
0188 1873 3084 3903 5579 7999 9591
0276 1920 3097 3969 5843 8356 9601
0477 1958 3150 4102 6131 8459 9621
0563 2119 3182 4331 6400 8665 9634
0699 2372 3191 4337 6462 8772 9789
0786 2461 3291 4358 6506 8825 9821
0954 2464 3452 4393 6618 8874 9891
1157 2497 3535 4570 6657 8925
1244 2501 3652 4625 6744 8974
1260 2517 3705 4668 6848 9127
1298 2565 3727 4789 7080 9223
1311 2585 3736 4913 7223 9239

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 313687
2nd Prize Rs.7000/- 96040
3rd Prize Rs.3500/-
13101 14654 22225 22260 22988
24861 45221 50100 66381 90701
4th Prize Rs.200/-
0008 0414 2442 4534 5071 6114 7146
9337 9414 9627
5th Prize Rs.100/-
0504 0601 0769 3292 5062 6971 8259
8561 9085 9519
6th Prize Rs.50/-
0026 1556 2632 3763 5594 7310 9227
0057 1565 2645 4069 5606 7510 9544
0192 1759 2775 4138 5750 7519 9630
0523 1794 2785 4470 5759 7614 9657
0664 1837 2885 4515 6219 7811 9788
0680 1941 2897 4593 6232 7832 9813
0785 2019 2947 4686 6409 7968 9949
0787 2049 2949 4772 6466 8056 9955
0855 2094 3067 4866 6693 8223 9962
0882 2115 3096 4964 6771 8282 9975
1076 2172 3191 4971 6813 8302
1127 2192 3233 5184 6866 8393
1323 2500 3443 5317 6997 8644
1399 2546 3602 5363 7087 8696
1493 2547 3613 5534 7252 8899

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 452715
2nd Prize Rs.7000/- 91135
3rd Prize Rs.3500/-
00306 05617 36658 43047 61872
64177 80638 89366 91891 92032
4th Prize Rs.200/-
0840 1478 3633 4390 4524 4812 4826
4860 6219 8969
5th Prize Rs.100/-
1019 1394 4908 5893 6015 6043 6964
7164 9421 9532
6th Prize Rs.50/-
0000 1653 3336 5046 6322 7664 8718
0080 1739 3600 5051 6413 7669 8793
0118 1772 3608 5365 6415 7670 8807
0273 2142 3714 5381 6419 7730 9222
0278 2154 3778 5530 6517 7738 9374
0298 2162 3893 5552 6744 7794 9498
0386 2496 4122 5737 6817 7835 9731
0433 2510 4126 5763 6867 8108 9735
0534 2548 4405 5911 6936 8128 9755
0590 2748 4496 5934 6985 8260 9973
1265 2912 4584 5944 7530 8319
1358 2981 4649 6000 7539 8357
1374 3014 4652 6041 7577 8512
1416 3226 4855 6165 7623 8698
1471 3326 4920 6234 7650 8716

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 249627
2nd Prize Rs.7000/- 93331
3rd Prize Rs.3500/-
23029 32057 35074 44406 44569
65581 71712 75272 75372 76674
4th Prize Rs.200/-
1077 2077 5625 7690 7915 9109 9595
9665 9740 9918
5th Prize Rs.100/-
0398 0571 0639 1366 2817 2927 5758
5838 7639 7698
6th Prize Rs.50/-
0040 1607 2713 4012 5764 7718 9244
0123 1704 2739 4054 5832 8142 9255
0357 1834 2882 4225 5887 8206 9445
0460 1879 2964 4292 5906 8251 9549
0752 2306 3137 4869 6001 8537 9688
0882 2378 3302 4895 6105 8612 9692
0967 2392 3335 4898 6198 8775 9762
1021 2430 3385 4962 6307 8812 9809
1111 2447 3398 5093 6385 8842 9862
1162 2490 3534 5241 6483 9079 9942
1199 2578 3535 5339 6530 9081
1207 2581 3583 5471 6614 9155
1308 2615 3775 5530 6827 9171
1443 2624 3903 5709 7122 9190
1565 2627 3961 5751 7705 9196

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 862497
2nd Prize Rs.7000/- 63945
3rd Prize Rs.3500/-
06162 08577 08993 18992 38905
48995 65639 71433 93252 97862
4th Prize Rs.200/-
0915 1720 2645 3988 6458 6972 7171
7496 8258 9363
5th Prize Rs.100/-
1613 2945 5102 5421 6222 7518 8501
8548 9103 9533
6th Prize Rs.50/-
0020 1295 2958 4650 5607 7721 9455
0090 1321 2967 4748 5631 7735 9479
0135 1398 2973 4752 5666 7938 9494
0150 1488 3180 4780 5751 8079 9507
0183 1696 3273 4802 6142 8254 9619
0276 1957 3286 4857 6384 8324 9687
0506 2118 3454 4879 6600 8662 9688
0550 2145 3813 4930 6716 8743 9746
0575 2202 3883 5142 6811 8749 9900
0812 2232 3956 5143 6824 8771 9957
1113 2300 4296 5148 6894 9033
1126 2343 4363 5240 6927 9035
1181 2447 4497 5276 7104 9054
1203 2515 4514 5424 7322 9090
1283 2916 4642 5478 7463 9414

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 538838
2nd Prize Rs.7000/- 57928
3rd Prize Rs.3500/-
00951 10189 19485 31550 47466
48272 55705 61462 84188 98271
4th Prize Rs.200/-
0142 1058 1631 1904 3277 4919 5518
6381 6563 7711
5th Prize Rs.100/-
3614 3957 4398 5615 5700 5781 6763
6965 7733 8138
6th Prize Rs.50/-
0012 1272 3256 5059 6874 7947 8918
0080 1350 3903 5211 6910 8026 8934
0383 1477 3968 5311 6987 8128 8941
0537 1480 4054 5563 7088 8213 9240
0540 1682 4143 5633 7242 8311 9309
0549 1733 4151 5940 7267 8397 9582
0584 1754 4207 6012 7366 8399 9589
0619 1843 4334 6097 7423 8458 9636
0624 2170 4522 6146 7543 8485 9719
0696 2661 4529 6336 7720 8610 9986
0866 2905 4536 6459 7724 8624
0924 3073 4579 6485 7768 8637
1065 3090 4712 6638 7863 8662
1110 3168 4934 6641 7918 8831
1135 3207 5023 6658 7922 8886

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 984953
2nd Prize Rs.7000/- 16386
3rd Prize Rs.3500/-
17558 27693 35806 42856 45782
56860 69527 70274 84679 95648
4th Prize Rs.200/-
0326 0423 0553 2344 3046 3428 5120
5210 5352 7669
5th Prize Rs.100/-
0244 0384 0819 3184 6411 6649 6686
7021 7692 8284
6th Prize Rs.50/-
0031 1531 2404 3803 5584 7182 8801
0056 1665 2464 3885 5682 7256 8884
0072 1675 2478 3951 5686 7302 9166
0218 1726 2500 4371 5706 7375 9228
0310 1736 2723 4420 5754 7769 9242
0548 1771 2776 4450 5881 7771 9268
0554 1774 3112 4477 6191 7802 9270
0564 1969 3269 4634 6265 7931 9459
0602 2018 3289 4808 6490 7935 9699
0684 2067 3394 4818 6500 8408 9778
0706 2241 3453 4922 6557 8564
0982 2315 3470 5065 6589 8725
1356 2318 3501 5306 6755 8754
1466 2347 3737 5364 6813 8779
1486 2377 3744 5367 7027 8782

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 795892
2nd Prize Rs.7000/- 49695
3rd Prize Rs.3500/-
15798 24675 39740 42791 55897
57503 65947 74057 89564 94582
4th Prize Rs.200/-
0238 1562 3622 4149 4256 5618 7000
7009 7437 9629
5th Prize Rs.100/-
0218 1034 1978 2107 3398 3481 4184
4913 8097 9053
6th Prize Rs.50/-
0082 1488 2879 4563 5710 7346 8984
0444 1614 2899 4627 5745 7394 9088
0452 1622 3169 4783 5983 7457 9189
0965 1808 3172 4961 6100 7740 9438
0971 1854 3294 5086 6188 7771 9532
1038 1883 3466 5204 6276 7839 9711
1087 2228 3574 5252 6346 7979 9716
1097 2467 3652 5304 6432 8121 9812
1106 2542 3730 5344 6509 8215 9818
1221 2616 3733 5359 6729 8370 9978
1252 2662 3814 5429 6743 8450
1309 2765 3986 5607 6823 8473
1314 2838 3999 5653 6925 8533
1391 2841 4016 5673 7085 8657
1434 2867 4103 5674 7126 8759

## వాడుకలో లేని 2 వేలకుపైగా చట్టాలను రద్దు చేసిన ప్రధాని

### కేంద్రమంత్రి జితేంద్రప్రసాద్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** పాలనా సౌలభ్యం కోసం ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత 9 యేళ్లలో వాడుకలో లేని 2 వేలకుపైగా చట్టాలను రద్దు చేసిందని కేంద్రమంత్రి జితేంద్ర ప్రసాద్ తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలిగించే అటువంటి చట్టాలను తొలగించే ధైర్యం మునుపటి ప్రభుత్వాలు చేయలేకపోయాయని ఆయన అన్నారు. బ్రిటీష్‌కాలంనాటి చట్టాలు, నిబంధనలు ప్రజలపై బలవంతంగా రుద్దబడ్డాయన్నారు. పౌరులకు జీవన సౌలభ్యాన్ని తీసుకురావడమే ప్రధాని మోడీ లక్ష్యమని జితేంద్రప్రసాద్ అన్నారు. 2014లో అధికారం చేపట్టిన రెండు, మూడు నెలల్లోనే గెజిటెడ్ అధికారులతో సర్టిఫికెట్లపై సంతకాలు చేయించే విధానానికి స్వస్తి పలికారని గుర్తు చేశారు. ఆ తర్వాత సంవత్సరంలోపే ఉద్యోగ నియామకాల్లో ఇంటర్వ్యూల రద్దుపై ఓ విధానాన్ని తీసుకొచ్చారన్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం కోసం పని విధానాన్ని ఆన్‌లైన్‌లోకి మార్చారన్నారు. ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని సెంట్రలైజ్డ్ పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్ అండ్ మానిటరింగ్ సిస్టమ్‌కు మార్చామని, దాంతో ప్రతియేటా దాదాపు 20 లక్షల ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు.

## ప్రధాని మోడీ కేవలం రాజకీయాల కోసమే హైదరాబాద్ వచ్చారు: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** ప్రధాని నరేంద్రమోడీ హైదరాబాద్ పర్యటనపై ట్విట్టర్ వేదికగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పలు కీలక వ్యాఖ్యలు చేశారు. గడిచిన 9 ఏళ్లలో తెలంగాణతో సమానంగా వృద్ధి సాధించిన రాష్ట్రాన్ని చూపాలని ప్రధానికి సవాల్ విసిరారు. దేశంలోనే తెలంగాణ అత్యధిక తలసరి వృద్ధి కలిగిన రాష్ట్రమని, ఇంటింటికి తాగునీరు అందించిన మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయటంతో పాటు.. దేశంలో ఉత్తమ గ్రామీణ అభివృద్ధి నమూనా కలిగి వంద శాతం ఓడిఎఫ్ ప్లస్‌ను సాధించామన్నారు. దేశంలోనే అత్యధికంగా వరిని ఉత్పత్తి చేస్తున్న రెండో రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పునరుద్ఘాటించారు.
యువతకు ఉద్యోగ కల్పనలో ముందంజలో ఉన్నామన్నారు. తెలంగాణలో గ్రీన్ కవర్ వృద్ధి 7.7 శాతంగా ఉందన్న కెటిఆర్...అత్యధిక అవార్డులు అందుకున్న రాష్ట్రంగా తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. భారత జీడీపి వృద్ధిలో సహకారం అందిస్తున్న 4వ ముఖ్యమైన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు.
దేశంలో అత్యుత్తమ పారిశ్రామిక విధానం, అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్, ప్రపంచ వ్యాక్సిన్ హబ్‌లు తెలంగాణ ప్రత్యేకతలు అన్నారు. ఎన్నో అంతర్జాతీయ ప్రశంసలు అందుకున్న తెలంగాణ గురించి ప్రధాని మోడీ నోటి నుంచి ఒక్క అభినందనా రాలేదని వ్యాఖ్యానించారు. రాజకీయాల కోసం అత్యుత్తమ పర్ఫార్మింగ్ రాష్ట్రంగా తెలంగాణను ప్రధాని అంగీకరించలేకపోతున్నారంటూ ట్విట్టర్ వేదికగా మంత్రి కెటిఆర్ విమర్శించారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ

### ● ప్రధాని మోడీ విమర్శలు సహేతుకం కాదు : కెకె

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** తెలంగాణలో జరిగిన అభివృద్ధి... దేశంలో మరే రాష్ట్రంలో జరగలేదని, ప్రతి రంగం అభివృద్ధిలో ముందుందని బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కె.కేశవరావు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి జరగట్లేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్న మాటల్లో నిజం లేదని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం ఆయన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రధాని మోడీ బిఆర్ఎస్‌పై చేసిన విమర్శలకు ఆయన బదులిచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి చురకలు అంటించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎంపీలు కెఆర్ సురేశ్‌రెడ్డి, వెంకటేశ్ నేత తదితరులు పాల్గొన్నారు. కెసిఆర్ ఎదుర్కొనే దమ్ము,ధైర్యం లేని దద్దమ్మ మోడీ, ఇంకెంత కాలం మోసం చేస్తూ, అబద్దాలు చెబుతూ కాలం గడుపుతారని ప్రశ్నించారు. విభజన చట్టంలో చెప్పినట్లు... రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదాను ఇవ్వలేదని కేంద్రంపై కేశవరావు మండిపడ్డారు. శనివారం జరిగిన సికింద్రాబాద్‌లోని బహిరంగ సభలో ప్రధాని ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వం కారణంగానే ఇక్కడ ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయని అబద్ధం చెప్పారని ఆరోపించారు. కావాలంటే కేంద్ర ప్రభుత్వం ఇక్కడి ప్రాజెక్టుల విషయంలో ఓ కమిటీని వేసి... పరిశీలించుకోవచ్చని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకువెళుతున్నామని కెకే చాటి చెప్పారు. అన్ని రంగాల్లోనూ దేశంలోని ఏ రాష్ట్రానికి సాధ్యం కాని ఘనతలను సాధించామని హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే ఎక్కువ తలసరి ఆదాయం,జీడీపి,జిఎస్టీ వసూళ్లు,వ్యవసాయ రంగం, పరిశ్రమలు,ఐటీ ఎగుమతుల్లోనూ,పరిశ్రమలను తీసుకురావడంలోనూ ప్రథమ స్థానంలో నిలిచామని వెల్లడించారు. మెడికల్ కాలేజీల కేటాయింపుల విషయంలో కేంద్రం సహకరించలేదని, మెడికల్ కాలేజీలను ఒక్కటి కూడా మంజూరు చేయలేదని వివరించారు. అయినప్పటికీ ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాట్లు చేసుకుని....ఇప్పటికే 18 మెడికల్ కాలేజీలను మంజూరు చేసుకున్నామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం ఒక్క పైసా ఇవ్వకపోయినా... దృఢ సంకల్పంతో పూర్తి చేసుకున్నామని సగర్వంగా చెప్పారు.

**గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ సభలకు వెళ్లలేదు**

రాజ్యాంగబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన నిధులు మాత్రమే కేటాయించారు తప్ప... ఒక్క రూపాయి కూడా ఎక్కువగా ఇవ్వలేదని కేంద్రాన్ని తప్పుపట్టారు. రాష్ట్రాలను విస్మరిస్తే సమాఖ్య స్ఫూర్తి దెబ్బ తింటుందని చెప్పారు. ప్రధానమంత్రిగా మన్మోహన్‌సింగ్ ఉన్నప్పుడు... గుజరాత్ సిఎంగా ఉన్న మోదీ ఎన్నో కార్యక్రమాలకు వెళ్ల లేదన్నారు. రైల్వే శాఖ ఆహ్వానంలో బిఆర్ఎస్ ఎంపీల పేర్లు లేవని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. సికింద్రాబాద్‌లో సభలో ప్రధాని అన్నీ అబద్దాలే చెప్పారని కేశవరావు మండిపడ్డారు. రూ.2014 నుంచి 2022 వరకు తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.3,65,797 కోట్ల టాక్స్‌ల రూపంలో నిధులు వెళ్లాయని, కానీ అందులో తెలంగాణకు ఇచ్చింది రూ. 1,96,448 కోట్లు మాత్రమేనని తెలిపారు.



ఆదివారం తన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత కె.కేశవరావు

# సొంత ఆదాయంపై సర్కార్ ఆశలు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికల రానున్న తరుణంలో గతంలో ఇచ్చిన హామీల అమలు కీలకం కానుంది. ఈ నేపథ్యంలో సొంత ఆదాయ వనరులను పెంచుకోవడంపైనే ఆశలు పెట్టుకుంది. దీనికి తగినట్లుగా కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాటి ప్రభావం ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళికపై చూపించనుంది. సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే వార్షిక బడ్జెట్‌లో వివిధ పథకాలకు జరిపిన కేటాయింపులను ఖర్చు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,90,396 కోట్ల రూపాయలతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది. ఇందులో పన్నుల ద్వారా 1,52,499.49 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేసింది. అప్పుల విషయంలో కేంద్ర ఆర్థిక నియంత్రణ చర్యలు సర్కార్‌ను ఇబ్బందులపాల్జేసేవిగా ఉన్నాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం కంటే తక్కువ మొత్తాన్ని ప్రస్తుత కొత్త వార్షిక బడ్జెట్ ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి) రుణంగా ప్రతిపాదించింది.

> **2023-24లో రెవెన్యూపై ప్రత్యేక దృష్టి**
> **ఎన్నికల షెడ్యూల్‌లోపే బడ్జెట్ వ్యయం**
> **ఆర్థిక ప్రణాళికపై కేంద్ర ఆంక్షల ప్రభావం**
> **సవాల్ కానున్న హామీల అమలు**

కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 41 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది జరుగుతుండటంతో కీలకమైన దళిత బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్త పెన్షన్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని భావిస్తోంది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. పూర్తి స్థాయిలో రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా. అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజక వర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. ఇందుకు బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు మంజూరు చేయాల్సి ఉండగా, ఇందు కోసం బడ్జెట్‌లో 12 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. నిధుల కొరత కారణంగా నిలిచిపోయిన గొర్రెల పంపిణీకి 4,500 కోట్ల రూపాయలు, రైతు బంధుకు 7,500 కోట్ల రూపాయలు సమకూర్చుకోవాల్సి ఉంది. మరోపక్క పీఆర్సీ అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చుకోవడంపైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

### తెలంగాణ నుంచి 15లక్షల మెట్రిక్ టన్నుల

## ఉప్పుడు బియ్యాన్ని సేకరించండి

### కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ శాఖ మంత్రికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రైతు సంక్షేమంపై ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం మద్దతుగా నిలుస్తుందన్నారు. ఇకనైనా ఈ సహాయాన్ని కొనసాగిస్తూ ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో తెలంగాణ నుంచి 15లక్షల మెట్రిక్ టన్నుల ఉప్పుడు బియ్యం(పారా బాయిల్డ్‌రైస్) సేకరించాలని కోరుతూ కేంద్ర ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌కు లేఖ రాసారు. 2015-16 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో 5.35లక్షల మంది రైతులు కేంద్ర ప్రభుత్వ ధాన్యం సేకరణ ద్వారా లబ్దిపొందగా, గత సీజన్‌లో 20లక్షల మంది తెలంగాణ రైతులు లబ్దిపొందారని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్రం నుంచి 15 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ రైస్ సేకరణ చేయాలని పీయూష్‌గోయల్‌ను కిషన్‌రెడ్డి కోరారు.

## నేడు షర్మిల అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలో బిశ్వాల్ కమిషన్ సూచించిన 1.91 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 10.30గంటలకు సమావేశం ప్రారంభంకానుంది. బిజెపి, బిఆర్ఎస్ యేతర పార్టీలతో టి సేవ్ ఫోరం బలోపేతం, టి సేవ్ ఫోరం ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ రూపక కల్పన పలు అంశాలపై చర్చించనున్నారు.

# కెసిఆర్ ఇచ్చే డబ్బు తీసుకుని బిసి అభ్యర్థులను గెలిపించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్


> **అంబేద్కర్ రాజ్యాంగం తెలంగాణలో అమలు కావడం లేదు**
> **రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతోంది**
> **తెలంగాణలో పేదల కన్నీళ్లు తుడిచే నాయకుడు కావాలి**
> **వనపర్తి బిసిల ఆత్మగౌరవ సభలో బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అవినీతి, అక్రమాలతో కెసిఆర్ సంపాదించిన అవినీతి సొమ్మును తీసుకుని ప్రజలు, ఓటర్లు బిసి బిడ్డలను గెలిపించాలని తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు కావడం లేదని కెసిఆర్ ఇష్టారీతిన పాలన కొనసాగుతుందని అవినీతిపై ప్రశ్నించిన వారిపై కేసులు బనాయిస్తున్నారని బిజెపి హుజూరాబాద్ ఎమ్మెల్యే రాజేందర్ అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నికల్ కళాశాల మైదానంలో బిసి పొలిటికల్ జెఎసి ఛైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ ఆధ్వర్యంలో బిసిల ఆత్మగౌరవ సభ నిర్వహించారు. ఈ సభకు రాజేంద్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను దర్శించి ప్రసంగించారు. వనపర్తిలో ఇంత పెద్దగా బిసిల సభ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని తెలంగాణలో 85శాతం ఉన్న బిసిలకు న్యాయం జరగడం లేదు. ఉద్యమ సమయంలో రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటా అన్న కెసిఆర్ అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలన సాగిస్తున్నాడు. బిసిలు వెనకబడి వేయబడ్డ వారన్నారు. ఏప్రిల్ మాసంలో జరిగే అంబేద్కర్ పూలేజయంతులు జరుగుతాయి. స్త్రీ జాతికి విద్యనందించిన గొప్ప సావిత్రి భాయ్ పూలె అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి రాష్ట్రంలో విలువలేదు. అంబేద్కర్ కలలు గన్న రాజ్యాంగం అమలులోకి రావడం లేదు. 75 సంవత్సరాల తర్వాత కూడా ఉద్యమాలు ఆగడం లేదని,అన్నింటికి మెరిట్ ఉన్నప్పుడు పరిపాలించే వాడు కూడా మెరిట్‌గా ఉండాలి పదవులు అంగట్లో సరుకుల మారినై గాడిదకు గడ్డి వేసిఆవులకు పాలు పిండితే రావు కెసిఆర్‌కు ఓట్లు వేస్తే న్యాయం జరగదని అన్నారు. ఆనాడు కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు సభను అడ్డుకోవడం జరిగింది. బిఆర్ఎస్ గవర్నమెంట్‌ను నిలదీస్తే అసెంబ్లీ నుండి బహిష్కరణ చేశారు.పోలీసులు రాజ్యాంగ బద్ధంగా పని చేస్తున్నారా మంత్రులు చెప్పినట్లుగా పోలీసులు కేసులు పెడుతున్నారా తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతుంది. మంత్రులను నియమించడానికి సీఎంకు చేతులు రావడం లేదన్నారు. 5 సంవత్సరాలలో ఒక్క మహిళ మంత్రి పదవి ఇవ్వలేదు. 50 శాతం ఉన్న బిసిలకు 3 మంత్రి పదవులు ఉంటే పెద్దపెద్ద మంత్రి పదవులు అన్ని వాళ్ల చేతుల్లోనే ఉన్నాయి. పేదల కన్నీళ్లు తుడిచే నాయకులు కావాలి తెలంగాణకు ఆకలి, దు:ఖాన్ని, పేదరికాన్ని అనుభవించిన వారు ముఖ్యమంత్రి కావాలన్నారు. అన్ని కులాల వారి సమస్యలపై మాట్లాడిన బిసి బిడ్డగా సన్నబియ్యం కోసం ప్రవేశపెట్టిన నాణ్యమైన విద్యకోసం కృషి చేసిన బిసిలకు రుణాలు రావడం లేదు. ఇన్నేళ్లుగా బిసిల కోసం నిధుల కేటాయింపు లేదు. ఒక్క రూపాయి కూడా బిసిల కోసం బిఆర్ఎస్‌ఖర్చు చేయడం లేదన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే శివయాదవ్‌ను విచక్షణ రహితంగా కొట్టించావని, నమస్తే తెలంగాణ పత్రికలో భూకబ్జా అని రాసిన దానికి ఏ శిక్ష వేసుకుంటావు, ఏ పేదవాడి బతుకు మారిందా 20 ఏళ్ల క్రితం పేదలకుఇచ్చిన అసైన్డ్ భూములు కెసిఆర్ నాయకత్వంలో రియల్ బ్రోకర్ గిరి చేసుకుంటుంది. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం పేరుతో ప్రజలను మోసం చేసేందుకు మరోసారి ప్రయత్నిస్తున్నారన్నారు. దళితులందరికి దళితబంధు ఇవ్వాలని, 3 ఎకరాల భూమి ఇవ్వాలని కెసిఆర్ అక్రమంగా సంపాదించిన సొమ్మును తీసుకుని ఓడించాలని రేపటితరం మీదే అడుక్కునే చోట కాకుండా ఇచ్చేచోటుండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, మోహన్ యాదవ్, రామన్‌గౌడ్, నందిమల్ల అశోక్, గొల్ల వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, బి.కృష్ణలు ఉన్నారు.

# 24 గంటలు దుకాణాల ఓపెన్‌పై పోలీసుల అభ్యంతరం

> **నేరాలు జరిగేందుకు ఆస్కారం.. శాంతిభద్రతల విఘాతానికి చాన్స్: అధికారులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 24 గంటల పాటు వ్యాపార సంస్థలు తెరిచి వుంచేందుకు కార్మిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై పోలీసుల నుంచి అ భ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. దీనివల్ల సర్కారు ఖజానాకు కొంతమేర ఆదాయం సమకూరే వీలున్నా అనేకచోట్ల నేరాలు జరిగేందుకు ఆస్కారం వుంటుందని, ఇ దే సమయంలో కొన్నిచోట్ల శాంతి భద్రతల



సమస్యలు కూడా తావిచ్చే అవకాశం వుందని పోలీసులు చెబుతున్నారు. 2004లో ఉమ్మడి ఎపి హయాంలో కాంగ్రెస్ పా ర్టీ అధికారంలో వచ్చిన తొలినాళ్లలో హైదరాబాద్‌తో పాటు శివార్లలో అర్ధరాత్రి ఒంటి గంట వరకు హోటళ్లు, దుకాణాలు తెరిచి వుంచేలా పోలీసులపై ఒత్తిడితేగా దీని కి అప్పటి పోలీసు ఉన్నతాధికారులు వ్యతిరేకించి, దీనివల్ల తలెత్తే పర్యవసానాలను నాటి సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డికి వివరించడంతో దీనికి వెంటనే ఫుల్‌స్టాప్ పడిన విషయాన్ని పోలీసు అధికారులు ఉదహరిస్తున్నారు. అప్పట్లో కొన్ని రోజుల పాటు పోలీసులపై ఒత్తిడితెచ్చి అర్ధరాత్రి వరకు హోటళ్లు, దుకాణాలు తెరిచి వుంచగా రాత్రి 11 గంటల తరువాత వరుసగా దారిదోపిడిలు, స్నాచింగ్‌లు, కత్తిపోట్ల వంటి ఘటనలు జరిగిన విషయాన్ని కూడా పోలీసులు వెల్లడించారు. అయితే పాతబస్తీలోని చా ర్మినార్ వంటి ఒకటి రెండు ప్రాంతాలలో పరిమిత కాలంలో నైట్ బజార్‌లకు అనుమతి ఇవ్వడం వల్ల ఎలాంటి ఇబ్బందులు వుండవని, అయితే రాష్ట్రమంతటా దీనిని అమలు చేయడం వల్ల కొత్త సమస్యలు తలెత్తుతాయని, ఇవి అటు పోలీసులతో పాటు ఇటు సర్కారుకు తలపోటుగా మారే ప్రమాదం వుందని నిపుణులు కూడా హెచ్చ రించసాగారు.

రాష్ట్రంలో వ్యాపార సంస్థలు ఇప్పుడున్నట్లుగా కాకుండా నిబంధనలకు లోబడి 24 గంటల పాటు తెరిచివుంచేందుకు కార్మిక శాఖ రెండు రోజుల క్రితం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. వాస్తవానికి ఇది కొత్తదేమి కాదు. గతంలో పలుమార్లు అమలుకు విఫలయత్నం జరిగిందేనని చెప్పాలి. ఇదే సమయంలో ఇప్పటికే ఐబిఎస్, జెబిఎ స్ వంటి కొన్ని బస్ స్టేషన్లు, నాంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ వంటి కొన్ని బడా రైల్వే స్టేషన్లలో 24 గంటల పాటు వ్యాపార కార్యకలాపాలు సాగుతుండడం విదిత మే. ఇదే సమయంలో శంషాబాద్ విమానాశ్రయం కూడా ఈ జాబితాలో వుంటుంది. ఇక్కడ మద్యం అమ్మకాలు కూడా వుంటాయి. దీంతో పాటు ఎంపిక చేసిన కొన్ని చోట్ల బార్ అండ్ రెస్టారెంట్లు, హోటళ్లు, పబ్‌లకు 24 గంటల పాటు అనుమతి వుంది. విదేశీయుల కోసం వీటికి అనుమతి వుండడం విశేషం. అయితే 24 గంటల పాటు తెరిచివుండే హోటళ్లు, పబ్‌లలో కొన్నింటిలో అసాంఘీక కార్యకలాపాలు జరిగిన ఉదంతాలు వుండడం విశేషం. ముఖ్యంగా మైనర్లను అనుమతించడం, మాదక ద్రవ్యాలు అమ్మడం వంటివి వెలుగు చూడడం ఇందులో ముఖ్యమైనవిగా చెప్పాలి. ఇటువంటి ఘటనలు వెలుగుచూసిన సమయంలో వాటిపై తాత్కాలికంగా వేటు వే స్తున్నా ఆ తరువాత షరామామూలుగా అన్నట్లుగా వాటి వ్యాపారాలు సాగుతున్నాయి. ఇక తాజా విషయానికి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల దుకాణాలు, ఇతర వా ్యపార సంస్థలు అదనంగా ఏడాదికి పది వేల రూపాయల ఫీజు చెల్లించి 24 గంటల పాటు తమ వ్యాపారాలను సాగించుకోవచ్చని కార్మిక శాఖ పేర్కొంది. అయితే ఇం దుకు కొన్ని నిబంధనలను ఖరారు చేయడంతో పాటు కార్మికుల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇంతవరకు బాగానే వున్నా 24 గంటల పాటు వ్యాపారా లు సాగించడం అనేక ప్రాంతాలలో నేరాలు జరిగేందుకు ఆస్కారం వుంటుందని పోలీసులు చెబుతున్నారు. రాత్రి పది గంటల తరువాత జనసంచారం తగ్గిన సమయ ంలో వ్యాపార సంస్థలు తమ కార్యకలాపాలు సాగిస్తే ఇదే అదనుగా నేరగాళ్లు రెచ్చిపోయే ప్రమాదం వుంటుందని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. దీంతోపాటు అ ర్ధరాత్రి తరువాత వ్యాపార సంస్థల నిర్వాహకులు దుకాణాలు కట్టివేసి ఒంటరిగా ఇళ్లకు వెళ్లే సమయంలో వీరిని ముందుగానే గమనించే దొంగలు దాడులకు బరితెగించే అవకాశం వుందని కూడా వారంటున్నారు. 2004లో కొన్ని రోజులపాటు అర్ధరాత్రి దాటే వరకు హోటళ్లు, వ్యా పార సంస్థలు తెరిచివున్న సమయంలో పలుచోట్ల నేర గాళ్లు దారిదోపిడీలకు పాల్పడ్డారని, ఇదే సమయంలో కొన్నిచోట్ల ఏకంగా దుకాణాలు, హోటళ్లపైనే దాడులు చేసి కాల్పులకు దిగారని పోలీ సులు ఉదహరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాలలో ప్రజల్లో భయాందోళనలు చెల రేగడంతోపాటు శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడిన విషయాన్ని పోలీసులు ఉదహరించారు. అప్పట్లో కొన్నిచో ట్ల కత్తిపోటు ఘటనలు, కాల్పుల ఘటనల వల్ల కొందరు వ్యాపారులు మరణించిన ఘటనలు సర్కారుకు తలవంపులు తెచ్చాయని వారు చెబుతున్నారు. 24 గంటల పాటు వ్యాపారాలకు అనుమతి కేవలం పాతబస్తీలోని చార్మినార్ వంటి ఒకటి రెండు ప్రాంతాలలో అదికూడా పరిమిత కాలంలో ఇవ్వాలని పోలీసులు చెబుతున్నారు. ఇతరచోట్ల ఇది వర్కవుట్ కాదని వారంటున్నారు, దీనివల్ల సర్కారుకు ఆదాయం రావడం ఎలావున్నా శాంతి భద్రతల సమస్యలకు తోడు నేరాలు పెరగడం వల్ల కొత్త సమస్యలు పుట్టుకొచ్చే ప్రమాదం వుందని విశ్రాంత పోలీసులతో పాటు నిపుణులు కూడా అంటున్నారు. కార్మిక శాఖ ఎంచుకున్న విధానంపై సర్కారు ఆచూతూచీ వ్యవ హరించాలని, ఆయా ప్రాంతాల పోలీ సులతో సంప్రదించి తుది నిర్ణయం తీసుకోవాలని సర్కారును వారు కోరుతున్నారు.



## 32మంది సిట్టింగ్‌లపై క్రిమినల్ కేసులు

**బెంగళూర్, ఏప్రిల్ 9:** కర్ణాటక అసెంబ్లీలోని 32మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వారు ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో వారు తమపై కేసుల గురించి స్వయంగా పేర్కొన్నారు. ఐదేళ్లయినా వారిపై కేసుల విచారణ ఇంకా పూర్తి కాలేదు. అవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. ఈ కేసుల్లో గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష పడితే, ఇప్పుడు జరిగే ఎన్నికల్లో గెలిచినా అనర్హత వేటు పడుతుంది.
అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం బిజెపికి చెందిన 22మంది, కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు, జెడిఎస్‌కు చెందిన నలుగురు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేపై క్రిమినల్ కేసులున్నాయి. క్రిమినల్ కేసులున్నవారిలో బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సిటి రవి, మంత్రులు శ్రీరాములు, జెసి మధుస్వామి, కెసి నారాయణగౌడ ఉన్నారు. తాజాగా జరిగే ఎన్నికల కోసం కాంగ్రెస్ ఇప్పటికే 165మందికి టికెట్లు కేటాయించింది. జెడిఎస్ 100మంది అభ్యర్థులను ప్రకటించింది. బిజెపి జాబితా సోమవారం వెల్లడయ్యే అవకాశముంది. మే 10న ఎన్నికలు జరగనున్నాయి. మే 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

వార్త


అహంకారాన్ని నిర్మూలించడంలో ప్రార్థన ఎంతగానో ఉపకరిస్తుంది.

-వినోబాభావే

# నైతిక స్థైర్యం దెబ్బతీస్తున్న లీకేజి!

రష్యా కూటమి నుంచి వేరుపడిన తర్వాత స్వతంత్ర దేశంగా భాసిల్లుతున్న ఉక్రెయిన్‌పై రష్యా తనప్రతాపాన్ని కొనసాగిస్తూనే ఉంది. పాశ్చాత్య దేశాలన్నీ ఒకవైపు రష్యా ఒక్కటే ఒకవైపు అన్న చందంగా వ్యవహరిస్తున్న రష్యాకు చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు మినహా మరే ఇతర దేశాలు పెద్దగా కలిసిరాకపోయినా మాటవినని పక్షంలో ఉక్రెయిన్ విధ్వంసంతోపాటు అణుయుద్ధం తప్పదన్న సంకేతాలను కూడా పంపిస్తున్న రష్యా అధ్యక్షుడు ఇపుడు కీలకసమాచారాన్ని రాబట్టడంతో పాశ్చాత్య దేశాలన్నీ ఆందోళనకు గురవుతున్నాయి. దాదాపు ఏడాదికి పైబడి యుద్ధాన్ని కొనసాగిస్తున్న పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం కాదని తమ ప్రాంతాల్లో సైనికరక్షణకోసం ప్రతిఘటిస్తున్న సైనిక చర్యఅని చెపుతున్నా ముందు యుద్ధం తక్షణమే విరమించాలన్న ప్రతిపాదనకు మాత్రం ఆయన కలిసి రావడంలేదు. దీనికితోడు రష్యాలో పాక్ అప్పటి ప్రధాని ఇమ్రాన్‌పర్యటన, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పర్యటన వంటివి మరికొంత యుద్ధ సన్నద్ధతను రాజేస్తున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ వారంలోనే అమెరికా, నాటో దళాలు అనుసరించ బోయే వ్యూహాలు, క్యీవ్‌కు చేయాల్సిన సాయం గురించి క్షుణ్ణంగా సమగ్రంగా సిద్ధంచేసిన ప్లాన్ లీక్ కావడంపై ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఒక వేళ లీక్ అయినా ప్రణాళికలను అప్పటికప్పుడు మార్చుకో గలిగే సత్తా ఈ దేశాలకు ఉంది. యుద్ధతంత్రాన్ని మార్చుకోగల సామర్థ్యం కూడా నాటోదేశాలకు ఉంది. అందువల్లనే పెద్దగా ఆందోళన చెందకపోయినా రష్యామాత్రం ఈ లీకేజి తమకు ఎంతో బలాన్నిచ్చిందని సంబరపడుతోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇది భద్రతా వైఫల్యమేనని అమెరికా రక్షణ రంగ విభాగం పెంటాగన్ వెల్లడించింది. ఈ వేసవిలో రష్యాపై దాడులుచేసే వ్యూహాలు, ఆయుధసామగ్రి సరఫరా, ఉక్రెయిన్ బ్రిగేడ్లకు శిక్షణ వంటి ప్రణాళిక లున్నాయి. వీటిలో తొమ్మిది బ్రిగేడ్లకు అమెరికా నాటో దేశాలు శిక్షణ ఇచ్చాయి. వీటికితోడు ఉక్రెయిన్‌కు 250యుద్ధట్యాంకులు, 350 మోటార్లు బిగించినబ్రిగేడ్లు కూడా అవసరమని గుర్తించారు. అత్యాధునికమైన హీమార్స్ ర్యాకెట్ వ్యవస్థల ప్రస్తావన కూడా ఉంది. ప్రస్తుతం ఉక్రెయిన్, నాటో దేశాల్లో ఈ లేకేజి కొంత నైతికస్థైర్యం దెబ్బతీస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే ఈపాత్రాల్లో ఉక్రెయిన్ బలగాలకు ఎక్కువ నష్టం, రష్యా బలగాలకు తక్కువనష్టం జరుగుతుందని చూపిస్తున్నట్లు గుర్తించిన కొన్ని నాటోదేశాలు ఈపత్రాల వ్యవహారం అంతా భూటకమని కొట్టిపారేస్తున్నాయి. మాస్కో తప్పుడు సమాచార వ్యాప్తిప్రయత్నాన్ని సూచిస్తున్నట్లుగా కూడా యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే ఎటొచ్చీ ఆయుధ పంపిణీ, దళాలకు శిక్షణ, బెటాలియన్ బలాబలాలు ఇతర ప్రణాళికల పత్రాలను బట్టిచూస్తే ఉక్రెయిన్‌కు సాయం చేసే ప్రయత్నంలో అమెరికా నిఘా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రానున్న కాలంలో యుద్ధం ప్లాన్‌పత్రాల ప్రభావం బహిర్గతమైతే ఆ ప్రభావం అంచనాకు కూడా అందని విధంగా ఉంటుందని బైడెన్ యంత్రాంగాన్ని నాటోదేశాలు హెచ్చరిస్తున్నాయి. ఇటీవలికాలంలో తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతంలో పట్టుసాధించేందుకు చేస్తున్న రష్యా ఆక్రమణల పర్వంలో పెద్దసంఖ్యలో సైనికనష్టం జరిగిందని ఆపత్రాల్లో ఉంది. సోషల్‌మీడియాలో వైరల్ అయిన ఈపత్రాల ప్రకారం చూస్తే ఇప్పటివరకూ ఈతూర్పు ఉక్రెయిన్‌లో 16వేలనుంచి 17500 మంది రష్యా సైనికులు చనిపోతే ఉక్రెయిన్ పరంగా 72వేలమందిసైనికులు చనిపోయినట్లు సూచించాయి. పెంటగాన్ అంచనాలుమాత్రం రష్యాపరంగానే ఎక్కువప్రాణనష్టం జరిగిందని తెలిపింది. ఉక్రెయిన్‌కంటే ఎక్కువ సంఖ్యలో సుమారు రెండులక్షల మందికిపైగా సైనికులు మృతిచెందారని అంచనావేసింది. అయితే ఈపత్రాలన్నీ భూటకమని, ఉక్రెయిన్, నాటోదేశాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు రష్యా అనుసరిస్తున్న కల్పిత సమాచార వ్యాప్తి కుట్రలో భాగమని యుద్ధనిపుణులు చెపుతున్నారు. అయినా కూడా పత్రాలు నిజమైనవా కావా? అయితే ఎలా లీక్‌అయ్యాయి? రష్యా చేతుల్లోకి ఎలా చేరాయి? ఎవరిహస్తం వీటిలోఉంది? ఎంతమేర నష్టం ఎదుర్కొనేప్రమాదం ఉంది? అన్న అంశాలపైఇపుడు పెంటగాన్ రక్షణ వ్యవహారాల పరిశోధన విభాగం దర్యాప్తును ప్రారంభించింది. అయితే రష్యా ఇలాంటి సోషల్ మీడియా పోస్టులతో గందరగోళం సృష్టిస్తుందని తమకు ముందునుంచీ తెలుసునని ప్రస్తుతం సమగ్రపరిశీలన జరుగుతోందని అమెరికా రక్షణశాఖ అధికారులు చెపుతున్నారు. ట్విట్టర్, టెలిగ్రామ్‌లలో మాత్రమే ఈ పత్రాలు పదేపదే వైరల్ అయ్యాయి. అయితే ఉక్రెయిన్ ఈపత్రాల ఆధారంగా రష్యాదళాలపై ఎప్పటినుంచి దాడులకు దిగుతుందన్నది కూడా నిర్దిష్టంగా ఈ పత్రాల్లో వివరించలేదని పెంటగాన్ చెపుతోంది. ఈకుట్ర, విషప్రచారం అంతా కూడా రష్యా అనుకూల ఛానళ్లు, మీడియాలోనే ప్రసారం అవుతోందని అందువల్ల ఆందోళన చెందాల్సిన పనిలేదని చెపుతోంది. తూర్పు ఉక్రెయిన్‌లోని భాఖుమట్ ప్రాంతంలోకి వచ్చిన రష్యాసైనికులను అడ్డుకునే క్రమంలోనే ఇరువైపులా అపార సైనికనష్టం జరిగిందని రష్యాకు తక్కువ నష్టం జరిగిందని చెప్పడంచూస్తే కావాలనే రష్యా ఇలాంటి పత్రాలతో నైతిక స్థైర్యం దెబ్బతీసే ప్రచారానికి దిగుతున్నదని నాటోకూటమి దేశాలు పేర్కొంటున్నాయి. ఉక్రెయిన్‌పైయుద్ధాన్ని లేదా దండయాత్రను యుద్ధంగానే పరిగణించని పుతిన్‌నాజీల నిర్మూలనతోపాటు పాశ్చాత్యదేశాల ఉక్కుపిడికిలిలో ఉన్న ఉక్రెయిన్‌ను రక్షించడమే మా ప్రధాన కర్తవ్యం అని పేర్కొంటుండటంచూస్తే ఉక్రెయిన్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకు నేంతవరకూ పుతిన్‌కంటికి నిద్రపోయే పరిస్థితికూడా రాదనిస్పష్టం అవుతోంది.

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

పొరపాటును సమర్థించుకోవడాని కంటే, దానిని సరిదిద్దుకోవడానికే తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు

### విరబూసిన కాశ్మీరం

జమ్మూకాశ్మీర్‌లో 2019లో కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పాటు చేసిన తర్వాత జమ్మూకాశ్మీర్ ముఖచిత్రమే మారిపోయింది. ఇప్పుడువేగంగా అభివృద్ధివైపు సాగుతోంది. భూతల స్వర్గంగా పేరున్న జమ్మూకాశ్మీర్ ఒకప్పుడు నిత్యం ఉగ్రవాదులు దాడులు, హింసాత్మక సంఘటనలతోఅట్టుడికేది. కేంద్రప్రభుత్వం చొరవతో ప్రస్తుతం పారిశ్రామిక పెట్టుబడులు ఎక్కువగా వస్తుండడంతో క్రమేపీ ఉగ్రవాదం తగ్గి యువత అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఆప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. విదేశీ పర్యాటకులు ఎక్కువగా వస్తుండడంతో పర్యాటక రంగం బాగా అభివృద్ధి చెందింది. ఇటీవలే కర్నాహ్‌సెక్టార్‌లో వాస్తవాధీన రేఖకు సమీపంలో శారదాదేవి ఆలయాన్ని కేంద్ర హోంమంత్రిఅమిత్ షా వర్చువల్‌గా ప్రారంభించారు. పాతసంస్కృతులు, సంప్రదాయాలు పునరుద్ధరణకు కృషి జరుగుతుంది.

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### రైతుల ఉసురు తగులుతుంది!

రాష్ట్ర రాజధాని కోసం అమరావతి రైతులు అన్నీ రాజకీయ పార్టీలు అమరావతి రాజధానిగా ఆమోదించిన తర్వాతనే తమ భూములు ప్రభుత్వానికి దఖలుపరిచారు. ఇప్పుడు అధికారంలో ఉన్న వైకాపా ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, తాము అధికారంలోకి వస్తే అమరావతితోపాటు గుంటూరు, విజయవాడలను మరింత అభివృద్ధిచేస్తామని నమ్మబలికారు. అధికారంలోకివచ్చాక, రైతులతో చేసుకున్న ఒప్పందానికి భిన్నంగా ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు చేయడం కోర్టు ఆదేశాలనుపట్టించుకోకుండా ఆధారరహిత ఆరోపణలతో కాలం వెళ్లబుచ్చుటంతగదు. ఇప్పుడు వారిభూములను గత ప్రభుత్వం రూపొందించిన బృహత్తర ప్రణాళికకు విరుద్ధంగా, కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎక్కడో నివసిస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలంటూ దుర్బుద్ధి నిర్ణయాలు చేయడం చట్ట విరుద్ధం.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### కుక్కల దాడులపై చర్య

ఈమధ్యకాలంలో వీధికుక్కలు మనుషులపై క్రూరంగా దాడులు చేస్తున్నాయి. ప్రధానంగా చిన్నపిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లో ఒంటరిగా బయటకు పంపకూడదు. అలాగే ప్రభుత్వం ఈ కుక్కలను మనుషులకు దూరంగా తీసుకెళ్లి వదిలేయడం మంచిది. అలాగని వాటికి సూదిలిచ్చి చంపేయడం సరైంది కాదు.

-ముక్కుపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### రైతులను ఆదుకోండి

రాష్ట్రంలో వ్యవసాయరంగం ఉత్పత్తిసామర్థ్యం తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆహారధాన్యాల ఉత్పత్తి ఖరీఫ్, రబీ కలుపుకొని 166.53 లక్షల టన్నులుమాత్రమే వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ అంచనాలు దురదృష్టకరం. ఆహార పంటల్లో ప్రధానమైన వరి ధాన్యం దిగుబడి కూడా తగ్గిపోతోంది. వాతావరణ పరిస్థితులతోపాటు తెగుళ్ల వలన మిర్చి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ ఉత్పాదకత తగ్గింది. ఆ మేరకు రైతులు నష్టాలు చవి చూస్తుండడం వలన వ్యవసాయరంగం క్షీణత ప్రారంభమయింది. ఈసారి ఖరీఫ్ నార్మల్‌లో నాలుగున్నర లక్షల ఎకరాల్లో ఆహార పంటలు సాగు కాలేదు. రబీలో పది లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. బ్యాంకుల గణాంకాల ప్రకారం దాదాపుగా 40వేల మంది రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. కొందరు అప్పుల బాధలు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎప్పటిలాగే టొమాటో సాగు చేసిన అప్పులకు తీవ్ర అప్పులే మిగిలాయి. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటామన్న ప్రభుత్వాల హామీలు నీటి మీద రాతలే అయ్యాయి.

-సి.హెచ్ ప్రతాప్, శ్రీకాకుళం

### గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి!

రాష్ట్ర ప్రభుత్వం వివిధపద్దుల కింద చెల్లించవలసిన బకాయిలు లక్ష కోట్ల రూపాయలు దాటిపోయాయి. బిల్లుల చెల్లింపులు జరగక అధికారపార్టీ కార్యకర్తలు, నేతలు గగ్గోలుపెడుతున్నారు. ఈ ప్రభుత్వం ఉండేది ఇంకా పది నెలలు మాత్రమే. ఎన్నికల ముందు ఆపద్ధర్మ ప్రభుత్వంలో ప్రభుత్వనిర్వహణ ఖర్చు తప్ప బిల్లుల చెల్లింపులు జరగవు. ఈ నేపథ్యంలో గుత్తేదార్లు అప్రమత్తంగా ఉండాలి. ముందుగా చెల్లింపులు లేని పక్షంలో చిక్కుల్లో పడతారు. ప్రభుత్వం తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాలతో గుత్తేదార్లుకోర్టులచుట్టూతిరిగేదుస్థితినెలకొన్నవైనం మరువరాదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రెపో రేటు పెంచడం సరికాదు

రిజర్వుబ్యాంకు వృద్ధిరేటు గాడిలో పెట్టేందుకు రెపోరేటులను ఇబ్బడిముబ్బడిగా పెంచుతూపోవడం సరికాదు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ఏది కొనే స్థితి లేదు. అలాగే రేపోరేటు పెంచడం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలు వివిధ రకాల రుణాలు పొందేందుకు ఇబ్బందిపడుతున్నారు. కావున ప్రభుత్వం రెపోరేటు పెంచడం మానుకోవాలి. అలాగే బ్యాంకులలో ప్రజలు దాచుకున్న ధనానికి వడ్డీ శాతం పెంచాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



# ఆరోగ్య హక్కు బిల్లు సాహసోపేతం!

ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రం అద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ది తెచ్చుకొని ఆదిశగా అడుగులు వేస్తాయనడంలో ఎటువంటి సందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకత ఉంది.



మన్నారం నాగరాజు

ఆరోగ్య హక్కు చట్టానికి సంబంధించిన అంశాలు ప్రస్తుతం రాజస్థాన్‌ను కుదిపేస్తున్నాయి. రాజస్థాన్‌లోని ప్రతి ఒక్కరికి ఆరోగ్యహక్కులను కల్పించేందుకు అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం ఈబిల్లు తీసుకొచ్చింది. సామాన్యుడికి సకాలంలో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యం అందించాలన్నదే ఈబిల్లు ప్రాథమిక ఉద్దేశంగా అశోక్ గెహ్లాత్ సర్కారు వెల్లడిస్తున్నది. ఇటీవల కాలంలో ఆరోగ్య రంగానికి సంబంధించి వచ్చిన చట్టాల్లో అద్భుతమైనది ఇదొకటి. దీనిపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. కరోనా తర్వాత ప్రతి ఒక్కరికి ఆరోగ్యం విలువ తెలుస్తున్నది. కానీ కేంద్రప్రభుత్వం పెద్దగా చేసిందేమి లేదు. అదే సందర్భంలో కాంగ్రెస్ నేతృత్వంలోని గెహ్లాత్ ప్రభుత్వం ఈ విప్లవాత్మకమైన అడుగు వేయడం సాహసోపేతం. అయితే ఈ బిల్లు చెబుతున్న కీలక అంశాలు ఏమిటంటే రాజస్థాన్ ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనూ ప్రజలకు ఎమర్జెన్సీ వైద్యసేవలు ఉచితం. అంటే ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరంలేదు. పోలీసుల క్లియరెన్సులు అవసరం లేదు. వైద్యానికయ్యే ఖర్చులు, వైద్యపరీక్షల ఖర్చులూ ఏమీ ఉండవు. ఆస్పత్రులకు వెళ్లేందుకు వచ్చేందుకు కూడా ఉచితంగానే ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించాలి. ఇలాంటి ఉచిత వైద్యసేవలను ప్రజల హక్కుగా మారుస్తూ ఆరోగ్య హక్కు బిల్లుని మార్చి21న రాజస్థాన్ అసెంబ్లీ ఆమోదించింది. లాంఛన ప్రాయరాజ్యాంగ ప్రక్రియ మరికొంత సాగనుంది. ఉచిత వైద్యసేవలను పౌరుల హక్కుగా అందిస్తుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలతోపాటు మందులు, దయాగ్నస్టిక్ సేవలు, వైద్య పరీక్షలు, ఉచితం. గతేడాది సెప్టెంబరులో ఆరోగ్యహక్కు చట్టానికి సంబంధించిన బిల్లుని రాజస్థాన్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టింది. దీనిపై అభ్యంతరాలు రావడంతో బిల్లుని సెలెక్ట్ కమిటీకి పంపించారు. తర్వాత ఎన్నో సవరణలు జరిగాయి. చివరగా2023 మార్చి 21న రాజస్థాన్ అసెంబ్లీ బిల్లుని ఆమోదించింది. అయితే ఈ బిల్లుకి వ్యతిరేకంగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు, ప్రైవేట్ వైద్యులు తీవ్రస్థాయిలో ఆందోళన చేస్తున్నారు. ఆరోగ్యహక్కు చట్టాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీళ్లకు దేశవ్యాప్తంగా వైద్యులు మద్దతు తెలుపుతున్నారు. భారత రాజ్యాంగం ఒక పౌరుడికి వైద్యానికి సంబంధించి కొన్ని అంశాలు స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 రైట్ టు లైఫ్‌అంటే అందరికీ బతికే హక్కుని కల్పిస్తోంది. ఆరోగ్యహక్కు కూడా దీని పరిధిలోకి వస్తుందని 1996లో సుప్రీంకోర్టు తీర్పు వెల్లడించింది. ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్యసేవలను అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆ తీర్పులో స్పష్టంచేసింది. బతికేహక్కు ఉండటమంటే కేవలం ఊపిరి పీల్చుకుంటూ బతకడమనే కాదు. గౌరవంగా జీవించే హక్కు, జీవనోపాధిని కలిగి ఉండే హక్కు. ఆరోగ్యహక్కు ఇలా అన్నింటికి దీని పరిధిని విస్తరించారు. అయితే ఇప్పటికే విద్యాహక్కు చట్టం ఆహార భద్రత చట్టం అమలులో ఉన్నాయి. కానీ ఏరాష్ట్రం కూడా ఆరోగ్యహక్కు చట్టాన్ని ప్రవేశ పెట్టలేదు. ఆ ప్రయత్నం మొదటిసారి రాజస్థాన్ ప్రభుత్వంచేసింది. అయితే ఇది రానున్న ఎన్నికల కోసం హడా విడిగా ఆమోదించిన బిల్లు అనిప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం తొందరపాటుతనంతో బిల్లుని చాలా బలహీనంగా మార్చారని కొందరు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, దాని అనుబంధ సంఘాలు, సంస్థలన్నీకూడా ఈ బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళనచేస్తున్నాయి. ఐఎంఏ పిలుపు మేరకు మార్చి 27న రాజస్థాన్ అంతటా ప్రైవేట్ వైద్యులు బ్లాక్ డే పాటించారు. వైద్యసేవలను నిలిపివేస్తూ ప్రైవేట్ వైద్యులంతా బిల్లుకి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఇదొక క్రూరమైన చట్టం. ఈ బిల్లుని మేము సమర్థించలేం. ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలి. మా డిమాండ్లను పట్టించుకోవాలి. ఈ బిల్లులో ఎమర్జెన్సీ సేవలంటే



ఏమిటో వివరించలేదు. రీయింబర్స్‌మెంట్ మాత్రమే కాదు ఇంకా అనేక సమస్యలను ప్రస్తావించలేదు. అని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరద్‌కుమార్ అగర్వాల్ అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. వైద్యుల నిరసనలతో రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది. లక్షల మంది ప్రజలు వైద్యం అందక ఇబ్బందులు పడ్డారు. వైద్యసేవలకు అంతరాయం కలిగించాలనేది మా ఉద్దేశంకాదు. రోడ్లమీదకొచ్చి ఆందోళనలు చేయడం మాకు ఇష్టంలేదు. కానీ వైద్యసేవలు అందిస్తున్న వైద్యులను బతకనివ్వాలికదా. మా మనుగడే కష్టమైతే ఇంక సేవలు ఎలా అందిస్తాం? ప్రజలను ఇబ్బంది పెట్టే ఆలోచన మాకు లేదు అని ఆయన స్పష్టం చేస్తున్నారు. ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించే బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆభారాన్ని తమపైన పెట్టే ప్రయ త్నం చేస్తోందని, ప్రైవేట్ వైద్యులు విమర్శిస్తున్నారు. ప్రజలకు ఆరోగ్యాన్ని హక్కుగా అందించడం మంచిదేకానీ ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలను, ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగుపర్చకుండా, ఉచిత వైద్యసేవల భారాన్ని తమపైన వేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు ప్రైవేట్ వైద్యులు స్పష్టంచేస్తున్నారు. అయితే ఈ బిల్లు విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గదని రాజస్థాన్ ఆరోగ్యశాఖ మంత్రి ప్రసాది లాల్ మీనా స్పష్టంచేశారు. ఈ బిల్లులోని అనేక అంశాలువాస్తవంగా అమలుచేయడం సాధ్యం కాదు. ప్రభుత్వం వెనుక్కు తగ్గని పరిస్థి తుల్లో ప్రైవేట్ వైద్యులు రాజస్థాన్ నుంచి వలసవెళ్లే పరిస్థితి ఎదురవుతుందని డాక్టర్ శరద్ అగర్వాల్ హెచ్చరించడం దారుణం. లాభాలు తగ్గిపోతాయనే ప్రైవేట్ వైద్యులు ఈ బిల్లుని వ్యతిరేకిస్తున్నారా? కార్పొరేట్ ఆస్పత్రుల లాభాలు తగ్గిపోతాయనే భయంతోనే ప్రైవేట్ వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రుల జమాన్యాలు ఇటువంటి చట్టాలను, పథకాలనూ, వ్యతిరేకిస్తారని సామాజిక కార్యకర్తలు సైతం తీవ్రంగా విమర్శించారు. గడిచిన పది పదిహేనేళ్ల నుంచి గమనిస్తే ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేట్‌వైద్యుల లాభాలు గణనీయంగా పెరుగుతూనేఉన్నాయి. హెల్త్‌కేర్‌ని హెల్త్‌కేర్ బిజి నెస్‌గా మార్చేశారు. కాబట్టి ఇలాంటి నిర్ణయాలు ఎప్పుడు తీసుకున్నా వాటిని వీళ్లంతా వ్యతిరేకిస్తూనే ఉంటారని సామాజిక కార్యకర్తలు వ్యాఖ్యానించారు. ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యసేవల విషయంలో ధరల నియంత్రణ కూడా ఈ బిల్లు పరిధిలోకి తేవాలి. ప్రస్తుతం ఈ బిల్లు చాలా బలహీనంగా ఉంది. దీనిని ప్రభావవంతమైన బిల్లుగా మార్చాల్సిన అవసరం ఉంది. దానికోసం నేషనల్ అలయన్స్ ఫర్ పీపుల్స్ మూవ్‌మెంట్ తరపున ఇప్పటికే మేముకొన్ని సవరణలను సూచించామని ఆయన పేర్కొన్నారు. ఈ బిల్లులో ప్రైవేట్ ఆస్పత్రులు అందించాల్సిన ఉచితవైద్య సేవలకు డబ్బుచెల్లించే రీయింబర్స్‌మెంట్ విషయంలో క్లారిటీ లేదు. ఆ డబ్బు ఎవరు, ఎప్పుడు ఎలా చెల్లిస్తారనే అంశాలను బిల్లులో ప్రస్తావించలేదు. దీనికి అవసరమైన బడ్జెట్ ప్రస్తావన కూడా జరగలేదు. దీనిపైనా ప్రైవేట్ వైద్యులు ఆందోళనచేస్తున్నారు. ఈ చట్టాన్ని కొన్ని ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసి చూడాలంటూకొందరు డాక్టర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం చిరంజీవియోజన, ఆయుష్మాన్ భారత్ వంటి ఆరోగ్య పథకాల కింద ఉచిత వైద్యసేవ లకుగాను ప్రభుత్వాలు వైద్యులకు డబ్బుచెల్లింపులు చేస్తున్నాయని, కాబట్టి రీయింబర్స్‌మెంట్ అనేది సమస్యకాదని సామాజిక కార్యకర్తల అభిప్రాయం. ఉచిత వైద్య సేవలను అమలు చేసే ప్రక్రియను మానిటర్ చేసేందుకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయిలో అధికా రులను నియమించాలి. ఎవరైనా ఉచితంగా వైద్యం చేయడానికి నిరాకరిస్తే ఫిర్యాదు చేయవచ్చు. ఆ ఫిర్యాదులని సదరు జిల్లా అధికారి నెలరోజుల్లోగా పరిష్కరించాలి. ఎలాంటి చర్యలు తీసు కున్నారో నెలరోజుల్లోపు వెల్లడించాలి. అలా చేయకపోతే ఆ ఫిర్యాదు రాష్ట్రస్థాయి అధికారికి చేరుతుంది. అయితే ఈ ప్రక్రియవలన ప్రైవేట్ వైద్యులపై ఒత్తిడి పెరుగుతుందని భయపడే పరిస్థి తుల్లో వాళ్ల పనిచేయాల్సి వస్తుందని దీనిని వ్యతిరేకిస్తున్నారు. వైద్యులపైన రాజకీయ నాయకుల ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని ప్రైవేట్ వైద్యులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు నమోదైన ఫిర్యాదులను ఎవరు పరిశీలిస్తారు? వాటిని చూసేందుకు ఎవరెవరికి అనుమతి ఉంటుందనే దానిపైనా స్పష్టత లేదు. ఇది వ్యక్తి గత గోప్యత హక్కును ఉల్లఘించడమేనని మరికొందరు అంటున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం బిజెపి పాలనలో ఒక కాంగ్రెస్ పాలిత రాష్ట్రంఅద్భుతం సృష్టించినట్టవుతున్నది. ఈ బిల్లు చట్టంగా రూపొందించి అమలుపొందితే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుంది. దాని తర్వాత ఒక ప్రభుత్వం తర్వాత మరొకటి బుద్ది తెచ్చుకొని ఆదిశగా అడుగులువేస్తాయనడంలో ఎటువంటిసందేహం అక్కర్లేదు. ముఖ్యంగా వైద్యరంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయాల్సిన అవశ్యకతఉంది. ●

# వ్యవసాయానికి దిక్సూచి తెలంగాణ!

మోటె చిరంజీవి

ఒకప్పుడు తెలంగాణ ప్రాంతంలో బీడు వాడిన భూములు, సాగు చేయబడని భూములు ఉండేవి. నీళ్ల లేక, విద్యుత్తు లేకపంటలు పండక రైతులు అరిగోశ పడేటోల్లు. స్వరాష్ట్రం సాధించుకున్నాక తెలంగాణ రాష్ట్రంలో రైతుల రూపురేఖలు మారిపోయాయి. సాగు విస్తీర్ణం పెరిగింది. భూగర్భజలాల కోసం, వాటి పెరుగుదల కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. చెరువులను మరమ్మత్తులు చేసి, పూడికలు తీసి, నీటి నిల్వను పెంచడం జరిగింది. బీడుపడ్డ భూములన్నీ సస్యశ్యామలమయ్యాయి. పచ్చటి తివాచీ పరిచినట్టుగా, యేడాదికి రెండు, మూడు పంటలు పండిస్తున్నారు. రైతులు, వ్యవసాయం చేసే వాళ్లకు సహాయం చేయడం కోసం, సాగు విస్తీర్ణం పెరగడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు, ప్రణాళికతోపాటు ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయాలు రైతును రాజుచేశాయి. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. గడచిన యేడేళ్లలో ఏకంగా 117శాతం సాగు వృద్ధిజరిగింది. తెలంగాణలో 2014-15 సంవత్సరంలో 62.48 లక్షల ఎకరాల్లో పంటలు సాగుకాగా 2020-21 అది 1.35 కోట్ల ఎకరాలకు పెరిగింది. అంటే గడిచిన ఏడేళ్లలో 72.52లక్షల ఎకరాల సాగు విస్తీర్ణం పెరగడం విశేషం. ప్రభుత్వం చేపట్టిన సాగు ప్రాజెక్టులు, చెరువుల పూడికకు మిషన్ కాకతీయ, నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి చెక్ డ్యామ్‌ల నిర్మాణం వంటి కార్యక్రమాలు పంటల సాగు విస్తీర్ణం పెరుగుదలకు దోహదం చేశాయి. సాగు నీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ఏకంగా రూ.1.61 లక్షల కోట్లు వెచ్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 18.25లక్షల ఎకరాలు,




సీతారామ ప్రాజెక్టు ద్వారా 3.87 లక్షల ఎకరాలు, దేవాదుల ప్రాజెక్టు ద్వారా 5.58లక్షల ఎకరాలు, బీమా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2.03లక్షల ఎకరాలు, కల్వకుర్తి ప్రాజెక్టు ద్వారా 4.24 లక్షలఎకరాలు, జవహర్ నెట్టెంపాడు ద్వారా రెండులక్షల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చాయి. ఇవేకాకుండా పాలమూరు రంగారెడ్డి దేవాదుల ప్రాజెక్టుల పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇవి కూడా పూర్తయితే మరో 16లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. 5,349 కోట్లతో రాష్ట్రంలోని అనేక చెరువులను, కుంటలను ప్రభుత్వం బాగు చేసింది. ఫలితంగా గడిచిన కాలంలో 8.93 టిఎంసిల నీటిని నిల్వచేసి 15.05లక్షల ఆయకట్టుకు నిరంధించింది. రూ.3,850 కోట్లతో 1200 చెక్ డ్యాంల నిర్మాణాన్ని చేపట్టాలని ప్రభుత్వం ఆలోచించింది. ఇందులో ఇప్పటికే 638 చెక్‌డ్యామ్‌లో నిర్మాణం పూర్తయింది. 562పనులు చివరి దశలో ఉన్నాయి. మైక్రో ఇరిగేషన్ కింద20.35 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రాజెక్టులు విస్తారమైన వర్షాలతో పాటు హరితహారం వంటి బృహత్తర కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రం హరితవనంగా మారింది. తద్వారా తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలమై భూభాగంజలమట్టం 4.14 మీటర్లుపైకి పెరిగింది. తెలంగాణ రాష్ట్రం రైతులకు ఒక ఎకరానికి 5000చొప్పున వానాకాలం ఎండాకాలం కలిపి రూ. పదివేలు, రైతుబంధు, రైతులు అనివార్య కారణాల వల్ల చనిపోతే రూ.ఐదు లక్షలతో రైతుబీమా ఇస్తుంది. ఇదేకాకుండా 24 గంటల కరెంటు ఇస్తూ రైతుల కష్టాలను తీర్చుతుంది. రైతులకు కావలసిన పనిముట్లు పరికరాలు, ఎరువులను, విత్తనాలను, పామాయిల్ వంటి పలురకాలమొక్కలను సబ్సిడీలో రాయితీలుకల్పిస్తూ రైతుకు అన్నివిధాలుగా ప్రభుత్వం నుండి సహాయసహకారాలు అందిస్తుంది. అందుకే దేశానికి రోల్‌మోడల్ తెలంగాణ రాష్ట్రం. ●

# రెండు పార్టీల కొట్లాటలో కాంగ్రెస్‌కు లాభమెంత?

శ్రీనివాస్ గుండోజు

తెలంగాణ భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతాపార్టీ మధ్య రాజకీయం రోజురోజుకూ వికృత రూపం సంతరించుకుంటూ వారి చేష్టలతో వారి పార్టీలకున్న జనాదరణ రోజురోజుకూ వారంతట వారే తగ్గించుకున్నట్లవుతోంది. రాజకీయాలు చేసే వ్యక్తులకు మాత్రమే వారి వ్యూహాలు తెలిస్తే పెద్దనష్టం ఉండదు. కానీ ఆ వ్యూహాలు పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్టుగా ఉంటే మొదటికే మోసం కావచ్చు. ఇందుకు ఉదాహరణలుగా ఇరు పార్టీలు ఒక ఒప్పందం ప్రకారమే ఢిల్లీ లిక్కర్ స్కామ్ అప్డేట్స్ కనుమరుగయ్యేలా చేశాయని, ఆ తరువాత టిఎస్పీఎస్సీ ప్రశ్న పత్రాల లీక్ వ్యవహారం మీడియాలో కనుమరుగయ్యేలా, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీక్ వ్యవహారం అందుకు కారకులుగా నువ్వంటే నువ్వు అని ఇరు పార్టీల వారు కొట్లాటలకు దిగుతూ అరెస్టుల దాకా వివాదాలను ఈడ్చడం లాంటి వ్యూహాత్మక అడుగులు ప్రజలు పసిగడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుత వ్యవహారాన్ని కనుమరుగు చేయడానికి మరో వివాదాన్ని తీసుకొస్తారా? అంటూ ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతుండడం ఇందుకు నిదర్శనం. ప్రజల వాదనకు ఉదాహరణలుగా చెప్పుకోవాల్సిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు ఈడి నిందితురాలిగా పేర్కొని, కేటిఆర్, హరీష్‌రావుల ఢిల్లీ టూర్ అనంతరం కవిత పేరును తమ జాబితాలో నిందితురాలు నుండి అనుమానితురాలిగా సవరించింది ఈడి. కవిత విచారణను నీరుగార్చే విధంగా వ్యూహాత్మకంగా రోజురోజుకూ లిక్కర్ స్కామ్ అప్డేట్స్‌ను ప్రజల ముందు కనుమరుగు అయ్యేలా మీడియాలో స్కామ్‌కు సంబంధించిన న్యూస్ ప్రాముఖ్యత తగ్గించుకుంటూ కవిత లిక్కర్ స్కామ్ విషయాన్ని అంతర్థానం అయిపోయాయి. ఇందుకు కారణం ఇరు పార్టీలు రాజకీయ ఎత్తుగడలా? లేక యాధృచ్ఛికంగానే అలాంటి పరిస్థితులు చోటు చేసుకున్నాయా? అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే అయినప్పటికీ, ప్రజల్లో మాత్రం ఇది ఇరు పార్టీల వ్యూహాత్మక ఎత్తుగడల్లో భాగమే అనే చర్చ కొనసాగుతోంది. ఇక టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి వ్యవహారానికి వస్తే ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టకు భంగం వాటిల్లేలా సెన్సషనల్ న్యూస్‌గా మొదట దీని చుట్టే పత్రికా కథనాలు, విశ్లేషణలు జరిగాయి. ఇరు పార్టీల నడుమ విమర్శలు, ప్రతివిమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి కేసు విచారణను బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిట్‌కు అప్పచెప్పేయడం, కాదు సిట్టింగ్ జడ్జితో సిబిఐ విచారణకు ఆదేశించాలని బిజెపి పట్టుబడటం జరిగింది. తరువాత బిజెపి ఆ విషయం గురించి అంతగా పట్టించుకోకపోవడం మనం గమనించవచ్చు. ఫలితంగా ఆ వివాదం మీడియాలో కనుమరుగైంది. టిఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి




కేసు నుండి బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా బయటపడకముందే పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయం ప్రస్తుతం తెరమీదకి వచ్చి బిఆర్‌ఎస్ ప్రభుత్వ డొల్లతనాన్ని మరోమారు బయటపెట్టింది. అయితే ఈ వరుస ప్రశ్నపత్రాల లీకేజి విషయంలో కుట్ర రాజకీయాలు జరిగాయని బిజెపి నేతలను బిఆర్‌ఎస్ నాయకులు, బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేతగానితనం అంటూ బిజెపి నాయకులు ఇరువురూ తీవ్రస్థాయిలో విమర్శలకు దిగడం, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీ కేసులో ప్రధాన నిందితుడైన వ్యక్తి అటు బిఆర్‌ఎస్, ఇటు బిజెపి నేతలతో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారడం, అనంతరం పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి కేసుల్లో సూత్రధారిగా భావించి బిజెపి తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ని అరెస్ట్ చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే ప్రశ్నపత్రాల లీకేజి ప్రధాన నిందితుడు ఇరుపార్టీల నేతలతో దిగిన ఫొటోలు వైరల్‌గా మారడంతో మరోమరు ప్రజలు ఈ లీకేజీ వ్యవహారం ఇరుపార్టీల వ్యూహంలో భాగమే అనే అభిప్రాయాలు వ్యక్తపరిచేలా పరిస్థితులు తయారయ్యాయి. అయితే ఈ వరుస వివాదాలు ఇరు పార్టీల వ్యూహాలలో భాగమా? లేదా యాధృచ్ఛికంగా చోటు చేసుకున్నవేనా? అనే ప్రశ్నలకు జవాబు లేకపోయినప్పటికీ కవిత లిక్కర్ స్కామ్, టిఎస్పీఎస్సీ, పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజి విషయాలు బిఆర్‌ఎస్‌కు ఖచ్చితంగా తలవంపులు తెచ్చే అంశాలైనప్పటికీ కిందపడ్డా తమదే పైచేయి అనే రీతిలో బిజెపి విమర్శలపై ఎదురుదాడికి దిగుతూ ప్రజాక్షేత్రంలో బిఆర్‌ఎస్ తన ఉనికిని నిలుపుకుంటూ యుద్ధంచేస్తోంది. అయితే సామాన్య ప్రజలుమాత్రం ఈ విషయాలలో బిఆర్‌ఎస్ పాత్ర ఎంత విశ్వసనీయమైనదో ఒక స్పష్టతతోనే ఉంటున్నట్లు కనిపిస్తోంది. ఇక బిఆర్‌ఎస్‌ను ప్రజాక్షేత్రంలో దోషిగా నిలపాలని చేసే ప్రయత్నాల్లో బిజెపి బోల్తాపడుతూ తాము సైతం ప్రజాక్షేత్రంలో దోషిగా నిలవాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇందుకు ఉదాహరణగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్ట్‌నే భావించవచ్చు. ఇలా ఒకరిపై ఒకరు బురదజల్లుకునే రాజకీయ క్రీడలో బిఆర్‌ఎస్, బిజెపి రెండూ పోటీపడుతూ ప్రజాక్షేత్రంలో దొందూదొందే అన్నట్టుగా అభాసుపాలు అవుతున్నాయని చెప్పవచ్చు. రాష్ట్రంలో బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య చోటు చేసుకుంటున్న రాజకీయ క్రీడ మూలంగా ప్రజలు ఆ రెండు పార్టీలకు దూరమై మూడో ప్రత్యామ్నాయంవైపు తమదృష్టి సారించే అవకాశాలున్నందున రాష్ట్రంలో ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోగలిగితే ఓటుబ్యాంకు కలిగిన కాంగ్రెస్‌కు ఈ పరిణామాలు మంచి మైలేజి ఇచ్చే అవకాశాలున్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్ శక్తివంచన లేకుండా సద్వినియోగం చేసుకోగలిగితే తద్వారా రాబోయే ఎన్నికల్లో అధికస్థానాలు కైవసం చేసుకోవచ్చు. కానీ వర్గపోరుతో సతమతమవుతూ, కొందరు నాయకుల ఊకదంపుడువివాదాల వ్యాఖ్యలతో సతమతమవుతున్న కాంగ్రెస్ ఇలాంటి కలిసొచ్చే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుందని భావించగలమా? ఏదిఏమైనా బిఆర్‌ఎస్, బిజెపిల మధ్యచోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు సామాన్య ప్రజలను విసుగెత్తిస్తున్నాయనడంలో సందేహమే లేదు. మరి ఈ రెండు పార్టీలపై సామాన్య ప్రజల విసుగును కాంగ్రెస్ ఎంతమేర తమకు అనుకూలంగా మలచుకుంటుందో సమీప భవిష్యత్తులో తేలిపోతుంది. ●

# భారీబడ్జెట్‌తో ప్రమోషన్లకు ప్లాన్

ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వం లో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న పుష్ప2 మూవీ షూటింగ్ ప్రస్తుతం కొనసాగుతోంది. బన్నీ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ టీజర్ రిలీజ్ చేసి మూవీపై అంచనాలను పెంచేశారు.. పుష్ప బ్లాక్‌బస్టర్ హిట్ కావటంతో దేశ వ్యాప్తంగా సెన్సేషన్ క్రియేషన్ చేసింది.. ఈ నేపథ్యంలో పుష్ప 2 అంతకు మంచి అనేలా సుకుమార్ ఈ



చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నా రు. ఈ చిత్రంతో ఏకంగా వెయ్యి కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టాలని టార్గెట్ పెట్టు కున్నారు. కాగా బన్నీ బర్త్‌డే సందర్భంగా కాళికాదేవి గెటప్‌లో చేతిలో గన్‌పట్టుకుని ఉన్న పోస్టర్ విడుదలైన వైరల్‌గా మారింది.. కాగా పుష్ప 2 ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను నార్త్‌లో అన్ని ప్రముఖ పత్రికల్లో ఫ్రంట్ పేజీలోప్రకటనగా వేయ టం ఇపుడు సంచలనంగా మారింది.. కాగా ఇప్పటి నుంచే ప్రమోషన్ కోసం గట్టిగా ఖర్చుచేయ టానికి డిసైడ్ అయినట్టుగా ఇండస్ట్రీలో టాక్‌గా ఉంది.

# కుటుంబంతో గడపటం చాలా ముఖ్యం

అల్లరి నరేష్, విజయ్ కనకమేడల రెండోసారి మరో ఆసక్తికరమైన ప్రాజెక్టు ఉగ్రం కోసం జతకట్టారు. టీజర్‌లో ఉగ్రం ఇంటెన్స్‌తో పాటు యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఉండనుందని ప్రజెంట్ చేయగా, ఫ్యామిలీ ఆడియెన్స్‌ను కూడ సినిమా ఆకట్టుకునేలా ఉంటుందని పాటల ద్వారా తెలుస్తోంది.. మొదట పాట దేవేరి బ్లాక్‌బస్టర్ కాగా, ఉగ్రం సెకండ్ సింగిల్ ఇపుడు విడుదలైంది..



అల్బేలా అల్బేలా పాటను నాచురల్‌స్టార్ నాని లాంచ్ చేశారు. శ్రీచరణ్ పాకాల మంచి బీట్స్‌తో ప్రజెంట్ సాంగ్‌ను అందించారు. కుటుంబంతో గడపటం ఎంత ముఖ్యమో ఈ పాట చెబుతుంది.. పోలీసు పాత్రలో నటించిన అల్లరి నరేష్ తన భార్య మిర్నా, కూతురితో హాయిగా గడపటానికి పని నుంచి బ్రేక్ తీసుకున్నారు... ఈ విషయాన్ని భాస్కరభట్ల పాట ద్వారా తెలిపారు. రేవంత్, శ్రావణభార్గవి బ్యూటిఫుల్‌గా ఆలపించారు. విజువల్స్ మరింత ఆహ్లాదకరంగా ఉన్నాయి.. మనం కూడ విశ్రాంతి తీసుకుని కుటుంబంతో గడిపిన అనుభూతిని పొందేలా ఉంది.. ఇది మరో చార్ట్‌బస్టర్ కానుంది. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఉగ్రం నుంచి షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి , హరీష్ పెద్ది గ్రాండ్‌గా నిర్మించారు. తూమ్ వెంకట్ కథ అందించారు. వేసవి కానుకగా ఈచిత్రం మే 5న విడుదల కానుంది.

# మానస్, విష్ణుప్రియల ఫోక్ సాంగ్

జ్యోతి కున్నూరు నిర్మాతగా బీమ్స్ సిసిరీలియో సంగీత సారథ్యంలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ శిష్యురాలు శ్రష్టి వర్మ నృత్య దర్శకత్వంలో మానస్, విష్ణుప్రియ నర్తించిన 'గంగులు' ఫోక్‌సాంగ్‌ను నివ్రితి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా గ్రాండ్‌గా విడుదల చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ పద్మిని నాగులపల్లి, ప్రముఖ యాంకర్, హీరోయిన్ నిర్మాత జయంతి తదితరులు పాల్గొన్నారు.. తెలుగుదనం ఉట్టిప



డేలా స్వచ్ఛమైన తెలుగు పదాలతో తరుణ్ సైదులు రాసిన లిరిక్స్‌కు స్వరాజ్ కీర్తన్.. అంతే విన సొంపుగా చాలాబాగా పాడారు.. ఈ పాటకు బీమ్స్ సిసిరిలియో అద్భుతమైన మ్యూజిక్ ఇవ్వగా, పాటకు తగ్గట్టే సాయి శ్రీరామ్ చాలా చక్కటి విజువల్స్ ఇచ్చారు.. శ్రష్టి వర్మ కొరియోగ్రఫీలో వచిచన ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది.. జానీమాస్టర్ మాట్లాడుతూ, బుల్లితెరపై ఈ సాంగ్ వస్తే చానల్ మార్చకుండా ఫ్యామిలీ అందరూ ఎంజాయ్ చేసేలా ఈ పాటు చాటా బాగుందన్నారు.. యాంకర్, హీరోయిన్, నిర్మాత జయంతి, నివృతి వైబ్స్ మనోహర్, సంగీత దర్శకుడు బీమ్స్, పద్మిని నాగుపల్లి, హీరో మానస్, నటి విష్ణుప్రియ, లిరిక్ రైటర్ తరుణ్ సైదులు తదితరులు మాట్లాడారు.




# 'ఇండియన్ 2' కీలక షెడ్యూల్



'లోకనాయకుడు' కమల్‌హాసన్ హీరోగా తాజాగా ప్రముఖ దర్శకుడు శంకర్‌తో సెన్సేషనల్ సీక్వెల్ చిత్రం 'ఇండియన్ 2' చేస్తున్న సంగతి విదితమే.. దీనిపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ ఈసినిమాను ఒకో షెడ్యూల్‌ను ఒకో రేంజ్‌లో తెరకెక్కిస్తు న్నారు.. రీసెంట్‌గా కొద్దిరోజులక్రితం తైవాన్ లో ఓ సాలిడ్ యాక్షన్ షెడ్యూల్‌ను స్టార్ట్ చేసిన శంకర్ ఇపుడు లేటెస్ట్‌గా అప్‌డేట్ ఇస్తూ దీన్ని కంప్లీట్ చేసినట్టు మరోపోస్టర్‌తో కన్ఫర్మ్ చేశారు.. ఈ పోస్ట్ ఇపుడు శంకర్ నుంచి వైరల్‌గా మారింది..

# 'బ్రహ్మాస్త్ర' సీక్వెల్స్ రిలీజ్‌కు టైం ఫిక్స్

బాలీవుడ్ సినిమా వద్ద భారీ అంచనాలతో వచ్చిన పాన్‌ఇండియా మూవీ 'బ్రహ్మాస్త్ర'.. రణ్‌బీర్ కపూర్, ఆలీయా భట్ జంటగా నటించారు. ఈచిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిం చారు.. పుణాల ఆధారంగా ఈ ఫ్రాంచైజ్‌ని 3 భాగాలుగా ప్లాన్‌చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా పార్ట్1 విడుదలైన భారీ గ్రాస్‌ను అందుకుంది. ఇపుడు పార్ట్2 నుకూడ అనౌన్స్ చేశారు. ఈసినిమా సహా మూడో భాగంపై కూడ తాజా క్లారిటీ ఇచ్చింది. ఈ రెండు




సినిమాలు వరుసగా వచ్చే 2026, 2027 ఏడాదిల్లో డిసెంబర్ కల్లా రిలీజ్ చేస్తున్నట్టు బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. అంతేకాదు ఈ రెండు సినిమాలు ఏకకాలంలో షూటింగ్ కంప్లీట్ చేయ నుండగా, ఏడాది వ్యవధిలో వాటిని రిలీజ్ చేస్తున్నట్టుగా ఆయాన్ నుంచి అప్‌డేట్ వచ్చింది

# 'సూర్య 42'కి ఓటిటి పార్టనర్ లాక్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దిశా పటానీ హీరోయిన్‌గా దర్శకుడు శివ తెర కెక్కిస్తున్న భారీ పాన్‌ఇండియా సినిమా కోసం తెలిసిందే.. మరి సూర్య కెరీర్‌లో 42వ సిని మాగా దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఈసినిమా సూర్య కెరీర్‌లో భారీ బడ్జెట్ సినిమా తెర కెక్కుతోంది.. ఆల్‌రెడీ పాన్ ఇండియా స్థాయి లో క్రేజీ హైప్‌లో ఉన్న ఈసినిమా అయితే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటూ ఉండగా, ఇపుడు ఆ సినిమాకు ఓటిటి డీల్ అయితే కంప్లీట్ అయినట్టు తెలిసింది.. మరి ఈసినిమా స్ట్రీమింగ్ హక్కులు అయితే ప్రముఖ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో అయితే భారీ మొత్తంలో చెల్లించి సొంతం చేసుకున్నట్టుగా తెలుస్తోంది.. అంతేకా కుండా ఈ డీల్ కోలీవుడ్ సినిమా దగ్గర రెండో అతి పెద్ద డీల్ అన్నట్టుగా కూడ టాక్. దీనిపై ఫిగర్ ఎంతో బయటకు రావాల్సి ఉంది. ఇక ఈ భారీ సినిమాకు అయితే దేవిశ్రీ ప్రసాద్, సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్, గ్రీన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహిస్తున్నారు.

# అదిరేటి స్థాయిలో బర్త్‌డే ట్రీట్



చియాన్ విక్రమ్ ఇటీవల కోబ్రా, పొన్నియిన్ సెల్వన్ సినిమాలతో ప్రేక్షకులను కలిశారు. కోబ్రా విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది.. డిఫరెంట్ స్క్రీన్‌ప్లేతో రకరకాల గెటప్స్‌తో విక్రమ్ ఈ సినిమా లో అలరించారు.. ఇక పొన్ని యిన్ సెల్వన్ తమిళంలో మంచి విజయం అందుకుంది. గతంలో విక్రమ్ 61వ సినిమా గా పారంజిత్ దర్శక త్వంలో సినిమా ప్రకటించిన సంగతి విదితమే. గత ఏడాది దీపావళికి ఈ సినిమా టైటిల్ ప్రకటిం చారు. ఈసినిమాకు 'తంగలాన్' అనే పేరు ఖరారుచేశారు. అయితే నుంచి ఇపుడు మరో అప్‌డేట్ వచ్చింది..ఈనెల 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా నుంచి ఓ ఆసక్తిక రమైన అప్‌డేట్ రాబోతున్నట్టు ప్రకటించారు. ఈమేరకు విక్రమ్ ఫొటోను రివీల్ చేశారు. ఇందులో విక్రమ్ ఫుల్ గడ్డంతో, సూర్యుని కాంతిలో నిలబడి ఉన్నట్టు తెలుస్తోంది. చేతిలో కత్తి, పవర్‌ఫుల్ రోల్ అన్నట్టు తెలుస్తోంది.. ఈచిత్రంలో ఆయన పల్లెటూరి వ్యక్తిగా కన్పించనున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వాస్తవ సంఘటనల ఆధారంగా పీరియాడిక్ నేపథ్యంలో ఈసినిమా రూపొందుతోంది. ఇందులో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# రవిబాబు, పూర్ణ 'అసలు' ట్రైలర్

వెర్సటైల్ యాక్టర్, దర్శకుడు రవిబాబు థ్రిల్లర్స్‌ను రూపొందించటంలో దిట్ట.. ఇపుడు ఆయన నుంచి మరో ఎక్సయిటింగ్ మిస్టరీ థ్రిల్లర్ రాబోతోది. ఈటివి విన్ సమర్పణలో ఫ్లయింగ్ ఫ్రాగ్స్ ప్రొడక్షన్ బ్యానర్‌పై రవిబాబు కీలకపాత్రలో నటిస్తూ నిర్మించిన సీట్ ఎడ్జ్ మిస్టరీ థ్రిల్లర్ 'అసలు'.. పూర్ణ మరో ప్రధానపాత్రలో నటిస్తోంది. ఈచిత్రానికి ఉదయ్, సురేష్ దర్శకత్వం



వహించారు. రవిబాబు స్వయంగా కథ అందించారు. తాజాగా అసలు చిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మిస్టరీ, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆద్యంతం క్యూరియాసిటీని పెంచింది.. ప్రొఫెసర్ చక్రవర్తిని ఎవరో దారుణంగా హత్య చేయటం, ఆ మర్డర్ మిస్టరీని ఛేధించ టానికి పవర్‌ఫుల్ కాప్‌గా రవిబాబు రంగంలోకి దిగటం, ఈ కేసులో నలుగురు అనుమానితులు, నాలుగు రహస్యాలు, ఒక ఆశ్చర్యకరమైన నిజం, చివరికి హంతకుడు ఎవరు? ఇలా ఆసక్తికరమైన ప్రశ్నలు రేకెత్తిస్తూ ట్రైలర్ గ్రిప్పింగా సాగింది.. స్టార్ మైండెడ్ కాప్‌గా రవిబాబు ఇంటెన్స్‌లుక్‌లో కన్పించారు. పూర్ణతోపాటు మిగతా పాత్రలన్నీ ఈమిస్టరీ థ్రిల్లర్‌లో కీలకంగా ఉండబోతున్నాయని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది.. ఉదయ్, సురేష్ టేకింగ్ ఎక్స్‌టార్డినరీగా ఉంది. రాజేష్ సంగీతం అందించారు.

# భర్త రాకకోసం పడే విరహ వేదన

భర్త రాకకోసం భార్య పడే విరహ వేదన నేపథ్యంలో సింగిల్ క్యారెక్టర్‌తోరూపొందించిన చిత్రం రారా పెనిమిటి.. శ్రీ విజయానంద్ పిక్చర్స్ బ్యానర్‌లో రూపొందిన ఈచిత్రంలో సింగిల్ క్యారెరక్టర్‌లో నందిత శ్వేత నటించింది.. సత్య వెంకట గెద్దాడ దర్శకత్వం వహించారు. శ్రీమతి ప్రమీల గెద్దాడ నిర్మాత... మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించారు. ఈచిత్రం త్వరలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. సంగీత దర్శకుడు మణిశర్మ మాట్లాడుతూ, దర్శకుడు ఒక మంచి కథతో వచ్చి కలిశారని, మంచి పాటలు చేసే అవకాశం కల్పిం చిన దర్శకుడుకు థాంక్స్ అన్నారు. నేను ఇంతవరకు చేసిన కంపోజిషన్‌లో నాకు ఇష్టమైన పాటలు ఇందులో ఉన్నాయన్నారు. నీటికంఠ చక్కటి సాహిత్యం అందించారిన అన్నారు. నందిత అద్భుతంగా నటించిందన్నారు. హీరోయిన్ నందిత శ్వేత మాట్లాడుతూ, డైరెక్టర్ చెప్పిన కథ, సింగిల్ క్యారెక్టర్ అనగానే.. ఈ పాత్ర చేయగలనా? అన్పించిందన్నారు. ముందు భయ పడ్డానని తెలిపారు. సాహసమే అయినా ఓకే చెప్పానని అన్నారు. ఇలాంటి క్యారెక్టర్ చేసే అవకాశం వస్తుందని ఎపుడూ అనుకోలేదన్నారు. నిజంగా ఈసినిమా తీయటం నా అదృష్టం అన్నారు. డైరెక్టర్‌గారు చెప్పింది చేసుకుంటూ వెళ్లానని, ఫస్ట్‌కాపీ చూసి హ్యాపీగా ఫీలయ్యానని అన్నారు. కొత్తగా పెళ్లైన అమ్మాయి తన భర్త రాకకోసం పడే విరహ వేదనే ఈచిత్రమని అన్ని ఎమోషన్స్ ఈ పాత్రలో ఉంటాయన్నారు. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పెద్ద సక్సెస్ చేస్తారని నమ్మకంతో ఉన్నానన్నారు. కార్య క్రమంలో సీనియర్ జర్నలిస్టు ప్రభు,



నటుడు రాంకీ, పాటల రచయిత డాక్టర్ డి.నీలకంఠ రావు, సింగర్ హారిణి ఇవటూరి, దర్శకుడు సత్య వెంకట గెద్దాడ తదితరులు మాట్లాడారు. త్వరలో ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

## ఫేక్ న్యూస్ కట్టడికి నిబంధనల సవరణకు యత్నం



కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** తప్పుడు వార్తలను కట్టడి చేయడానికి కేంద్ర ప్రభుత్వంప్రయత్నిస్తోందని కేంద్ర న్యాయశాఖమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఫేక్ న్యూస్ను గుర్తించేలా ప్రస్తుతమున్న నిబంధనలను సవరించేందుకు సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. నిబంధనలను అమలు చేయడానికి ముందు అనేక వర్గాలు జరగాల్సి ఉన్నాయన్నారు. జమ్మూ కాశ్మీర్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రిజిజు..తప్పుడు వార్తల కట్టడికి కేంద్రం పని చేస్తోందన్నారు. నకిలీ లేదా తప్పుడు వార్తలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని నిర్మూలించాలంటే సుదీర్ఘ ప్రక్రియ అవసరం. ప్రస్తుతం ఆ పనిమీదే ఉన్నామని రిజిజు తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనల సవరణకు సంబంధించి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. దాని ప్రకారం నకిలీ లేదా తప్పుదోవ పట్టించే ఆన్లైన్ కంటెంట్ను గుర్తించేందుకు ఫ్యాక్ట్ చెక్ యూనిట్ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికుంటుంది. ఆ యూనిట్ ద్వారా ఫేక్ న్యూస్గా తేలిన వార్తలను ఆయా సోషల్ మీడియా సంస్థలు తొలగించాలి. లేదంటే వాటిపై చర్యలు తీసుకుంటారు. ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాల మధ్య ఐక్యత అవస రమని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పిలుపు నివ్వడంపై రిజిజు స్పందించారు. తమ ప్రభుత్వం బలంగా ఉన్నదనే విషయాన్ని ఆయన ప్రకటన రుజువు చేస్తోందని రిజిజు అన్నారు. జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ప్రశ్నించగా నిర్ణీత సమయంలో ఎన్నికలు జరుగుతాయన్నారు.

## సిఆర్పిఎఫ్ పరీక్షను ప్రాంతీయ భాషల్లో నిర్వహించాలి

### అమిత్షాకు తమిళనాడు సిఎం స్టాలిన్ లేఖ



**చెన్నై, ఏప్రిల్ 9:** సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సిఆర్పిఎఫ్) ఉద్యోగ నియామకపరీక్ష కేవలం ఇంగ్లీష్, హిందీలో నిర్వహించడంపై తమిళ నాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ తీవ్ర అభ్యం తరం వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో రాసే అవకా శం లేకపోవడం వివక్షాపూరితమని విమర్శించారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ కేంద్ర హోంమంత్రి అమిత్షాకు లేఖ రాశారు. ఉద్యోగ నోటిఫికేషన్ ప్రకారం అభ్య ర్థులు కేవలం ఇంగ్లీష్, హిందీల్లోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది. దాంతో, మా రాష్ట్రానికి చెందిన అభ్యర్థులకు మాతృభాషలో పరీక్ష రాసే అవకాశం లేకుండా పోతోంది. ఇది ఏకపక్షంగా ఉం డటమే కాకుండా వివక్ష చూపించడమే అని అమిత్షాకు రాసిన లేఖలో స్టాలిన్ పేర్కొన్నారు. ఈ రకమైన పరీక్షల నిర్వహణతో అభ్యర్థులు ప్రభుత్వఉద్యోగాలకు దూరం అవుతారని, ఇది ఔత్సాహికుల రాజ్యాంగ హక్కుకు వ్యతిరేకమని స్టాలిన్ తన లేఖలో పేర్కొన్నారు. ఈ విషయంలో తక్షణమే జోక్యం చేసుకోవాలని, తమిళంతోపాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ ఈ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ పరిధిలోని సిఆర్పిఎఫ్ ఉద్యోగాల భర్తీకి ఇటీవల నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలో మొత్తం 9212 కానిస్టేబుల్(టెక్నికల్, ట్రేడ్స్ మ్యాన్) ఖాళీలున్నాయి. పదోతరగతి, ఐటిఐ ఉత్తీర్ణులైన పురుష, మహిళాఅభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చును. ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 25. ఎంపికైన అభ్యర్థులు దేశం లో ఎక్కడైనా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది.



## అయోధ్య రామాలయాన్ని సందర్శించిన మహారాష్ట్ర సిఎం ఏక్నాథ్షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**అయోధ్య, ఏప్రిల్9:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్నాథ్షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్లు ఉత్తర్ప్రదేశ్లోని అయోధ్య రామాలయాన్ని సందర్శించారు. ఆదివారం వారు రామ్లల్లా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, వందలాదిమంది శివసే నకార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న శివసేన వ్యవస్థాప కుడు బాల్థాక్రే కలను ప్రధాని మోడీ పూర్తి చేస్తున్నారన్నారు. అనంతరం సరయునది వద్ద మహా హారతిలో పాల్గొన్నారు. మహారాష్ట్ర తరఫున మందిరానికి టేకును విరాళంగా ఇవ్వ నున్నారు. ఏక్నాథ్షిండే అయోధ్యను గతంలోనూ సందర్శించారు. 2020 మార్చిలో మరోసారి అక్కడికి వెళ్లారు. గతేడాది జూన్లో కూడా షిండే అయోధ్యను సందర్శించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5356, మృతులు 10

### దేశంలో బాధితులు 4,47,56,616

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్9:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 5356 కేసులు నమోదయ్యాయి.మృతి 10 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,56,616కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,92,837మంది కోలుకోగా 32,814 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనాకారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30, 965కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,49,141కి చేరగా,79,96,323 మంది వరకు కోలుకున్నారు.1,48,458మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68, 48,060కి చేరింది.అందులో 67,64,839మంది కోలుకు న్నారు.71,647మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజి టీవ్ కేసుల సంఖ్య 40,79,579కి చేరింది. అందులో 40,37,506 మంది కోలుకున్నారు.40,330మంది మరణిం చారు.తమిళనాడులో కరోనాబాధితుల సంఖ్య 35,98,649కి చేరింది.అందులో 35,58,896 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# రాజస్థాన్లో మరోసారి గెహ్లాట్ వర్సెస్ పైలట్

### అవినీతిపై ఆందోళనకు పైలట్ ప్రకటన ఎన్నికలకు ముందే రాజస్థాన్లో మళ్లీ అంతర్యుద్ధం



**జైపూర్, ఏప్రిల్ 9:** ఎన్నికలు సమీపిస్తున్న రాజస్థాన్లో మరోసారి అధికార పార్టీలో కాంగ్రెస్ లుకలుకలు పెరిగిపోయాయి. అసమ్మతినేతగా ముద్రపడిన సచిన్ పైలట్ తన ప్రత్యర్థి ముఖ్యమంత్రి అశోక్గెహ్లోత్పై బహిరంగంగానే విమర్శల దాడిని ప్రారంభించారు. రాష్ట్రంలో జరిగిన అవినీతిపై తాను ఒకరోజు నిరసన దీక్ష నిర్వహిస్తానని మంగళవారం ఈ దీక్షకు ఉపక్ర మిస్తున్నట్లు ప్రకటించారు. 45యేళ్ల సచిన్పైలట్ గెహ్లోత్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపిం చాలని, ప్రత్యేకించి గతంలో వసుంధరరాజే బిజెపి ప్రభుత్వంలో వెల్లువెత్తిన అవినీతిపై దర్యాప్తునకు ఆదేశించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని ప్రజల్లో నమ్మకం పెంచాలని, 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ఎక్సైజ్ మాఫియా, అక్రమమైనింగ్, భూఆక్రమణలు, లలిత్మోడీ అఫిడవిట్కేసుల్లో విచారణకు ఆదేశించకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదన్నారు. ఎన్నికలకు కేవ లం ఏడునెలలు మాత్రమే ఉన్న తరుణంలో ప్రత్య ర్థులు గత ప్రభుత్వంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కుమ్మక్కయిందన్న విషప్రచారంచేసే అవకాశం కూడా ఉందని అందువల్లనే వెనువెంటనే చర్యలు ప్రారం భించాలని తద్వారా కాంగ్రెస్ కార్యకర్తల్లో నైతికస్థైర్యం నింపినట్లవుతుందని మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించినట్లవుతుందని పైలట్ పేర్కొన్నారు. గతంలో అశోక్గెహ్లోత్ వసుంధర రాజేను అవినీతిపై విమర్శిస్తూ, ఆమె చేసిన పరి పాలన వైఫల్యాలపై చేసిన విడియోలను కూడా ప్రద ర్శించారు. ఎందుకు ఈ విషయంలో విచారణకు ఆదే శించలేదని ఆయన పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద గత బిజెపి ప్రభుత్వంలో అవినీతి భారీ ఎత్తున కొనసాగిందనడానికి ఆధారాలున్నా ఎందుకు మౌ నంగా ఉందని ఆయన ప్రశ్నించారు. ఈ వాగ్దానా లను అమలుచేయకుండా ఎన్నికల్లోకి వెళ్లలేమని, మన వద్ద సాక్ష్యాలున్నాయని, అందుకు అనుగుణంగా ముందుకువెళ్లాలని విచారణ జరిపించాలని, ఎన్నిక లకు వెళుతున్న మనం ఎన్నికల నియమావళి విడు దల కాకముందే విచారణకు ఆదేశించి ప్రజలకు జవా బుదారీగా ఉండాలని పైలట్ పేర్కొన్నారు. రాజస్థాన్ పార్టీ వ్యవహారాలపై పార్టీ నాయకత్వానికి ఎన్నో సూచనలు ఇచ్చానని, వాటిలో ఒకటి అవినీతిపై విచా రణకు ఆదేశించడమేనని, ఇపుడు మన ప్రభుత్వం అని అందుకు అనుగుణంగా వ్యవహరించాలని, దీని వల్లప్రజలకు మనపై నమ్మకంపెరుగుతుందని కూడా చెప్పానన్నారు. పైలట్ గెహ్లోత్లమధ్య సుదీర్ఘకా లంగా నడుస్తున్న అంతర్గత కుమ్ములాటలకు పరా కాష్టగా ఇపుడు పైలట్ దీక్షా నిరసనలు నిలుసు న్నాయి. 2018 ఎన్నికల తర్వాత పైలట్కు కాంగ్రెస్ హైకమాండ్ ముఖ్యమంత్రి పదవిని చెరి సమం కేటా యిస్తామని హామీ ఇచ్చింది. మొదటి అర్థభాగం గెహ్లోత్కు ఇచ్చిన తర్వాత మిగిలిన సంవత్సరం పైల ట్కు ఇవ్వకపోవడంతోనే అంతర్యుద్ధం మొదల యింది. రెండేళ్ల తర్వాత 2020లో పైలట్ డిప్యూటీ సిఎం పదవి నుంచి ముఖ్యమంత్రిగా పదోన్నతి ఇవ్వా లని పట్టుబట్టారు. ఢిల్లీకి సమీపంలోని ఒక రిసార్టు లో 20 మంది ఎమ్మెల్యేలతో శిబిరం కూడా నిర్వ హించారు. గెహ్లోత్ నుంచి సిఎం పదవి తనకు ఇవ్వని పక్షంలో తాను పార్టీనిసైతం ఉల్లంఘిస్తానని హైకమాండ్కు హెచ్చరికలు జారీచేసారు. అయితే పైలట్ తిరుగుబాటు విఫలం కావడంతో ఆయన్ను డిప్యూటీ సిఎంగాను రాజస్థాన్ పిసిసి అధ్యక్షుడిగా కూడా హైకమాండ్ తొలగించింది. గత యేడాది మరోసారి ఇదే అస్త్రం తెరపైకి రాగా గెహ్లోత్ ఈసారి తన పట్టును నిరూపించుకుని పైలట్కు ఇచ్చే ప్రశ్నే లేదని స్పష్టంచేసారు. అయితే తాను కాంగ్రెస్ అధ్య క్షుడుగాను, ముఖ్యమంత్రిగా రెండూ కొనసాగుతా నని చెప్పడంతో కేవలం ఎఐసిసికి మాత్రం ఉండ లేనని చెప్పడంతో సోనియా వెనక్కు తగ్గారు.

# దేశంలో పెరిగిన పులులు

**మైసూరు, ఏప్రిల్ 9:** భారత్లో పులుల సంఖ్య గడచిన నాలుగేళ్లలో 200 పెరిగాయి. మొత్తంగా గత ఏడాది చివరినాటికి 3167 ఉన్నట్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. ప్రధాని వెల్లడించిన గణాంకాలప్రకారం 2006లో చిరుతలు 1411 మాత్రమే ఉన్నాయి. 2010లో ఆ సంఖ్య 1706కి పెరిగింది. ఆ తర్వాత 2014 లో 2226, తర్వాత 2018లో 2967, ఆపై 2022లో 3167కి పెరిగినట్లు తెలిపారు. ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రారంభ సదస్సులో ప్రధాని ఈ గణాంకాలను విడుదలచేసారు. ఈసందర్భంగా అమృత్కాల్కా టైగర్ విజన్ బుక్లెట్ ఆవిష్కరించారు. రానున్న 25 ఏళ్లలో పులుల సంరక్షణకు తీసుకునే చర్యలు, ప్రణాళికలను వీటిలో వివరించారు. వన్యప్రాణుల సంరక్షణ అనేది ఇపుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాధాన్యతల్లో ఒకటి అని ఇంటర్నేషనల్ బిగ్క్యాట్ అలయన్స్ ఇందుకు మరింత సహకారం ఇస్తున్నదన్నారు. పెద్దపులల సంరక్షణకు ఈ అలయన్స్ మరింత కృషిచేస్తున్నదన్నారు. దశాబ్దకాలంక్రితంవరకూ చిరుతపులులు అంటే ఎంతో ఆసక్తిగా ఉండేదని, వీటిని ఇపుడు నమీబియా, దక్షిణాఫ్రికాలనుంచి భారత్కు తీసుకువచ్చినట్లు తెలిపారు. భారత్లో వన్యప్రాణుల సంరక్షణ అనేది మన సంస్కృతిలో భాగమని పర్యావరణం, ఆర్థికవ్యవస్థలమధ్య సమస్యలు లేకుండా సమన్వయం జరుగుతున్నదన్నారు. 2019లో ప్రధానిమోడీ అం తర్జాతీయంగా ప్రపంచ నాయకులకు పిలుపునిస్తూ ఆసియాలో వన్యప్రాణులను చం పడం, వాటిపై వ్యాపారాలు చేయడాన్ని అరికట్టాలని పిలుపు నిచ్చారు. ఇందుకోసమే భారత్ ఐబిసిఎను ప్రారంభించింది. ప్రపంచంలోని ఐదు పెద్ద పిల్లులు అంటే పెద్ద పులులు పులి, సింహం, చిరుత, మంచుచిరుత, పూమా, జాగ్వార్, చీతాలు వంటి వాటిని సంరక్షించడానికి ఈ అలయన్స్ కృషిచేస్తోంది. 1973లో ప్రాజెక్టు టైగర్ను భారత్ప్రారంభించింది. పులుల సంరోణకోసం ఈ కార్యాచరణ అమలుకు వచ్చింది. 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వుల్లో ఈ ప్రాజెక్టు టైగర్ కొనసాగుతోంది. 75వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 53 టైగర్ రిజర్వులు కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగానే ప్రధానమంత్రి బండిపూర్ టైగర్రిజర్వులో కొంతసేపు గడిపారు. జీపుసఫారీలో వన్యప్రాణుల జీవనశైలిని, జీవన వైవిధ్యం, ప్రకృతి సౌం దర్యాలను ఆస్వాదించారు.

**ప్రస్తుతం 3167 ఉన్నట్లు ప్రధాని మోడీ వెల్లడి**

**ప్రాజెక్టు టైగర్ 50వ వార్షికోత్సవంలో ప్రధాని**



# తమిళనాట చౌకడిపోల్లో ఇకపై ఇ-సేవలు

**చెన్నై, ఏప్రిల్ 9:** రాష్ట్రంలోని రేషన్షాపులు ఇపుడు ఇసేవలకు వన్స్టాప్ సొల్యూషన్గా మారబో తున్నాయి. అధికారులు గ్రామీణ,పట్టణ, నగరప్రాం తా ల్లోని ప్రజాపంపిణీ వ్యవస్థ చౌకడిపోల్లో డిజిటల్ మాధ్యమాల ద్వారా ఇసేవలను అందించేందుకు ప్రణాళికలు రూపకల్పనచేస్తున్నారు. త్వరలోనే ఈ షాపులు పాస్పోర్టుల దరఖాస్తులు సమర్పించడం, యుఇటిలిటీ బిల్లుల చెల్లింపులు, ఆధార్ డేటాలో మార్పులు, సవరణలు వంటివికూడా చేపట్టే విధంగా మారుస్తున్నారు. ప్రాథమికంగా గ్రామీణప్రాంతాల్లోని రేషన్డిపోలపై ఫోకస్పెడుతున్నారు. మాతృకగా సహకార శాఖ, పౌరసరఫరాలశాఖలు వ్యవహరి స్తాయి. అయితే వీటికోసం భూమి సేకరణ కొంత సమస్యగా మారుతోంది. చౌకబియ్యం ఇతర నిత్యా వసర వస్తువులతోపాటు ఇతరత్రా ఈసేవలను అం దించేందుకు విశాలప్రాంగణం అవసరం అవుతుంది. పైలట్ప్రాతిపదికన కాంచీపురం, తిరువల్లూరుజిల్లాల్లో ఈవీటిని ప్రారంభించారు. రానున్న ఆరునెలల్లో మొత్తం రాష్ట్రం వీటిని అమలుచేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ఇండియా పోస్ట్పేమెంట్స్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పిసిఐ) ఇతర ప్రైవేటు సేవల కల్పనదారులను కూడా ప్రభుత్వ శాఖలు సంప్రదిస్తున్నాయి. పోస్టల్వ్యవస్థతో సమిష్టికృషితో ముందుకువెళ్లే సాధ్యాసాధ్యాలనుపరిశీలిస్తోంది. పోస్టల్శాఖ వార్షిక నివేదికనుపరిశీలిస్తే తమిళనాడులో 11,867 పోస్టాఫీసులు ఉన్నాయి. వాటిలో 10,259 గ్రామీణప్రాంతాల్లోనే ఉన్నాయి. వీటితోపాటు సుమారు 26వేలకుపైగా రేషన్షాపులు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి. మొత్తం గ్రామాలు 12,525 వరకూ ఉన్నాయి. ఈరెండింటి సమిష్టికృషితో అన్ని గ్రామాలను కవర్చేయడం కష్టమేమీ కాదని అధికారులు భావిస్తున్నారు. వీటితోపాటే కామన్ సర్వీస్ సెంటర్లను కూడా రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపాదిస్తోంది. దీనివల్ల చెల్లింపులకు సులువ వుతుంది. తదుపరి దశలో ఎవరికివారు వ్యక్తిగతంగా వెబ్సైట్లు లేదా పోర్టళ్లు ఏర్పాటు చేసుకుని చెల్లింపులు స్వీకరించే ప్రతిపాదనలు ఈశాఖలు



చేపడతాయి. ఆ తర్వాత కామన్లేదా ఏకీకృత పోర్టల్ ను ఏర్పాటుచేసి మరిన్ని లావాదేవీలు జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తారు. సహకార సంస్థలు ఇప్పటికే రాష్ట్రంలో 4480 కామన్సర్వీస్ సెంటర్లను నిర్వహి స్తున్నాయి.

గత ఏడాది 48.15 లక్షల లావాదేవీలు జరిగాయి. 15.9 కోట్ల రాబడులు కూడా వచ్చాయని అధికారులు చెపుతున్నారు. ఎక్కడ అవసరం ఉందో అక్కడ ఈ ఎఫ్పిషాపులు ఈసేవలు అందిస్తాయని జాప్యం నివారణకోసం తక్షణసేవలుప్రజలకు చేరువ చేసేందుకు ఈ విధానం అమలుచేయాలని చూస్తు న్నట్లు చెప్పారు. ప్రస్తుతం సహకార శాఖపరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగాలకు కేంద్రం ఎలాంటి రుణపరపతి నిధులు ఇవ్వకపోయినా నాబార్డు వీటికి నాలుగుశాతం వడ్డీపై రుణాలను ఇస్తోంది. వ్యవసాయాధారిత ప్రాజెక్టులకు వడ్డీరాయితీ మూడుశాతంగా కూడా ఉంది. అయితే ప్రస్తుతం ఉన్న కామన్సర్వీస్ సెంటర్లు ఈపరిధి లోనికి రావు. అదేవిధంగా సహకారశాఖ కూడా 40 వరకూ జిల్లా వినియోగ సహకార హోల్సేల్ స్టోర్సు ఏర్పాటుకు నిర్ణయించింది. గత ఏడాది ఈస్టోర్లు 1200 కోట్ల టర్నోవర్ను సాధించాయి. రానురాను 1800 కోట్లనుంచి రెండువేల కోట్లవరకూ టర్నోవర్ సాధించే అవకాశం ఉన్నందున సహకారశాఖ పరిధిలో ఇపుడు ఈ స్టోర్లను కూడా వృద్ధి చేయాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది.

# ప్రపంచదేశాల్లో 68.49 కోట్లకు చేరిన వైరస్ కేసులు

### 68.37 లక్షలకు పెరిగిన కరోనా మరణాలు



**జెనీవా, ఏప్రిల్ 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగు తున్నాయి.కొత్తకేసుల నమోదు చిన్నదేశాల్లోనే ఎక్కువ ఉంటున్నట్లు సమాచారం. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.49 కోట్లమందికిపైగా కరోనా బాధి తులుంటే వారిలో 68.37 లక్షలమందిచనిపోయారు. మరో 39,704 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.77 కోట్లవరకూ ఉంటే మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం24.81 కోట్లమందికి కరోనాసోకి 20.32 లక్షలమంది చనిపో యారు. మరో 6424 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 24.38 కోట్లకుపైగానమోదుకాగా మరో 22.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్తోపోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.58 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 16.24 లక్షలమందిచనిపోయారు. మరో 6976 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.15 కోట్లవరకూ ఉన్నాయి. మరో 27.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.57 కోట్లమందికికరోనాసోకి 15.42 లక్షలమంది చనిపోయారు. మరో 15,512 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 20.03 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్సమస్యలతో ఇబ్బం దులు పడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్కోల మొత్తం 6.84 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.53 లక్షలమందిచనిపోయారు. మరో 10,171 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లవరకూ ఉంటే మరో 6.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,672 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లవరకూ ఉంటే మరో 4,73,734 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్న ట్లు ఆదేశాలు పేర్కొంటున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో కరోనా కేసులు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26,792 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా క్రియా శీలకేసులు 1,50,279వరకూ ఉన్నట్లు ఆదేశాలు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేది కలు అందించాయి.



## తైవాన్ను చుట్టుముట్టే యుద్ధ విన్యాసాలు

### చైనా సైనిక చర్యలతో ఉద్రిక్తత

**తైపీ,ఏప్రిల్ 9:** తైవాన్ సమీపంలో చైనా సైనిక దళాలు యునైటెడ్ షార్ప్ స్వర్డ్ పేరుతో చేపట్టిన యుద్ధ విన్యాసాలు ఆదివారం కూడా కొనసాగాయి. డజన్లకొద్దీ యుద్ధ విమానాలు, నౌకలను చైనా మోహరించింది. తైవాన్ అధ్యక్షురాలు ఇటీవల అమెరికాలో పర్యటించడం పట్ల చైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే తైవాన్ను చుట్టుముట్టేలా చైనా సైనిక విన్యాసాల్ని ప్రదర్శిస్తోంది. శనివారం ప్రారంభించిన ఈ డ్రిల్స్ సోమవారం కూడా కొనసాగనున్నాయి. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పిఎల్ఎ) తూర్పు కమాండ్ ఈ ఆపరేషన్ను నిర్వహిస్తోంది. ఈ యుద్ధ విన్యాసాల్లో చైనా దళాలు, విమానాలు, నౌకలను తైవాన్ జలాల్లోకి పంపుతోంది. దీనిపై చైనాకు చెందిన సిసిటివిలో వచ్చిన ఓ కథనంలో టాస్క్ఫోర్స్ ఒకదాని తర్వాత మరొకటి గస్తీలు నిర్వహిస్తున్నాయి. దాంతోపాటు తైవాన్ను ముట్టడిస్తున్నాయి. లాంగ్రేంజ్ రాకెట్ ఆర్టిలరీ, నేవల్ డెస్ట్రాయర్, మిస్సైల్ బోట్స్, ఎయిర్ఫోర్స్ ఫైటర్స్, బాంబర్స్, జామర్స్, రిఫ్యూయెలర్స్లాంటి ఆయుధాలను మోహరించార్ను అని పేర్కొంది. సోమవారం జరిగే విన్యాసాల్లో ఫుజియాన్లో లైవ్ ఫైర్ డ్రిల్స్ చేపట్టనున్నారు. తైవాన్కు చెందిన మత్సు ద్వీపానికి ఇవి 80 కిలోమీటర్ల దూరంలో జరగనున్నాయి. తైవాన్ స్వాతంత్ర్యం పేరుతో వేర్పాటు వాదులు చేపట్టే కవ్వింపు చర్యలకు ఓ హెచ్చరిక కోసమే ఈ యుద్ధ విన్యాసాలని పిఎల్ఎ ప్రతినిధి స్పష్టం చేశారు. చైనా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు ఈ ఆపరేషన్ అవసరమని పేర్కొన్నారు. చైనాయుద్ధ విన్యాసాలను తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ యింగ్వెన్ తీవ్రంగా తప్పుపట్టారు. అమెరికాతో కలిసి పని చేస్తామని తేల్చి చెప్పారు. నియంతృత్వ విస్తరణ వాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా సహా భావసారూప్య దేశాలతో కలిసి నడుస్తామన్నారు.

## చాట్ జిపిటి సమాధానాల్లో హేతుబద్ధత తక్కువే

### ఓ పరిశోధనలో వెల్లడి




**లాస్ఏంజెల్స్, ఏప్రిల్9:** కృత్రిమ మేధతో పని చేసే చాట్ జిపిటి బిఇఆర్టి తదితర అప్లికేషన్లు ఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధమైనవి కావని, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంలో పరిమితులున్నాయని ఓ పరిశోధన వెల్లడించింది. ఆమోద యోగ్యమైన అసలైన సమాధానాలను ఇచ్చేలాగే వీటిని రూపొందించినప్పటికీ ఎక్కువ ప్రత్యామ్నాయాలను వాటిముందు ఉంచి ఏ నిర్ణయం తీసుకోవాలని అడిగితే.. అవిఇచ్చే సమాధానాలు అంత హేతుబద్ధంగా ఉండటంలేదని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా ప్రొఫెసర్ మయాంక్ ఆగర్వాల్ జరిపిన అధ్య యనంలో తేలింది. ఆయన పలుప్రశ్నలతో కూడిన సెట్లను వాటిముందు ఉం చారు. ప్రతిప్రశ్నకు అక్కడ ఉన్న ప్రత్యామ్నాయాలలో ఏదో ఒకదాన్ని సమాధా నంగా ఎంచుకోవాలి. ఇలా ఒకే ప్రశ్నను పలుమార్లు అడిగినపుడు కృత్రిమ మేధ అప్లికేషన్లు ప్రతిసారి వేర్వేరు జవాబులు ఇవ్వడాన్ని పరిశోధకులు గుర్తించారు. నువ్వు నాణెం ఎగరేసినపుడు బొమ్మ పడితే డైమండ్ గెలుస్తావు. బొరుసు పడితే నీకారును కోల్పోతావు. దేనిని నువ్వు కోరుకుంటున్నావు? అనే ప్రశ్నకు పలుమార్లు తప్పుడు సమాధానమైన బొరుసునే ఎఐ అప్లికేషన్లు సగంకంటే ఎక్కువసార్లు తమ జవాబుగా చెప్పాయి. దీనినిబట్టి ఈ తరహా అప్లికేషన్లు మరింత హేతుబద్ధతను సంతరించుకునే వరకూ అత్యున్నతస్థాయిలో అదా?ఇదా? అనే ప్రశ్నలకు సమాధా నాల కోసం వీటిని ఆశ్రయించకపోవడమే మంచిదని పరిశోధకులు సూచించారు.




## ఆర్జేడి తేజ్ప్రతాప్కు వారణాసిలో అవమానం

**వారణాసి, ఏప్రిల్ 9:** బీహార్మాజీ ముఖ్యమంత్రి ఆర్జెడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ తనయుడు బీహార్మంత్రి తేజ్ప్రతాప్యాదవ్కు వారణాసిలో ఘోర పరాభవం ఎదురయింది. శుక్రవారం వారణాసికి వచ్చిన తేజ్ప్రతాప్ ఒక హోటల్ లో బసచేసారు. ఆయన బయటకు వెళ్లిన సమయంలో మంత్రి లగేజితోపాటు సెక్యూరిటీ సిబ్బంది బ్యాగులను హోటల్నిర్వాహకులు బయటపడేసారు. రాత్రి హోటల్కు తిరిగి వచ్చిన బీహార్మంత్రి తమ లగేజి రిసెప్షన్వద్ద ఉండటంచూసి షాక్ అయ్యారు. తమకు కేటాయించిన గదిని తాములేనిసమయంలో తెరవడమే కాకుండా వస్తువులను బయటపడేశారని తేజ్ప్రతాప్ యాదవ్ పిఎ పోలీసులకు ఫిర్యాదుచేసారు. పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుప్రారంభించారు. ఎసిపి సంతోష్సింగ్మాట్లాడుతూ సిగ్రాపోలీస్స్టేషన్పరిధిలోని ఒక హోటల్లో బీహార్ మంత్రి తేజ్ప్రతాప్ పేరిట ఏప్రిల్ ఆరు గురువారం రాత్రి ఒక్కరోజుకు మాత్రమే గదిని బుక్చేసారని హోటల్మేనేజ్మెంట్ చెప్పిందని, శుక్రవారం ఆగదిని మరొకిరికికేటాయించడంతో బయటకువెళ్లిన మంత్రికోసం చూసి చివరకు లగేజిని రిసెప్షన్వద్దకు చేర్చినట్లు తెలిపారు లగేజి తేజ్ప్రతాప్ యాదవ్దని వారికి తెలియదన్నారు. మరొక పోలీస్ అధికారి మాట్లాడుతూ బీహార్మంత్రి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు. లగేజి బయటకు తెచ్చినవారిలో హోటల్జనరల్మేనేజర్కూడా ఉన్నట్లు అక్కడ సిసిటివి ఫుటేజి రికార్డయింది. మంత్రి భద్రతకు సంబంధించినది కావడంతో ఎఫ్ఐఆర్నమోదుచేసామని ఆయన అన్నారు. దర్శనం తర్వాత తిరిగొచ్చిన తేజ్ప్రతాప్యాదవ్ ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు.

## గర్భస్రావ మందులపై అమెరికా కోర్టుల్లో భిన్నమైన తీర్పులు

**వాషింగ్టన్,ఏప్రిల్ 9:** అమెరికాలో రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలు మహిళల గర్భస్రావ హక్కుపై వివాదం రాజేస్తున్నాయి. రిపబ్లికన్ పార్టీకి చెందిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో టెక్సాస్ రాష్ట్రం అమరిల్లో జిల్లా జడ్జిగా నియమితుడైన మాథ్యూ జె కాక్స్ మారిక్..గర్భస్రావ మాత్ర మైఫిప్రిస్టోన్ వాడకంపై స్టే విధించారు. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (ఎఫ్డిఎ)కు ఈమే రకు ఉత్తర్వు జారీ చేశారు. తన తీర్పుపై ఫెడరల్ ప్రభుత్వం 7 రోజుల్లోగా అప్పీల్ చేసుకోవచ్చన్నారు. దాంతో,మైఫిప్రిస్టోన్పై నిషేధం వెంటనే అమలులోకి రాదు. మారిక్ నిషేధం విధించిన కొద్దిసేపటికే వాషింగ్టన్ జిల్లా జడ్జి థామస్ ఓ రైస్ భిన్నమైన తీర్పు ఇచ్చారు. మైఫిప్రిస్టోన్ను అందుబాటులో ఉంచాల్సిందే అని తీర్పు చెప్పారు. ఈ జడ్జిని డెమొక్రటిక్ పార్టీకి చెందిన బరాక్ ఒబామా అధ్య క్షుడిగా ఉన్నపుడు నియమించారు. థామస్ ఉత్తర్వులు మైఫిప్రిస్టోన్ కోసం డెమో క్రటిక్ పార్టీ అనుయాయులు దావాలు వేసిన 17 రాష్ట్రాల్లో అమలు కానున్నాయి. అమెరికాలో గర్భస్రావ సౌకర్యాలు, మందుల లభ్యతపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించిన యేడాదికి ఈ పరస్పర విరుద్ధ తీర్పులు రావడం విశేషం. మైఫిప్రిస్టోన్ను 23 యేళ్ల నుంచి అమెరికన్ మహిళలు వాడుతున్నారు. దీనితో పాటు మైసోప్రోస్టోల్ను కలిపి గర్భస్రావ మాత్రలుగా వినియోగిస్తున్నారు. మైసోప్రోస్టోల్ను గర్భస్రావానికే కాకుండా ఇతర వ్యాధులకూ వినియోగిస్తారు. మైఫిప్రిస్టోన్ను ఓవేళ మార్కెట్ నుంచి ఉపసంహరిస్తే వైద్యులు కేవలం మైసోప్రోస్టోల్ను సిఫారసు చేయాల్సి ఉంటుంది. రెండు మందులను కలిపి వాడటం వల్ల కలిగే ఫలితాలు కేవ లం మైఫిప్రిస్టోన్ను వాడటం వల్ల సిద్ధించవు.



# హెచ్‌సిఎస్‌సి ఆధ్వర్యంలో హెచ్‌ఎసికె వార్షిక సదస్సు

## మంత్రులు కెటిఆర్, మహమూద్‌అలీ సహా

### పలు రంగాల ప్రముఖులు హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగం ఆధ్వర్యంలో నడుస్తున్న హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి) ఈ నెల 12న తాజ్ డెక్కన్‌లో హైదరాబాద్ వార్షిక సెక్యూరిటీ నాలెడ్జ్ (హెచ్‌ఎసికె) సదస్సు జరగనుంది. రాష్ట్ర ఐటి, మున్సిపల్ పరిపాలన మంత్రి కెటిఆర్, హోంమంత్రి మహమూద్‌అలీతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొననున్న ఈ సదస్సు రోజంతా జరగనుంది. మంత్రి కెటిఆర్ ఈ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ సదస్సు ముఖ్యఉద్దేశం సైబర్ సెక్యూరిటీపై ప్రజలతోపాటు ఆయా రంగాల ప్రముఖులకు మరింత అవగాహన కలిగించడమని సిటీ పోలీసు అధికారులు తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అన్నిరంగాల వారిని సవాల్ చేస్తుండడంతో వీటిని నివారించడం, సైబర్ నేరాలకు పాల్పడే వారి నుంచి రక్షణ కలిగించడంపై సదస్సులో వక్తలు ప్రసంగిస్తారు. సైబర్ నేరాల నివారణలో అనుభవం గడించిన నిపుణులతోపాటు విశ్రాంత పోలీసు, ఐటి రంగాలకు చెందిన నిపుణులు ఈ సదస్సులో తమ అనుభవాలను వెల్లడించ డంతోపాటు సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు సూచనలు సలహాలు ఇస్తారు. ఇదే సమయంలో ఈ సదస్సులో పలు అంశాలపై కూలంకశంగా వక్తలు ప్రసంగిస్తారు. జంట నగరాల్లో మహిళల భద్రత, సైబర్ నేరాల విషయంలో ప్రజల్లో అవగాహన కలిగించ డంలో హెచ్‌సిఎస్‌సి తనవంతుగా కృషి చేస్తుండడం తెలిసిందే. ఇప్పుడు కొత్తగా సైబర్ నేరాల నివారణకు హెచ్‌ఎసికె వార్షిక సదస్సును వినూత్నంగా నిర్వహించనుంది.

# త్వరగా కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ్వాలి

## ఇంటర్ మూల్యాంకన కేంద్రాల వద్ద అధ్యాపకుల నిరసనలు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరిస్తూ త్వరగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ కాలేజెస్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఇంటర్ మూల్యాంకన కేంద్రాల దగ్గర గత మూడు రోజులుగా మౌనఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటంతో కాంట్రాక్ట్ లెక్చరర్లు మూల్యాంకన కేంద్రాల దగ్గర మౌన ఆవేదన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎంఏఎం జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రం దగ్గర మౌన ఆవేదన కార్యక్రమం చేపట్టిన కాంట్రాక్ట్ లెక్చరర్లు అనంతరం ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వరరావుకు వినపతిపత్రం సమర్పించినట్టు అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్య దర్శి శైలజారెడ్డి తెలిపారు. ఏప్రిల్ నుంచి కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ అమలు జరుగుతుందని మంత్రులు సైతం చెప్పారని కాబట్టి ఏప్రిల్ ప్రారంభమై ఇప్పటికే 10 రోజులు కావస్తుందని.. ఇప్పటి వరకు కూడా క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కలగజేసుకుని రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులను త్వరంగా ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ సమ్మెపై చర్చలు విఫలం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** వేతన సవరణ తదితర డిమాండ్లను నెరవేర్చాలని తెలంగాణ విద్యుత్ ఉద్యోగులు ఈ నెల 17 నుండి సమ్మె తలపెట్టిన నేపథ్యంలో ప్రభుత్వం, ఉద్యోగ సంఘాల జేఏసీ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. హైదరాబాద్‌లో జేఏసీ నేతలతో విద్యుత్ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి ఆదివారం చర్చలు జరిపారు. ఈ చర్చల్లో 7 శాతం మేర ఫిట్‌మెంట్‌ను అమలు చేసేందుకు మంత్రి ప్రతిపాదన చేయగా దాన్ని జేఏసీ నేతలు వ్యతిరేకించారు. విద్యుత్ ఉద్యోగులకు 25 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్చల్లో జెన్కో, ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సిఎండిలు, జేఏసీ నేతలు సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. కాగా చర్చలు విఫం అయిన నేపథ్యంలో సోమవారం నుండి జరగాల్సిన సన్నాహక సమావేశాలు యధావిధిగా కొనసాగుతాయని జేఏసీ ప్రకటించింది. విద్యుత్ ఉద్యోగులకు రావాల్సిన పిఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూనే యాజమాన్యంతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

# బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్‌ఫ్లాప్

## సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత కెసిఆర్‌దే

## సిఎంపై నిప్పులు చెరిగిన బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతల సింగరేణి సమ్మె అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎస్.కుమార్ వ్యాఖ్యానించారు. సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌ది అన్నారు. కెసిఆర్ పాలనలోనే సింగరేణి విభాగాలన్నింటిని ప్రైవేటీకరించిన మాట వాస్తవం కాదా అన్నారు. తాడిచర్ల బొగ్గు గనులను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది నిజం కాదా అన్నారు. 68వేల ఉద్యోగాలను 42 వేలకు కుదించి సింగరేణి ప్రజల పొట్టకొడుతుంది మీరు కాదా అన్నారు. బొగ్గు గనుల వేలంపై పార్లమెంటలో చేసిన చట్టానికి మద్దతుగా ఓటేసింది మీ ఎంపిలే కదా? అన్నారు. ఉద్యోగాల కుదింపు, ప్రైవేటు సంస్థలకు బొగ్గు గనుల అప్పగింతపై ఏనాడైనా కేంద్రాన్ని సంప్రదించారా అంటూ ప్రశ్నించారు.

ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కోశాధికారులు బండారి శాంతికుమార్, డా.ప్రకాశ్‌రెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సింగరేణి విషయంలో ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ నేతలు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. 2014లో అధికారంలోకి రాగానే కెసిఆర్ మొట్టమొదటి ముంచి సింగరేణి ప్రజలనే ఆరు జిల్లాల్లో విస్తరించిన సింగరేణిని అధికారంలోకి వచ్చిన తరువాత సింగరేణిని బొందలగడ్డగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌దే అన్నారు. 2006లో ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా నాటి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దత్తాత్రేయ ఒక అధ్యయన కమిటీ వేశారని, తాను చైర్మన్‌గా ఉన్నానన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో పర్యటించినప్పుడు భూ నిర్వాసితులు బాధలను, అక్కడి ప్రజల సమస్యలపై వివరిస్తూ నివేదిక ఇచ్చామన్నారు. ఆ నివేదిక ఆ నివేదిక ఆధారంగానే తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడుతూ ఇకపై ఓపెన్ కాస్టులు తవ్వుతానని, వస్తే అడ్డుకుంటా, కుర్చీ వేసుకుని కూర్చుంటానన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 10 అండర్‌గ్రౌండ్ గనులు ప్రారంభిస్తా, 30వేల మందికి ఉపాధి కల్పిస్తానన్నారు. రూ.27 కోట్ల రూపాయలు సింగరేణిని బకాయిలు ఉందన్నారు.

ఆర్థికంగా సింగరేణి దివాళ తీసి జీతాలు కూడా దక్కించలేని స్థితిలో ఉందన్నారు. రూ.1650కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లను విత్ డ్రా చేసి జీతాలకు సర్దుబాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. దీనికంతటికి సిఎం కెసిఆర్ వైఫల్యం అన్నారు. సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడి సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే ప్రసక్తే లేదని చెప్పి తరువాత కేంద్రంపై విషయం ప్రచారం చేయడం సిగ్గు చేటు అన్నారు. ఇకనైనా బిఆర్ఎస్ నేతలు బిజెపిపై దుష్ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. తక్షణమే సింగరేణిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, సింగరేణిపై చర్చకు బిజెపి సిద్ధంగా ఉందని, చేతనైతే చర్చకు పిలవాలని బిఆర్ఎస్ నేతలను కోరారు.

# కుల వృత్తుల సంక్షేమంతోనే సమాజాభివృద్ధి

## సర్దార్ పాపన్న విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్




**ఆదివారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, రమేశ్**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** మొగలాయిల సామ్రాజాన్ని ఎదురించి గోల్కొండ రాజ్యాన్ని పాలించిన బహుజనధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి విరసనోళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌లో ఆదివారం ఆయన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాపన్న విగ్రహాన్ని మంత్రి శ్రీనివాస్, మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎపి మంత్రి జోగి రమేశ్‌లతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సభలో మంత్రులు మాట్లాడుతూ పాపన్న విగ్రహాలను గ్రామ గ్రామాన ఏర్పాటు చేయాలని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. అంతకుముందు శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ విచ్చేసి పాపన్నకు నివాళులు అర్పించి వెళ్లారు. కార్యక్రమం అనంతరం మాజీ హోంమంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ విచ్చేసి పాపన్న విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ అధ్యక్షుడు బాలగౌని బాల్ రాజ్‌గౌడ్, రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షుడు అంబాల నారా యణ గౌడ్, గౌడ కల్లు గీత సంఘాల సమన్వయక సమితి కన్వీనర్ ఐలి వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర గౌడ హాస్టల్ అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్, సినీ హీరో-నిర్మాత పంజాల జైహింద్‌గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐ పరీక్షలు ప్రశాంతం.. 95.47 శాతం హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీలో భాగంగా ఎస్ఐ తత్సమాన పోస్టులతో పాటు ఏఎస్ఐ పోస్టులకు శని, ఆదివారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లోని ఎంపిక చేసిన కేంద్రాలలో జరిగిన తుది రాత పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ పరీక్షలో మొదటి రోజున 95.50, రెండవ రోజున 95.47 మంది అభ్యర్థులు హాజరైనట్లు పోలీసు నియామక మండలి ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది.

హైదరాబాద్‌లోని 42 కేంద్రాలలో మొదటి రోజు 34,400 అభ్యర్థులకుగానూ 32.945 మంది హాజరుకాగా రెండవ రోజు 33,386 మంది అభ్యర్థులకుగానూ 31,966 మంది హాజ రయ్యారు. కాగా కరీంనగర్‌లోని 18 కేంద్రాలలో మొదటి రోజు 13,555 అభ్యర్థులకుగానూ 12833 మంది హాజరుకాగా రెండవ రోజు 13,310 మంది అభ్యర్థులకుగానూ 12,597 మంది హాజరయ్యారు. వరంగల్‌లోని 21 కేంద్రాలలో మొదటి రోజు 14,387 మంది అభ్యర్థులకుగానూ 13,786 మంది హాజరుకాగా రెండవ రోజు 14,076 మంది అభ్యర్థులకుగానూ 13,456 మంది హాజరయ్యారు. మొత్తం మీద మొదటి రోజున ఈ పరీక్షలకు అన్ని కేంద్రాలలో 62,342 మంది అభ్యర్థు లకుగానూ 59,534 మంది హాజరుకాగా రెండవ రోజు 60, 772 మంది అభ్యర్థులకుగానూ 58019 మంది హాజరయ్యారు. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన కీ నిర్ణీత గడువులోగానే విడుదల చేస్తామని నియామన మండలి తెలిపింది.

# హోమియో వైద్యరంగ అభివృద్ధికి పరిశోధనలు జరగాలి

## గవర్నర్ తమిళిసైసౌందరరాజన్

**హైదరాబాద్ (తార్నాక), ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** హోమియో వైద్యరంగ అభివృద్ధి, ప్రాచుర్యం కోసం మరింత పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసైసౌంద రాజన్ పేర్కొన్నారు. తార్నాకలోని ఐఐసీటీ ఆడిటోరియంలో ఆదివారం హోమియోపతి విజ్ఞాన సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గవర్నర్ సౌందరాజన్ మాట్లాడుతూ వివిధ వైద్య పద్దతుల్లో మేలైన అంశాలతో కూడిన సమీకృత వైద్య విధానమే రోగాల నివారణ చికిత్సలో అత్యంత కీలకమన్నారు. ఏ ఒక్క వైద్య విధానం కూడా మరో వైద్య విధానానికి తక్కువ కాదని అన్నింటిలోనూ మంచిని తీసుకొని చికిత్స అందించడమే ముఖ్యమన్నారు.




**జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, ఐఐసీటీ మాజీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్**

ప్రధాన మంత్రి నరేంద్రమోది నేతృత్వంలో ఆయుష్ విభాగానికి అత్యంత ప్రాధాన్యత దక్కుతుందన్నారు. ఆయుష్ విధానాలకు ఇది ఒక స్వర్ణయుగమని ఆమె పేర్కొన్నారు. హోమియో విజ్ఞాన సమ్మేళనం జాతీయ స్థాయిలో నిర్వహించడానికి హైదార బాద్‌ను వేదికగా ఎన్ను కోవడాన్ని ఆమె అభినందించారు.

ఈ సందర్భంగా హోమిమోపతి రంగంలో విశేషంగా కృషి చేసిన పలువురి ప్రముఖులను గవర్నర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఐసీటీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డా. ఎస్. చంద్రశేఖర్, గ్లోబల్ హోమియో ఫౌండేషన్ ప్రతినిధులు, విజ్ఞాన భారతి ప్రతినిధులులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న ఎస్ఎస్‌సి పరీక్షలు

## నేటి పరీక్ష 3 గంటల 20 నిమిషాలపాటు కొనసాగింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త :** ఈ నెల 3 నుంచి ప్రారంభమైన 10వ తరగత పరీక్షలు రేపటి(మంగళవారం)తో ముగియనున్నాయి. మంగళవారంతో ప్రధాన పరీక్షలు ముగియనున్నప్పటికీ 12న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-1, ఒకేషనల్ కోర్సు థియరీ పరీక్ష ఉన్నాయి. అలాగే ఈ నెల 13న ఓఎస్ఎస్‌సీ సంస్కృతం, అరబిక్ పేపర్-2 పరీక్షలతో మొత్తం ఎస్ఎస్‌సీ పరీక్షలు పూర్తి కానున్నాయి. అయితే నేడు(సోమవారం) జరిగే సామాన్య శాస్త్రం పరీక్ష మాత్రం మిగిలిన పరీక్షల మాదిరిగా 3 గంటలపాటు కాకుండా 3 గంటల 20 నిమిషాల పాటు కొనసాగనుంది. అంటే ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్ష మధ్యాహ్నం 12.50 గంటలకు ముగియనుంది. ఉదయం 9.30 గంటలకు పరీక్ష ప్రారంభం కాగానే భౌతిక శాస్త్రం ప్రశ్నపత్రాన్ని విద్యార్థులకు ఇస్తారు. తరువాత 10.45 గంటలకు భౌతిక శాస్త్రంకు సంబంధించిన పార్ట్-బిని విద్యార్థులకు ఇస్తారు. 11 గంటలకు విద్యార్థుల నుంచి ఓఎంఆర్‌తో కలిపి భౌతిక శాస్త్రం జవాబు పత్రాలను తీసుకుంటారు.

అనంతరం బయలాజికల్ పరీక్షా ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు 11.20 గంటలకు ఇస్తారు. బయలాజికల్ పరీక్షకు సంబంధించిన పార్ట్-బి పేపర్‌ను 12.35 గంటలకు ఇస్తారు. అనంతరం 12.50 గంటలకు బయలాజికల్ పరీక్షతోపాటు పార్ట్-బి పేపర్‌ని కలిపి విద్యార్థుల నుంచి తీసుకుంటారు. మంగళవారం జరిగే సాంఘీక శాస్త్రం పరీక్ష యధావిధిగా 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగనుంది. ఈ నెల 13తో ఒకేషనల్, ఓఎస్ఎస్‌సీ పరీక్షలు కూడా ముగియనుండటంతో అదే రోజు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాకంనాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో మూల్యాంకనం కొనసాగనుంది.

# ఈ వరి రకాలను సాగు చేయొద్దు

## రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రచారం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** వచ్చే వానాకాలం సీజనులో ఏ ఏ పంటలు పండించాలనే దానిపై వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా రైస్ మిల్లర్లే ఏ పంటను సాగు చేయాలనే దానిపై ప్రచారం చేస్తున్నాయి. రాష్ట్రంలోని భూపాలపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సోసియేషన్ వచ్చే వానాకాలం వరి సాగులో ఏ రకాన్ని పండించాలనే విషయమై రైతుల్లో ప్రచారం చేస్తోంది. బ్యానర్లు, పోస్టర్లు వంటి వాటి ద్వారా ఈ రకమైన ప్రచారాన్ని రైతుల్లో విస్తృతంగా తీసుకెళుతోంది. వరి వంగడాలు 1001, 1121, 1153, 1156, 3291 చెందిన రకాలను సాగు చేయరాదని రైతాంగంలో ప్రచారం చేస్తోంది. ఈ రకాలకు చెందిన వరి ధాన్యం అధిక శాతం నూకలు కలిగి ఉన్నాయని తెలిపింది. అంతేకాకుండా భారత ఆహార సంస్థ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడం వంటి కారణాల వల్ల వచ్చే వానాకాలం సీజనులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ రకం విత్తనాలను అందించవద్దని పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇటువంటి రకాలను వచ్చే సీజన్‌లో రైస్ మిల్లుల వద్ద దిగుమతి చేసుకోమని స్పష్టం చేస్తోంది. ప్రభుత్వం పచ్చి బియ్యాన్ని మాత్రమే సేకరిస్తున్నందున అందుకు అనుకూలంగా ఉండే 1061, 1064, 1224, 1262, 1271, 1318, 7029, 24423, ఆర్ఎన్ఆర్, హ ఎచ్ఎంటీ, సోనా, బిపిటి, 5204, స్వర్ణ రకం ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటామని రైస్ మిల్లర్లు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలంటే, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఆరబెట్టిన, తూర్పారపోసిన మంచి ధాన్యాన్ని మాత్రమే మిల్లుల వద్దకు తీసుకురావాలని, అటువంటి వాటికి తరుగు తీయకుండా దిగుమతి చేసుకుంటామని రైస్ మిల్లర్లు చెబుతున్నారు.



# బిఆర్ఎస్ పాలనలో పరిపాలన పూర్తిగా దెబ్బతిన్నది

## టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో పరిపాలన పూర్తిగా దెబ్బతిన్నదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండకు చెందిన పలువురు నేతలు చేరారు. జుబ్లిహిల్స్ పార్లమెంటు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పోలీసులు స్టేషన్లు, మున్సిపల్, రెవెన్యూ కార్యాలయాలు పైరవీకారులకు అడ్డాగా మారాయన్నారు.

గ్రేటర్‌లో నార్సింగ్, మంచిరేవుల, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ర్భగంతాలు ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెడుతున్నాయన్నారు. కానీ అభివృద్ధి విషయంలో ఆ ప్రాంతాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. చివరకు పేదల పిల్లలు కుక్కల బారిన పడి చనిపోయినా పట్టించుకోని పరిస్తితి రాష్ట్రంలో ఉందన్నారు. ఆదాయం వచ్చే పనులు తప్ప ప్రజలకు మేలు జరిగే పనులు కెసిఆర్ చేయడన్నారు. ఇక కెసిఆర్‌ను అడగడం కాదు, ఆయనున్న గద్దె దించాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఈ సారి ఖచ్చితంగ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలన్నారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసి అండగా నిలబడిన వారిని పార్టీ గుర్తుపెట్టుకుందన్నారు. అందరికి సముచిత స్థానం కల్పించి గౌరవిస్తుందన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా 19 పాజిటివ్ కేసులు నమోదు

## 8,42,704కి చేరిన కొవిడ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 19పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,42,704పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3511 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,86,74,087మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,428 మంది కోలుకోగా (99.49 శాతం) ఆదివారం 17 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 165కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో 6 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# ఐదేళ్లలోపు పిల్లల్లో 70 శాతం మందికి రక్తహీనత

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న ఐదేళ్ల లోపు పిల్లల్లో ఎక్కువ మందికి రక్తహీనత ఉన్నట్లు వెల్లడైంది. 70 శాతం మంది పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఈ మేరకు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం గతంలో రక్తహీనత 60.7 శాతం ఉండగా, అది 70 శాతానికి పెరిగింది. అలాగే తెలంగాణలోని మహిళల్లో రక్తహీనత ఎక్కువగా ఉందని, 15 నుండి 49 ఏళ్ల లోపు మహిళల్లో 57.6 శాతం ఉందని, అదే 15 నుండి 19 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతుల్లో 64.7 శాతం, గర్భిణీ మహిళల్లో 53,2 శాతం ఉన్నట్లు తేలింది. కాగా రక్తహీనతతో బాధపడుతుననరాష్ట్రాల్లో గుజరాత్‌లో 79.7 శాతం, పంజాబ్‌లో 71 శాతం, రాజస్థాన్‌లో 71 శాతం నమోదైంది.

# శెనగ ధర పైపైకి..

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శెనగ ధర ధగధగలాడుతోంది. క్వాక్-2 రకం శెనగలు క్వింటాకు 7,500 రూపాయల నుండి 8,100 రూపాయల వరకూ ధర పలుకుతోంది. ఎర్రనేలల రైతులకు వాతావరణం అనుకూలించకపోగా, నల్లరేగడి నేలల్లో వేసిన పంటకు కొంత ప్రతికూల పరిస్థితి ఎదురైంది. అడపాదడపా వర్షాలు కురువడంతో ఎర్రనేలల్లో శెనగల దిగుబడి పెరిగింది. ఇదే సమయంలో నల్లరేగడి నేలల్లో మాత్రం దిగుబడి తగ్గింది. సాధారణంగా ఎకరానకి 9 నుండి 11 క్వింటాళ్ల వరకూ ఉత్పత్తి వచ్చే ఈ నేలల్లో ఈ ఏడాది 7 క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు చెబుతున్నారు. ఈ విధంగా దిగుబడి తగ్గడంతో శెనగలకు డిమాండ్ పెరిగింది. పెట్టుబడులు పోను ఎకరానికి దాదాపు 20 వేల రూపాయల వరకూ మిగులు తోందని రైతులు చెబుతున్నారు.

# పాల ధర పెంచే ఆలోచన లేదు

## అమూల్ సంస్థ

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** పాల ధరను ప్రస్తుతం పెంచే ఆలోచన ఏదీ లేదని అమూల్ సంస్థ స్పష్టం చేసింది. ఈ మేరకు అమూల్ బ్రాండ్‌ను మార్కెటింగ్ చేస్తున్న గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఒక ప్రకటనలో ఇన్‌పుట్ ఖర్చులు 15 శాతం పెరిగాయని, అందువల్లే గత ఏడాది కొంత వరకూ రిటైల్ ధరలు పెంచినట్లు కంపెనీ ఎండీ జయేన్ మెహతా వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో పాల సేకరణ పెరిగిందని, ప్రస్తుత ఏప్రిల్ నెలలో మరింత సేకరిస్తామన్నారు. రైతులకు మంచి ధరను అందిస్తున్నామని, అందుల్లే పాల సేకరణ మెరుగుపడుతోందని చెప్పారు. రానున్న నెలల్లో దక్షిణాదిన పాల సేకరణ ఇంకా పెరుగుతుంద పేర్కొన్నారు. కాగా తమ ఉత్పత్తుల్లో ఎక్కువగా ఐస్‌క్రీమ్ అమ్మకాలు 41 శాతం పెరిగిందన్నారు. వెన్న, నెయ్యి, ఐస్‌క్రీమ్, ఫ్లేవర్డ్ పాలు, పనీర్, ఫ్రెష్ క్రీమ్ విభాగాల్లో రెండంకెల వృద్ధి నమోదైందని వివరించారు. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమూల్ ఆదాయం 20 శాతం పెరిగి 66 వేల కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.

# పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలి

## పాత పెన్షన్ విధానాన్నే అమలు పరచాలి

## వెంటనే పే రివిజన్ కమిషన్‌ను నియమించాలి

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ తీర్మానం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఆశనిపాతంగా మారిన నూతన పెన్షన్ విధానానికి కారణమైన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని కేంద్రం రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయులను మరోసారి వంచించే ప్రయత్నంలో భాగంగా కంటితుడుపు చర్యగా కమిటీ వేసే ప్రయత్నాన్ని రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. ఆదివారం సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం జరిగిందని, సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనగా.. రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన సవరణ తేది ఆసన్నమవుతున్నందున పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. జూలై 2023 నుంచే కొత్త పిఆర్‌సి అమలుకావల్సి ఉన్నందున ఉద్యోగ, ఉపాధ్యాయులు గత పీఆర్‌సీలాగా నష్టపోతామని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో తక్షణమే పీఆర్‌సీని ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆందోళనను నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న 3 డీఏలను వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులు, బదలీలకు సంబంధించి కోర్టులో ఉన్న స్టేను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం చొరవ చూపాలని సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. పదోన్నతులు, బదలీలు వేసవి సెలవుల్లోనే జరపాలని, అన్ని గురుకుల సొసైటీలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తెచ్చి ఒకే టైంటేబుల్ అమలుచేయాలని పారిటీ స్కేల్ అమలు చేయా లన్నారు. అలాగే గురుకుల ఉపాధ్యాయులకు 70 నిష్పత్తి 30 ప్రకారం దామాషా పద్ధతిలో పదోన్నతులు, బదలీలను జీవో నంబర్ 317ను అమలు చేపట్టాలని కోరారు.

# జిల్లాల వారీగా నిరుద్యోగ మార్చ్.. ఆ తర్వాత హైదరాబాద్‌లో

## మంత్రి పదవి నుంచి కెటిఆర్ బర్తరఫ్, నిరుద్యోగులకు రూ.లక్ష సాయం

## టిఎస్‌పిఎస్సీ టాస్క్‌ఫోర్స్ కమిటీతో బండి సంజయ్ సమావేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపడంతో పాటు మంత్రి పదవి నుంచి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో టిఎస్‌పిఎస్‌సిపై ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సమావేశలో పలు అంశాలను చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి సభ, ప్రధాని చేసిన కామెంట్స్‌పై బిఆర్ఎస్ చేసిన విమర్శలకు బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. మోడి సభలో సిఎం కెసిఆర్ కోసం తీసుకుని వచ్చిన శాలువాను టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో చూపించారు. నిజంగానే ముఖ్యమంత్రి సభకు వస్తారని అనుకున్నానని, అందుకే ఆయనకు స్వాగతం పలికేందుకు శాలువా తెచ్చానని, కానీ ఆయన రాలేదని పేర్కొన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించారు. జిల్లాల వారీగా నిరుద్యోగ మార్చ్, ఆ తరువాత హైదరాబాద్‌లో నిరుద్యోగ మార్చ్ చేయాలనే ఆలోచన చేశారు. టిఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ, మంత్రి పదవి నుంచి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయడం, నష్టపోయిన నిరుద్యోగులకు లక్ష రూపాయల సహాయం తదితర డిమాండ్‌లపై చర్చించారు. టిఎస్‌పిఎస్సీ మాజీ సభ్యులు సిహెచ్ విఠల్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, రిటైర్డ్ ఐఎఎస్ చంద్రవదన్, ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, కరుణా గోపాల్‌లు పాల్గన్నారు.

**నిరుద్యోగ మార్చ్ నిర్వహణ కమిటీతో బండి సంజయ్ భేటి**

ఈ సమావేశం అనంతరం డా.మనోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ మార్చ్ నిర్వహణ కమిటీ సభ్యులతో బండి సంజయ్ తొలిసారిగా సమావేశం అయ్యారు. ఉమ్మడి జిల్లాల వారీగా నిరుద్యోగ మార్చ్ నిర్వహించే అంశంపై కార్యచరణను వెంటనే రూపొందించాలని ఆదేశించారు. అందులో భాగంగా వారం రోజుల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేలాది మందితో నిరుద్యోగ మార్చ్ నిర్వహించాలన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో నిర్వహించే నిరుద్యోగు మార్చ్ తేదీలను కూడా రెండు రోజుల్లో ఖరారు చేయాలని చెప్పారు.అంతకు ముందు మాజీ కేంద్ర మంత్రి ఆలె నరేంద్ర వర్ధంతి సందర్భంగా బండి సంజయ్,ఇతర నేతలు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు

# ఓపెన్ కాస్ట్‌లు ఎవరికోసం? ఎందుకోసం?

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మండుటెండలో కూడా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కొనసాగుతుంది. ఆదివారం రోజున దుబ్బపల్లి నుండి మొదలైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రామారావు పేట, సింగపూర్, తాళ్లపల్లి మీదుగా సాగింది. ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఓపెన్ కాస్ట్‌లను స్వయంగా పరిశీలిస్తూ, ఇంజనీర్లతో మాట్లాడుతూ అందులో పని చేసే వర్కర్లతో మాట్లాడుతూ, అక్కడ ప్రజల యొక్క సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు.

భారతీయ జనతా పార్టీ బిఆర్ఎస్ దొందూ దొందేనని ఒకరిపై ఒకరు బురద చల్లుకోవడం తప్ప ప్రజల సమస్యలపైన స్పందించడం లేదని ఒకరినొకరు నీవు దొంగ అంటే నీవు దొంగ అని వాదులాడుకోవడం తప్ప తెలంగాణకు ఒరిగిందేమి లేదు భారస ఒసిపిలను ఎందుకు ఆపడం లేదు, పనిచేసే 60వేల ఉద్యోగులను ఎందుకు తీసివేశారు.

**60,000 ఉద్యోగాలను ఎందుకు తీసేసారు?**

**ప్రశ్నించే హక్కు మాకుంది.. సమాధానం చెప్పే సత్తా మీకుందా?**

**కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు చేయడం కాదు ఒసిలను ఎందుకు ఆపడం లేదు: భట్టి విక్రమార్క**

ప్రజల కడుపు కొడుతున్నారు. ప్రశ్నించే హక్కు మాకుంది? సమాధానం చెప్పే సత్తామీకుందా? ఓసిలు వస్తే ఇక్కడ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని నమ్మబలికి, ఇప్పుడు మొండి చేయి చూపిస్తున్నారు. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా ఉండేది ఒకప్పుడు ఇప్పుడు చూస్తే మట్టి కుప్పలతో, బొందల గడ్డలను తలపిస్తుంది దీనికి పరిష్కారం కేసిఆర్ ప్రభుత్వం మోడి ప్రభుత్వం చూపించాలి. ఇది వదిలేసి అధికార దాహంతో, ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ, ప్రజల యొక్క సమస్యలను పక్కతోదారి పట్టిస్తున్నారు. ప్రజలు అమాయకులు అనుకుంటున్నారమే ఈసారి తప్పకుండా ఓటుకున్న సత్తా ఏంటో నిరూపిస్తారని భట్టి వ్యాఖ్యానించారు.

**ఎన్నికలు రాగానే ప్రజా సమస్యలు గుర్తుకు వస్తున్నాయా..?**

ఎన్నికల దగ్గర పడుతున్న కొద్ది హడావిడిగా అనేక పనులకు శంకుస్థాపనలు చేస్తూ, నాణ్యతలేని పనులు చేస్తూ, ప్రజాదానాన్ని వృధా చేస్తున్నారు. నాలుగున్నర సంవత్సరాలు గుర్తుకురాని ప్రజలు, ఎన్నికల సమయం రాగానే దేవుళ్లలా కనిపిస్తున్నారా? ఆ తర్వాత వారి అవసరం లేదా? సమస్యలు చెప్పుకోవడానికి చెప్పులు అరిగేలా మీ గుమ్మం ముందుకు వస్తే వారిని చీపురు పుల్లలా తీసేసి, మీరు ఎన్నికల సమయం రాగానే ఎలా దేవుళ్లు అవుతారు. మనీకి మద్యానికి బానిసలను చేస్తూ యువతను నిర్వీర్యం చేస్తున్నారు. రోజుకు ఎన్ని కేసులు అమ్మాలి, ఎంత ఆదాయాన్ని గడించాలని చూస్తున్నారు తప్ప, ప్రజల జీవితాలు ఏమైపోతాయన్న ఆలోచన ఎవరికి లేదు. వచ్చే ఎన్నికల్లో వచ్చేది మా పార్టీయే, ప్రజల కష్టాలను తీర్చేది మా పార్టీయే, అని ధీమాతో ప్రజల్లో ఓటర్లలో ధైర్యాన్ని నింపుతూ ముందుకు సాగుతుంది.

# ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ తొలివిజయం

## 8 వికెట్ల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా శిఖర్‌ధావన్

**హైదరాబాద్, ఏప్రిల్ 9 :** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయం నమోదుచేసింది. రెండు సార్లు ఓటమి పాలయిన తర్వాత నైతికస్థైర్యం కోల్పోకుండా జట్టు మొత్తం పట్టుదలతో ఆడి విజయం సాధించింది. తొలిసారి ఆరెంజ్ ఆర్మీ బౌలర్లు పంజాబ్‌కింగ్స్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ఉప్పల్‌స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. 144 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ 17.1 ఓవర్లలో రెండు వికెట్లుమాత్రమే నష్టపోయి లక్ష్యం ఛేదించింది. రాహుల్‌త్రిపాఠి 48 బంతుల్లో 74 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కెప్టెన్ ఐడెన్ మార్‌క్రమ్ 21 బంతుల్లో 37 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 143 పరుగులుచేసింది. శిఖర్‌ధావన్ 99 పరుగులతో ఒంటరిపోరు చేసాడు. శిఖర్‌ధావన్ తన కెరీర్‌లో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. ధావన్ కెప్టెన్‌గా 99 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 12 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో అసాధారణ బ్యాటింగ్‌చేసాడు. మొత్తంగా 143 పరుగుల స్కోరుతో ఇన్నింగ్స్ ముగించాడు. హైదరాబాద్ బౌలర్ల దెబ్బకు 15 ఓవర్లలో 88/9గా నిలిచిన పంజాబ్‌టీమ్ చివరికి 143/9తో నిలిచిందంటే అది కేవలం గబ్బర్ చలవేనని చెప్పాలి. చివరి వికెట్‌కు మోహిత్‌రాథీ ఒకే పరుగుతో నాటౌట్‌గా నిలిచాడు. శిఖర్‌ధావన్ 30 బంతుల్లోనే 55పరుగులతో అజేయభాగస్వామ్యం సాధించాడు. టాస్‌గెలిచిన హైదరాబాద్ కెప్టెన్ మార్‌క్రమ్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. మొదట బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌టీమ్ ఆరంభంలోనే ఓపెనర్‌ప్రభ సిమ్రాన్ మాత్యూషార్ట్, జితేశ్‌శర్మ వికెట్లను నష్టపోయింది. ఒక ఎండ్‌లో వికెట్లు పడినా శామ్‌కరన్ 22పరుగులుచేసాడు. కరన్ ఔట్ తర్వాత పంజాబ్‌లో తడబాటు మొదలయింది. ఇంపాక్ట్ ప్లేయర్ సికిందర్‌రజా, ఐదు, షారూక్‌ఖాన్‌నాలుగు, హర్‌ప్రీత్‌బరార్ ఒకటి పరుగులతో పెవిలియన్‌కువెళ్లారు. వీరిలో రాహుల్‌చాహర్, నాథన్ ఎలిస్‌లు కూడా పరుగుల్లేకుండానే క్రీజును వీడారు. కానీ చివరి ఐదు ఓవర్లలో శిఖర్‌ధావన్ చెలరేగిపోయాడు. హైదరాబాద్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈక్రమంలో ఉమ్రాన్ మాలిక్, నటరాజన్ భువనేశ్వర్‌కుమార్ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడాడు. ఆరెంజ్ ఆర్మీ బౌలర్లలో మయాంక్ మార్కండే నాలుగు వికెట్లు తీసాడు. మార్కోజాన్సెన్, ఉమ్రాన్ మాలిక్ రెండేసి వికెట్లు, భువీకి ఒక వికెట్ దక్కాయి. వరుసగా రెండు విజయాలతో పంజాబ్‌కింగ్స్‌కు ఆరెంజ్ ఆర్మీ రూపంలో తొలి ఓటమి ఎదురయింది. సన్‌రైజర్స్‌లో హ్యారీబ్రూక్ 13పరుగులతో మరోసారి నిరాశపరిచాడు. మయాంక్ అగర్వాల్ 21కు మంచి ఆరంభం వచ్చినా భారీస్కోరు దిశగా వెళ్లలేదు. గత మ్యాచ్‌లో జపిట్టు ఆటతో విమర్శలుపాలయిన త్రిపాఠి ఈ మ్యాచ్‌లో రెచ్చిపోయాడు. 154 స్ట్రైక్‌రేట్‌తో పరుగులుసాధించాడు. ముందు నిదానంగా ఆడిన వీరిద్దరూ తర్వాత క్రమేపీ బ్యాట్లకు పనిపెట్టారు. త్రిపాఠి ఫోర్లతో విరుచుకుపడ్డాడు. కట్‌షాట్లతోపాటు స్వీప్‌షాట్లతో బౌండరీలు రాబట్టాడు. కవర్స్ మీదుగా ఆతడు కొట్టిన కొన్ని ఫోర్లు మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచాయి. మార్‌క్రమ్‌కూడా చూడచక్కని షాట్లతోసన్‌రైజర్స్ విజయంలో తనవంతుపాత్రపోషించాడు. కాగా ఈమ్యాచ్‌లో ప్లేయర్‌ఆఫ్‌ది మ్యాచ్‌గా పంజాబ్‌కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్‌నిలిచాడు.



# 14న మంచిర్యాలలో కాంగ్రెస్ సభ.. ఖర్గే హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** ఉత్తర తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ మరింత దృష్టి సారించింది. వచ్చే ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలనే లక్ష్యంతో ఆ పార్టీ నేతలు ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ శాసనసభా పక్ష నేత భట్టి విక్రమార్క 'పీపుల్స్ మార్చ్' పేరుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పాదయాత్రకు మద్దతుగా ఈనెల 14న మంచిర్యాల జిల్లాలో దాదాపుగా లక్ష మందితో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ఈ సభలకు ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు ఎఐసిసి అగ్రనేతలు,రాష్ట్రానికి చెందిన ముఖ్యనేతలు కూడా హాజరు కానున్నారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయడం వల్ల పార్టీ కేడర్‌లో మరింత జోష్ వస్తుందనే అభిప్రాయంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. మొదటి సభ విజయవంతమైతే దాని ప్రభావం వచ్చే ఎన్నికల వరకు ఉంటుందని వారు భావిస్తున్నారు.

# 3 అసెంబ్లీ నియోజకవర్గాలకు బిఆర్ఎస్ ఇన్‌చార్జీల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 9:** కంటోన్మెంట్ అసెంబ్లీ ఇన్‌చార్జీగా మర్రి రాజశేఖర్‌రెడ్డి, గోషామహల్ నియోజకవర్గం ఇన్‌చార్జీగా నందకిషోర్ వ్యాస్ బిలాల్, భద్రాచలం నియోజకవర్గ ఇన్‌చార్జీగా ఎంపీ మాలోతు కవితలను బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నియమించారు. వీరు ప్రస్తుతం నియోజకవర్గంలో కొనసాగుతున్న ఆత్మీయ సమ్మేళనాలతో పాటు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణ, నియోజకవర్గాలకు బాధ్యులుగా కొనసాగుతారు.

# రాజ్యాధికారం లక్ష్యంగా బిసిల ఉద్యమం

## బిసి ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని

**చిత్తూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** రాజ్యాధికారం లక్ష్యంగా పార్టీలకు అతీతంగా బిసీలందరూ ఐక్యమై ఉద్యమించాలని జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని, జాతీయ ప్రధాన కార్యదర్శి షణ్ముగంలు పిలుపునిచ్చారు. చిత్తూరు అంబేద్కర్‌భవన్‌లో ఆదివారం బిసీ సంఘాల ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సంచాల కులాల సంఘ అధ్యక్షుడు పూసల రవి అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి అధ్యక్షుడు నారగోని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటుతున్నా ఇప్పటికీ కొన్ని కులాలు మాత్రమే తెలుగు రాష్ట్రాలను పాలిస్తున్నాయన్నారు. ఈ కులాలు మిగిలిన కులాలను రాజకీయంగా వాడుకొని వదలివేస్తున్నారన్నారు. 'బిసీ కులాలు రాజకీయ బానిసలు కాము... ఈ రాష్ట్రాన్ని పాలిస్తాం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణను ఈ నెల 11వ తేదీన విజయవాడలో ప్రారంభిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికల్లో అన్ని సీట్లకు పోటీ చేయడానికి రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయన్నారు.

జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగం మాట్లాడుతూ బిసీల హక్కులు, అధికారం సాధించడానికి బిసీలందరు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలకు అతీతంగా బిసీలందరు ఐక్యమై రాజ్యాధికార సాధన దిశగా ఉద్యమించాలన్నారు. దేశ వ్యాప్తంగా బిసీ జనాభా లెక్కలను తీయాలని కేంద్ర ప్రభుత్వంను ఆయన డిమాండ్ చేశారు. అలాగే బిసీ జనాభా ప్రకారం శాసనసభ, శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో వారికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఒకొక్క బిసీ కార్పొరేషన్‌కు 2000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. శాసనసభలో ప్రాతినిధ్యం లేని బిసీ కులాలకు శాసనమండలి, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బిసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలను నామినేటెట్ చేసే అధికారం జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి పి.షణ్ముగంకు అప్పగిస్తూ తీర్మానం చేశారు. అలాగే జాతీయ బిసీ ఐక్య సంఘర్షణ సమితి ఉపాధ్యక్షులుగా జిడినెల్లూరుకు చెందిన ప్రసాద్, సంచార జాతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూసల రవిని నియమించడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# గడప గడపకు వస్తున్నాం, దీవించండి

## తొండ్రంగి గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎపి మంత్రి బొత్స



ఆదివారం గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంతి బొత్స

**విజయనగరం, ఏప్రిల్9 (ప్రభాత వార్త) :** బాలల భవిష్యత్తు బాగుంటేనే దేశం బాగుంటుందని, విద్యే తరగని ఆస్తి అని భావించిన ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యా రంగానికి నిధులు కేటాయిస్తున్నారని రాష్ట్ర విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. అమ్మ ఒడి, విద్యా కానుక ద్వారా బాలలకు కార్పొరేట్ విద్య నందించడమే కాకుండా, రక్తహీనత లేకుండా చూడా లని మధ్యాహ్న భోజనంలో రాగి జావను కూడా మెనూగా చేర్చారన్నారు. ఏ పథకానికి లంచాలు లేవు, దళారీలు లేవు, పారదర్శకంగా అర్హతే ప్రామా ణికంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు.

ఇలాంటి ప్రభుత్వం మళ్ళీ వస్తే రాష్ట్రం బాగుంటాదని, మన ఊరుతో పాటు ప్రతి కుటుంబం బాగుంటుం దన్నారు. గరివిడి మండలం తొండ్రంగి గ్రామంలో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రాన్ని, 17.50 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ను ఆదివారం మంత్రి బొత్స ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం వారి తల్లి తండ్రుల కన్నా ముఖ్యమంత్రి ఎక్కువగా ఆలోచిస్తున్నారని తెలి పారు. మన బడి నాడు-నేడు క్రింద 14 లక్షలతో తొండ్రంగి జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.

గ్రామంలో ప్రభుత్వం వచ్చిన నాలుగేళ్లలో గ్రామా నికి 7కోట్ల 80 లక్షల రూపాయలను పలు సంక్షేమ పేదల కోసం ఖర్చు చేశామని తెలిపారు. గతంలో ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడైనా లబ్ది జరిగిందా అని ప్రశ్నించారు. గ్రామంలో 409 పింఛన్లను అందిస్తున్నామని, అర్హత ఉండి అందని వారుంటే వారికీ ఇస్తామన్నారు. ఇంటింటికీ కుళాయిని అందిం చడం జరిగిందని, ఇంకనూ మిగిలిపోయిన పను లను చేసి చూపిస్తామన్నారు. గడప గడపకు వస్తున్నామని, ఎవరికి ఏమేమి పథకాలు అందిం చామో తెలియజేస్తామని, ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే తెలియజేయాలన్నారు.

ప్రతి కుటుంబం తలెత్తుకొని గౌరవంగా బ్రతికేలా ప్రభుత్వం చూస్తుందని, గ్రామస్థలందరూ ఈ ప్రభుత్వాన్ని ఆశీ ర్వదించాలని, దీవెనలు అందించి జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మాట్లాడుతూ రాజకీ యాలకు అతీతంగా నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని, అన్ని వేళలా అందరికి అందుబాటులో ఉంటున్నామన్నారు. గడప గడపకు వస్తున్నామని, అందరితో మాట్లాడుతామని, దీవించాలన్నారు. పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లా డుతూ ఇచ్చిన మాట ప్రకారంగా అన్ని సంక్షేమ పథ కాలను అమలు చేసిన ప్రభుత్వం అన్నారు. విత్తు నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా నిలుస్తున్నాయన్నారు.

నాలు గేళ్లలో 13 కోట్ల నిధులతో పంచాయతి అభివృద్ధి జరిగిందన్నారు. ఇకపై ఎం.ఆర్.ఓ, ఎం.పి.డి.ఓ. కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉండి సచివాలయం ద్వారానే సేవలన్నింటిని పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.గణపతి రావు, ఆర్‌డిఓ అపారావు, తహశీల్దార్ తాడ్డి గోవింద్, ఎంపిడిఓ భాస్కర రావు, జిల్లా పరిషత్ సిఈఓ డా. అశోక్ కుమార్, డి.ఎం.హెచ్.ఓ డా.రమణ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి తారక రామారావు, ఇంజనీరింగ్ అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# 14 నుంచి ఎపిలో 'వలంటీర్లకు వందనం'

## గ్రామ, వార్డు సచివాలయ వలంటీర్లుకు సేవ వజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులు ప్రదానం

## రూ.10వేల నుంచి రూ.30వేల వరకు నగదు, పురస్కారం, ప్రశంసాపత్రం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని గ్రామ/వార్డు సచివాలయాల వలంటీర్లనుసత్కరించి, నగదు పురస్కారాన్ని అందించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. ఇందుకు అనుగుణంగా ప్రతి ఏటా మాదిరిగా వలంటీర్లుకు వందనం పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతరంశాల్లో అవినీతి తావులేకుండా పారదర్శకంగా పనిచేసిన వాలంటీర్లుకు ప్రభుత్వం సత్కరిస్తుంది.వారికి రూ.10వేల నుంచి 30వేల వరకు నగదు పురస్కారంతో పాటుగా సేవామిత్ర,సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ఇస్తుంది.ఈ అవార్డు వాలంటీరు పనితీరును అనుసరించి కేటగిరి వారిగా అందజేస్తారు.ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు క్షేత్ర (సచివాలయ)స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రతి ఏటా ప్రభుత్వం అందిస్తోంది.ఇందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి నెల రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించనున్నది, తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో ముఖ్యమంత్రి జగన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వాలంటీర్లు వందనం కార్యక్రమానికి ప్రభుత్వం 2.33లక్షల మందిని ఎంపిక చేసింది. వీరిలో 875 మందికి సేవావజ్ర, రూ.30వేల చొప్పున నగదు పురస్కారం అందిస్తారు.

# కుహానా లౌకిక శక్తులకు సింహాస్వప్నం ఆలె నరేంద్ర

## ఎంఐఎంతో దోస్తీని వ్యతిరేకించి కెసిఆర్‌ను ఎండగట్టిన నేత

## టైగర్ నరేంద్రకు బిజెపి నేతల ఘన నివాళి

## రాంజీగోండు చరిత్రను వెలుగులోకి తెస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**ఆదివారం మాజీ కేంద్రమంత్రి, టైగర్ ఆలె నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న బండి సంజయ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 9, ప్రభాతవార్త:** కుహానా లౌకిక శక్తులకు సింహ స్వప్నం ఆలె నరేంద్ర అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ కొనియాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాని నాయకుడు అని కొనియాడారు. తెలంగాణ బద్ధ వ్యతిరేకి ఎంఐఎంతో కెసిఆర్ దోస్తిని వ్యతిరేకించిన నరేంద్ర, కెసిఆర్ నీచ చరిత్రను ఎండగట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ఆదివారం మాజీ కేంద్ర మంత్రి, టైగర్ ఆలె నరేంద్ర వర్ధంతి సందర్భంగా బండి సంజయ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శులు ప్రేమేందర్‌రెడ్డి, దుగ్యాలన ప్రదీప్ కుమార్‌తో పాటు పలువురు నేతలు నరేంద్రకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఆలే నరేంద్ర, రాంజీగోండు పోరాటాలను స్మరిస్తూ మాట్లాడారు. హిందూ టైగర్ ఎంఐఎం నాయకుల పాలిట సింహస్వప్నం అన్నారు. హైదరాబాద్ కా షేర్ టైగర్, తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన నాయకడు అన్నారు. చిన్నతనంలో జనసంగ్ ద్వారా రాజకీయాల్లోకి చేరి ఫుల్‌టైమర్ పనిచేసిన నాయకుడు అన్నారు. 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి 18నెలల పాటు జైలు జీవితాన్ని అనుభవించారన్నారు. హిందూ వ్యతిరేకులపై జీవితాంతం పోరాడిన యోధుడు, ఎంఐఎం అరాచకాలను ఎదుర్కొంటూ హైదరాబాద్‌లో హిందువులను ఏకం చేస్తూ ఎంఐఎం నాయకులకు సింహస్వప్నంగా నిలిచిన నేత నరేంద్ర అన్నారు. హైదరాబాద్‌లో ఈ రోజు హిందువుల ప్రశాంతంగా ఉన్నారంటూ అనాడు నరేంద్ర, బద్దం బాల్‌రెడ్డి వంటి నాయకుల పోరాటాలే అన్నారు.

ఆదివాసీ గోండు జాతీ ఆరాధ్యదైవం రాంజీ గోండు వర్ధంతిని నిర్వహించారు. గోండు జాతిని వెట్టి చాకిరి నుంచి విముక్తి నుండి కాపాడేందుకు సొంతంగా సైన్యాన్ని తయారు చేసి నిజాం సైన్యాన్ని గడగడలాండిచిన పోరాట యోధుడు అన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే కొమురం భీం, రాంజీ గోండు పోరాటాన్ని, త్యాగాల్ని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తాం అన్నారు. వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చేందుకు కృషి చేస్తాం అన్నారు.

# కొవ్వును కరిగించే మామిడి !



కెలోరీలు చాలా చాలా తక్కువ. చక్కెరలు కూడా. ఇది జీవక్రియలను వేగవంతం చేసి కొవ్వును కరిగిస్తుంది. బరువు తాగ్గాలనుకునేవారు ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలి.

- జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మలబద్ధకం, అజీర్తితో బాధపడేవారు దీన్ని తీసుకుంటే ఈ సమస్యలకు చెక్ పెట్టొచ్చు.

**ఈ రెండు మూడు నెలలు మామిడికాయలతో పచ్చిపులుసు మొదలుకుని ఆవకాయ వరకు ఎన్నో రకాలను చేసుకోవచ్చు. పచ్చిముక్కలకే కారం, ఉప్పు కలిపి తింటామంటారా.. మరెందుకాలస్యం కానీయండి. ఈ కాయ పులుపుతోపాటు బోలెడు పోషకాలనూ అందిస్తుంది.**

- వంద గ్రాముల మామిడికాయలో పిండిపదార్థాలు 15గ్రా. కొవ్వు 04.గ్రా. పీచు 1.6 గ్రా. 0.8 గ్రా. ప్రొటీన్లు ఉంటాయి. లభించే కెలోరీలేమో 60.
- విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ తింటే రోగనిరోధకత పెరుగుతుంది. సాధారణంగా ఈ కాయలు చలవ చేస్తాయి. శరీరం డీహైడ్రేట్ కాకుండా చూస్తాయి.
- మామిడి పండుతో పోలిస్తే కాయ నుంచి వచ్చే
- కొందరు గర్భిణుల్లో వాంతులు, వికారం చూస్తుంటాం. ఇలాంటి ఇబ్బంది ఉన్నవారు మామిడి ముక్కలను తింటే ఫలితం ఉంటుంది.
- మామిడికాయలో విటమిన్-ఎ, సిలతోపాటు మెగ్నీషియమూ ఎక్కువే. ఇది శరీరంలోని వ్యర్థాలను తొలగించి చర్మం, జుట్టును వెరిపిస్తుంది.
- పచ్చికాయలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తాయి. ఈ కాయలో విటమిన్-బి3 పుష్కలంగా ఉంటుంది. నియాసిన్‌గా పిలిచే ఈ పోషకం గుండె జబ్బుల నుంచి దూరం చేస్తుంది.
- కచ్చా ఆమ్‌లో క్యాల్షియమూ ఎక్కువే. ఇది దంతాలకు కావాల్సిన శక్తిని ఇస్తుంది. మామిడి కాయ ముక్కలను తరచూ తింటుంటే చిగుళ్ల నుంచి రక్తం కారడం తగ్గి దంతాలు ఆరోగ్యంగా మారతాయి. ❑

# గ్రామీణ విద్యార్థులకు సైన్స్‌ని చేరువచేసి..

**నింగిలోని తారలని నేలపైకి తెచ్చే నక్షత్రశాలలంటే ఇష్టపడని పిల్లలుంటారా? కానీ ఎంతమంది చిన్నారులకి ప్లానిటోరియాలని చూసే అవకాశం కలుగుతోంది? గ్రామీణ విద్యార్థులకీ సైన్స్‌ని చేరువచేయాలన్న లక్ష్యంతో సంచార సైన్స్ ల్యాబులు, నక్షత్రశాలలు ఏర్పాటు చేస్తూ 13 లక్షల మంది చిన్నారులకు దగ్గరయ్యారు నళిని అపరంజి. గూర్చి తెలుసుకుందాం.**



ఒకప్పుడు ఊరికి దూరంగా బడి ఉండేది. దాంతో మైళ్ల దూరం నడవాల్సిందే ఇప్పుడు ఊరికో బడి. కానీ వాళ్లలో ఎంతమంది పిల్లలకు నాణ్యమైన సైన్స్ పాఠాలు, అంతరిక్ష పరిజ్ఞానం అందుతున్నాయి. ఆ చిన్నారులందరికీ నక్షత్రాలు, గ్రహాలను దగ్గర నుంచీ చూపించాలన్నది నా కల. మాది బెంగళూరు దగ్గర హుబ్లీ. నాన్న ప్రభురాజ్ అపరంజి సిఎ. అమ్మ పద్మజ గృహిణి. మేమిద్దరం ఆడపిల్లలం. నేను సిఎ చదివా. దినేష్‌తో వివాహమయ్యాక లండన్ వెళ్లిపోయా. పదేళ్ల తర్వాత ఇండియా వచ్చాక.. ఇక్కడి పిల్లలకోసం ఏదైనా చేయాలనుకున్నా. దాంతో మావారితో కలిసి వర్నాల్ టెక్నాలజీ పేరుతో గ్రామీణ విద్యార్థులకు కెరియర్‌పై అవగాహన, ఉన్నత విద్యకు కావాల్సిన శిక్షణ ఇచ్చేవాళ్లం. అలా కుగ్రామాలకు వెళ్ళినప్పుడు పిల్లలు సైన్స్‌లో ఎంత వెనుకబడ్డారో అర్థమైంది. లండన్‌లో పిల్లలకు ఖగోళశాస్త్రం తేలిగ్గా అర్థమవడానికి తరగతులు తీసుకోవడం చూసి, మన దేశంలోనూ ప్రయత్నించాలనుకున్నా.

**ఒక్కొక్కటి రూ.కోటి ఖర్చుతో...** 2017 'తారే జమీన్ పర్' స్టార్టప్‌ను ప్రారంభించా. సంచార ప్లానిటోరియం రూపకల్పన.. దేశవ్యాప్తంగా ప్రదర్శనలు మా లక్ష్యం. కర్ణాటక ఐటి విభాగం నిర్వహించిన ఎలివేట్ 100 ప్రోగ్రాంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైంది అంకుర సంస్థ. దాంతో మొబైల్ ప్లానిటోరియంల తయారీకి రూ.30 లక్షల నిధులు కేటాయించింది. మావారికి సైన్స్‌పై పట్టుంది. దాంతో ఇద్దరం కలిసి పనిచేయాలనుకున్నాం. ఎల్అంట్‌టీ, టివిఎస్ గ్రూపు ఇన్ఫోటెక్, కలరి క్యాపిటల్ వంటి సంస్థల నుంచి సిఎస్ఆర్ నిధులు అందుకొని తయారీ ప్రారంభించాం. మొదటి సారి బెంగళూరు దగ్గరున్న చిక్ బళ్లాపుర్ గ్రామంలో పిల్లలకు మొబైల్ ప్లానిటోరియంలో షోవేశాం. వాళ్ల ఆనందం చూడాలి. చాలా సంతోషమేసింది. ఇది విజయ వంతం కావడంతో ప్రభుత్వం మరిన్ని ప్లానిటోరియాల తయారీకి నిధులు కేటాయించింది. ఈ వ్యాన్‌లో కంప్యూటర్లు, వ్యాన్, ప్రొజెక్టర్, జనరేటర్, సోలార్. జిపిఎస్ అనుసంధానమై.. మా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో పనిచేస్తాయి. ఒక్కోవాహనం తయారీకి రూ.కోటి వ్యయం. మా బృందం వీటిని నిర్వహిస్తుంది. ప్రతి గ్రామానికీ వెళ్లి ప్రభుత్వ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సహకారంతో వీటిని ఏర్పాటు చేస్తాం. ఇప్పటి వరకు మొత్తం 12 వాహనాలు తయారుచేశాం. 6 వేల గ్రామాల్లో.. 10వేల పాఠశాలల్లో 13 లక్షలమంది చిన్నారులు ఈ మొబైల్ వాహనాలు అందించిన సేవలని అందుకున్నారు.



**దేశం మొత్తం తిరుగుతున్నాం....** సైన్స్‌పై అవగాహన పెంచడానికి 2020లో మొబైల్ సైన్స్ ల్యాబులనీ రూపొందించాం. 5-12వ తరగతి విద్యార్థులు భౌతిక, రసాయన, జీవ శాస్త్రం ప్రయోగాలు చేయగలిగేలా సౌకర్యం కల్పించాం. ఇక్కడ రోబోటిక్స్, డ్రోన్స్‌పై అవగాహన పొందొచ్చు. ఇప్పటివరకు 5 సంచార ల్యాబులు తయారుచేశాం. కర్ణాటక, మహారాష్ట్ర, కశ్మీరు, కార్గిల్, లద్దాక్‌లోని గ్రామాలకు వెళ్లి సేవలు అందించాం. అప్పుడే పులొచ్చి వెళ్లింది... మైసూరు రాజకుంబానికి చెందిన త్రిషికాకుమారి గత నెలలో నాగరపల్లి అటవీప్రాంతంలోని 180 మంది గిరిజన చిన్నారులతో ఒకరోజు గడిపారు. అక్కడ మా ప్లానిటోరియంని ప్రదర్శించాం. 2 రోజులముందే అక్కడ ఒక చిన్నారిని పులి చంపేసింది. దాంతో కార్యక్రమం ముగిసేవరకూ భయపడ్డా. కశ్మీర్,కార్గిల్, బారాముల్లా, ఉరి వంటి ప్రాంతాల్లోనూ ఎన్నో ఇబ్బందులు.కానీ పిల్లల కళ్లల్లో కనిపించే ఆనందం ముందు ఇవన్నీ ఎంత? వాళ్లని పెద్దయ్యాక ఏమవుతారని అడిగితే సైంటిస్టవుతా, రాకెట్ పంపుతా, అంతరిక్షానికి వెళతా అనే వారి సమాధానాలే నాకు తృప్తినిస్తాయి. హైదరాబాద్ జరిగిన టై గ్లోబల్ సమిట్ పోటీల్లో మా అంకురం రూ.30 లక్షలు నగదు బహుమతిని అందుకుంది. ❑

# శీతల పానీయాలతో జాగ్రత్త



**వేసవిలో కూల్ డింక్స్ తాగనివారు అరుదుగా ఉంటారు. సరదగా బయటకు వెళ్లినా ఇంట్లోకి బంధువులు వచ్చినా.. చాలామంది కూల్ డ్రింగ్స్ తప్పనిసరిగా తాగుతుంటారు. తియ్యతియ్యగా.. చల్లచల్లగా.. ఉండే ఈ శీతల పానీయాలు ఆరోగ్యానికి మంచిది కాదు.**

**వీటి వల్ల కలిగే అనర్థాలేంటో తెలుసా?**

- కూల్‌డ్రింక్స్‌లో స్వీట్ సోడా ఎక్కువగా ఉంటుంది. సాధారణంగా రుచి కోసమే ఎక్కువ మంది శీతల పానీయాలు తాగుతుంటారు. వీటి వల్ల ఎలాంటి ఉపయోగం ఉండకపోగా.. ఆరోగ్యానికి హాని చేస్తాయి.
- మీరు తాగే కూల్ డ్రింక్స్‌లో అత్యధిక స్థాయిలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.
- ఓ అధ్యయనం ప్రకారం కూల్ డ్రింక్స్ తాగిన వారిలో ఒబెసిటీ (ఊబకాయం) సమస్యలు పెరుగుతాయి.
- కూల్ డ్రింక్స్ ఎప్పుడో ఒకసారి తాగితే పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ తరచూ తాగితే గుండె సంబంధ వ్యాధులు కూడా వస్తాయి.
- శీతల పానీయాలతో ఎసిడిటీతో పాటు జీర్ణ సంబంధ సమస్యలు కూడా వచ్చే ప్రమాదముంది. గ్యాస్ట్రిక్ సమస్యలతో ఇబ్బంది పడతారు.
- కూల్ డ్రింక్స్ ఎక్కువ తాగే వారిపై సర్వే చేయగా.. వారిలో ఎక్కువ మంది అనారోగ్య సమస్యలకు గురయినట్లు అధ్యయనంలో తేలింది. అందుకే కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండడం మంచిది. ❑

# వేసవి నుండి రక్షణ కోసం

**రోజు రోజుకు ఎండలు ఎక్కువవుతున్నాయి. వాతావరణంలో తేమ పెరగడం కూడా చర్మం, కురుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. కాబట్టి వేసవికి తగ్గట్టుగా స్కిన్‌కేర్‌లో మార్పులు చేసుకోవాలి. వేడి నుంచి రక్షణ కోసం వైద్య నిపుణులు సూచిస్తున్న జాగ్రత్తలివి..**



- తేలికైన క్లీన్సర్‌తో చర్మాన్ని రోజుకు రెండు సార్లు శుభ్రం చేసుకోవాలి.
- దుస్తులు వేసుకొనే ముందు చర్మం తడిగా లేకుండా చేసుకోవాలి. డస్టింగ్ పౌడర్ చల్లుకుంటే అది మిగిలిపోయిన తేమను పీల్చుకుంటుంది. దాంతో ఫంగల్ ఇన్‌ఫెక్షన్ల సమస్య ఉండదు.
- ఎండలో బయటకు వెళ్లేముందు సన్‌స్క్రీన్ తప్పనిసరిగా రాసు కోవాలి. ముఖానికి మాస్క్ పెట్టుకున్న చోట సన్‌స్క్రీన్ రాసుకోకున్నా పర్లేదు.
- గాలి దూరని షూ, చెప్పులను ఎక్కువ సమయం వేసుకుంటే ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. అందుచేత పాదాల మీద డస్టింగ్ పౌడర్ చల్లుకున్న తరువాతే సాక్సులు, షూవేసుకోవాలి. ఈ జాగ్రత్తతో పాటు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరిస్తే వేసవిలో రక్షణ లభిస్తుంది. ❑

# ఫ్రిజ్‌లో వీటిని ఒకేచోట పెట్టొద్దు !

**ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలు, మాంసం.. అన్నీ ఒకచోట సర్దేస్తుంటాం. అయితే అలా చేయడం ఆరోగ్యానికి చేటు చేస్తుందంటున్నారు నిపుణులు. అందుకే ఈ జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అంటున్నారు.**

- వంట మొదలు పెట్టడానికి ముందు చేతుల్ని సబ్బుతో కడుక్కోవడం అలవాటు చేసుకోవాలి.



మాంసాన్ని మరో సారి వేడి చేయాలనుకుంటే ఎంత ఉష్ణోగ్రత వరకు వేడి చేస్తే బ్యాక్టీరియా నశిస్తుందో ముందుగా తెలుసుకోవాలి. పండ్లు, కూరగాయలు, మాంసాన్ని.. కట్ చేయడానికి, వండటానికి వేర్వేరు చాకులు, పాత్రలు ఎంచుకోవడం మంచిది.

కూరగాయలు, ఆకుకూరలను ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటిలో కడగడం మంచిది.

- కూరగాయలను ఫ్రిజ్‌లో భద్రపరుస్తున్నప్పుడు ఒక్కో రకాన్ని ఒక్కో కాగితపు సంచిలో ప్యాక్ చేస్తే త్వరగా వడలిపోవు. పండ్లను ఓ అరలో, కూరగాయల్ని మరో దాంట్లో పెట్టడం మంచిది.
- పచ్చి మాంసాన్ని ఫ్రిజ్‌లో పెట్టాలనుకున్నప్పుడు మూత ఉన్న డబ్బాలో ఉండాలి. వండని మాంసం, చేపలు వంటి వాటిని కూరగాయలు, పండ్లకు దూరంగా ఉంచాలి. లేదంటే వాటిపై ఉండే బ్యాక్టీరియా పండ్లు, కూరగాయలకు వ్యాపించి పలు అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది.
- ఒకసారి వండిన ❑

# అవగాహనతోనే ఆర్థికాభివృద్ధి..




**కుటుంబ ఆర్థిక వ్యవహారాలను** చక్కబెట్టగల సమర్థులు మహిళలే అనడంలో ఎలాంటి సందేహం లేదు. వారికి సహజసిద్ధంగానే ఆ శక్తి ఉంటుంది. పొదుపులో మహిళలే ఉత్తమం కానీ.. ఆర్థికాభివృద్ధి సాధించాలంటే పొదుపు చేస్తే చాలదు. పెట్టుబడులు కూడా పెట్టాలి. వివిధ మార్గాల్లో పెట్టుబడులు పెడుతున్న మహిళల సంఖ్య గతంలో కన్నా పెరుగుతోంది. అయితే వీరి సంఖ్య మరింత పెరగాలి. ఎందుకంటే పొదుపు చేస్తే రాబడి తక్కువగా ఉంటుంది. అదే పెట్టుబడి పెడితే రాబడి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పెట్టుబడుల గురించి మహిళలు అవగాహన పెంచుకుంటే పరిపూర్ణ ఆర్థిక స్వాతంత్ర్యం సంపాదించినట్లే ప్రస్తుతం ఆదాయమ మార్గాలు కూడా మెండుగానే ఉన్నాయి. కాబట్టి సంపాదన పొదుపుతో పాటు పెట్టుబడులు పెట్టే స్థాయికి కూడా స్త్రీ ఎదిగినప్పుడే సంపూర్ణ ఆర్థిక సాధికారత సొంతమవుతుంది. ఈ క్రమంలో తీసుకునే ప్రతి నిర్ణయాన్నీ తానొక్కరే కాకుండా తమ కుటుంబ సభ్యులతో అంటే భర్త, పిల్లలతోనూ చర్చించి తీసుకోవడం మంచిది. ఇలా పిల్లల్నీ ఈ విషయంలో భాగం చేయడం వల్ల వారికీ చిన్నతనం నుంచే ఆర్థిక విషయాలు అర్థమవుతాయి. పొదుపు మదుపుల గురించి కూడా తెలుస్తుంది. ❑

# పిల్లలకు టేబుల్ మ్యానర్స్ నేర్పాలి

**సాధారణంగా రెండు లేదా మూడేళ్ల లోపు వయసున్న పిల్లలకు తల్లులే ఆహారం తినిపిస్తూ ఉంటారు. అయితే ఆ తర్వాత మాత్రం పిల్లలు వారంతట వారే ఆహారం తినేలా ప్రోత్సహిస్తాం. ఈ క్రమంలోనే వారికి డైనింగ్ టేబుల్ దగ్గర పాటించాల్సిన కొన్ని పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా నేర్పించాలి.**

**కూర్చోవడం ఇలా...** డైనింగ్ టేబుల్‌పై అందరూ కలిసి భోజనం చేసేటప్పుడు పిల్లల్ని కూడా భాగస్వాముల్ని చేయాలి. వారు కూర్చోవడానికి వీలుగా కుర్చీలో ఏవైనా కుషన్స్ వంటివి వేయాలి. లేదా ప్రత్యేకించి పిల్లల కోసం సౌకర్యవంతంగా తయారు చేయించిన కుర్చీ ఏర్పాటుచేసినా మంచిదే. అయితే డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చునే ముందు కుర్చీని శబ్దం వచ్చేలా జరపకూడదని వారికి తెలియజేయాలి. ఒకవేళ వారు కుర్చీని టేబుల్‌కి దగ్గరగా జరుపుకోవడానికి వీల్లేకపోతే.. మీరే నెమ్మదిగా జరిపే ప్రయత్నం చేయాలి. ఈ క్రమంలో కొంతమంది పిల్లలు టేబుల్ ఎక్కి కూర్చుంటుంటారు. 2. ఆహారం తీసుకునే విధానం... టేబుల్ దగ్గర కూర్చున్న తర్వాత ప్లేట్లో ఎంత ఆహారం పెట్టుకోవాలి? ఏ విధంగా తినాలి..? మొదలైన విషయాలు కూడా సునిశితంగా వారికి ఒకటికి రెండుసార్లు వివరించాలి. ప్లేటును ఆహారంతో నింపేయడం కాకుండా కొద్ది కొద్ది మొత్తాల్లో ఆహారం పెట్టుకొని బాగా నమిలి తినే విధానం వారికి అలవాటు చేయాలి.

**వేటిని దేనికి ఉపయోగించాలి? ....** డైనింగ్ టేబుల్‌పై స్పూన్లు, చాకులు, ఫోర్క్‌లు.. ఇవన్నీ ఓ హోల్డర్‌లో వేసి ఉంచడం సహజం. ఆహారం తీసుకునే క్రమంలో వేటిని దేనికి ఉపయోగించాలి? వాటిని ఏ విధంగా పట్టు కుంటే సౌకర్యవంతంగా ఉంటుందో కూడా వారికి నేర్పించాలి. ఉదాహరణకు.. కాస్త పెద్ద పరిమాణంలో ఉన్న స్పూన్‌ను సలాడ్స్ తినడానికి, చిన్న పరిమాణంలో ఉన్న స్పూన్‌ను ఐస్‌క్రీమ్స్, స్వీట్స్, వంటివి తినడానికి ఉపయోగించాలని చిన్నారులకు చెప్పాలి. ప్లేట్లో తినడం సరిగ్గా రాక.. చుట్టూ ఆహారం పడేస్తుంటారు. కాబట్టి వారికి ముందుగా గిన్నెలో తినడం నేర్పించి.. ఆ తర్వాత ప్లేట్లో తినే విధానాన్ని అలవాటు చేయాలి. ఈ క్రమంలో ప్లీజ్, థాంక్యూ.. వంటి పదాలు వారికి అలవాటు చేయాలి. ఫలితంగా బయట రెస్టారెంట్లకు వెళ్లినప్పుడు కూడా పిల్లలు హుందాగా, వినయంగా నడుచుకునే అవకాశం ఉంటుంది.



**భోజనం ముగిసిన తర్వాత...** భోజనం పూర్తయిన తర్వాత ప్లేట్‌లో చేతులు కడగకుండా జాగ్రత్తగా కిందకు దిగి సింక్ లేదా వాష్ బేసిన్ దగ్గరకు వెళ్లి శుభ్రం చేసుకోవడం నేర్పించాలి. అలాగే పిల్లలకు తిన్న తర్వాత ప్లేట్ తీయండం లేదా వాటిని వాష్ చేయడం వంటి అలవాట్లు వారు ఎదుగుతున్న కొద్దీ నేర్పించడం కూడా మంచిదే. ఫలితంగా ఎవరిపైనా ఆధారపడకుండా తమ పనులు తామే చేసుకునే స్వభావం వారికి అలవడుతుంది. ❑

# తొక్క తీయకుండానే తింటే..

**చాలా సందర్భాల్లో కూరగాయలు, పండ్లను చెక్కు తీసి మరీ తింటుంటాం.. అయితే కొన్నింటికి చెక్కు తీయాల్సిన అవసరమే లేదంటున్నారు నిపుణులు.**



**క్యారట్లు ..** వీటిని శుభ్రంగా ఒకటికి రెండు సార్లు కడిగితే గనుక అసలు చెక్కు తీయాల్సిన అవసరమే లేదు. ఈ చెక్కులోనే సంపూర్ణ ఆరోగ్యానిక అవసరమైన కొన్ని రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయని నిపుణులు సూచి స్తున్నారు.

**బంగాళా దుంపలు..** వీటిని చాలా వరకు చెక్కు తీసేసి వాడుతుంటాం కానీ బంగాళాదుంపలో ఉండే పీచు, కొన్ని రకాల విటమిన్లు, ఖనిజాల్లో దాదాపు ఇరవై శాతం దాకా చెక్కులోనే ఉంటాయట. అందుకే చెక్కు తీయకుండా వాడితే మంచిదని



నిపుణులు సూచిస్తున్నారు. అయితే వాడే ముందు..బాగా శుభ్రం చేయడం వల్ల దానికున్న మట్టి తొలగి పోతుంది. అలాగే చిలగడదుంపనూ చెక్కు తొలగించకుండే తినడం మంచిదం టున్నారు నిపుణులు. ఇందులోనూ విటమిన్ 'సి', పొటాషియం, బీటా కెరోటిన్.. లాంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.

**కీరదోస..** దీన్ని కూడా శుభ్రంగా కడిగి వీలైనంత వరకు చెక్కుతో సహా తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో రోగనిరోధక శక్తి పెంచే యాంటీ ఆక్సిడెంట్లు , పీచు ఉంటాయి. ఈ రెండు



పోషకాలు మలబద్ధకాన్ని నివారిస్తాయి. అలాగే జీర్ణ సంబంధిత సమస్యల్ని దూరం చేస్తాయి.

**యాపిల్స్..** ఈ పండును చెక్కుతో సహా తినడం వల్ల అరగడానికి ఎక్కువ సమయం పడుతుందని, పైగా పొట్టుపై మైనపు పూత ఉంటుందని.. అందుకే తీసేయడమే మంచిదని చాలామంది అభిప్రాయం. కానీ ఇందులోనే పీచు ఎక్కువగ ఆఉంటుంది. అదే పొట్ట నిండిన భావనను కలిగిస్తుంది. అరుగుదలకు తోడ్ప డుతుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్ 'సి'తో పాటు కొన్ని రకాల



పోషకాలు క్యాన్సర్ కారకాలతో పోరాడతాయి. అయితే ముందుగా యాపిల్‌పై ఉండే మైనపు పూత తొలగిపోయేలా రుద్ది మరీ కడగడం మర్చి పోవద్దు. అయితే.. అన్నిట్లోనూ కాలుష్యం పెరిగిపోతున్న ఈ రోజుల్లో పండ్లు, కూరగాయలను తినేముందు శుభ్రంగా కడగడం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోకండి. ❑

# దేవుడు అనుగ్రహించాడు..

ఆధ్యాత్మికం

**కబీర్‌దాస్ తాను** నేసిన పొడవైన వస్త్రాన్ని అమ్మడానికి పొరుగూరు వెళ్లాడు. దారిలో ఎదురైన వ్యక్తి తన పేదరికాన్ని వివరించి, ఆ వస్త్రాన్ని తనకిమ్మన్నాడు. దాన్ని కత్తిరించి కొంత ఇస్తానంటే కాదు. పూర్తిగా కావాలన్నాడు. అతడి పేదరికానికి జాలిపడి కబీర్ మొత్తం ఇచ్చేశాడు. నిజానికి వస్త్రాన్ని అమ్మిన పైకంతో ఇంటికి సరుకులు తీసుకెళ్లాలి. కానీ దాన్ని ఉచితంగా ఇచ్చేయడంతో చేతిలో పైసా లేదు. కుటుంబమంతా వస్తులుండాల్సిందే. తన పరిస్థితి తనకే అగమ్యగోరంగా అనిపించింది. ఇంటికి వెళ్లి వాళ్ల దీన ముఖాలు చూడలేక వీధిలోనే అరుగు మీద పడుకుని దేవుణ్ని స్మరించసాగాడు. సరిగ్గా అప్పుడే ఒక వ్యక్తి ఎడ్ల బండి నిండా సరుకులు తీసుకుని కబీరు ఇంటికి వచ్చాడు. తమ కొడుకు అప్పు చేయడు. దానధర్మాలను స్వీకరించడు. మరి ఇవన్నీ ఎలా వచ్చాయని కబీరు తల్లి దండ్రులు నీమా, నీలూ ఆశ్చర్యపోయారు. 'అయ్యా దైవదర్శనం. ఉదారంగా సంపదలు ఇస్తానంటే కబీరు వద్దన్నాడు. ఎంతో బతిమాలిన మీదట ఈ సరుకులు స్వీకరించడానికి ఒప్పుకున్నాడు అని చెప్పి అక్కణ్ణించి వెళ్లిపోయాడు. కాసేపటికి కబీరు ఇంటికి వచ్చాడు. జరిగింది విన్నాక. అది దైవలీల అని అర్థమైంది. పరమాత్ముడు తనను అనుగ్రహించాడని సంతోషించాడు. కాలమంతా దైవచింతనకు, సంకీర్తనలకు వినియోగించాడు. ❑

ఆట



# గుజరాత్ టైటాన్స్‌పై కోల్‌కతా

# సూపర్ విక్టరీ

## ఐదు వికెట్ల తేడాతో టైటాన్స్ ఓటమి

## ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రింకూసింగ్

**అహ్మదాబాద్:** ఇండియన్‌ప్రీమియర్ లీగ్ 2023లో పెనుసంచలనాలు నమోదవుతున్నాయి. ఎవరూ ఊహించని ఫలితాలు వస్తున్నాయి. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కోల్‌కత్తా నైట్‌రైటర్స్ విజయం సాధించాలంటే చివరి ఓవర్‌లో 29 పరుగులుకావాలి. ఈ క్రమంలో రింకూసింగ్ సంచలన తీరుతో చెలరేగాడు. యశ్‌దయాల్‌వేసిన చివరి ఓవర్‌లో సిక్సర్ల వర్షం కురిపించాడు. తొలి బంతికి ఉమేష్‌యాదవ్ సింగిల్ తీసి రింకూ సింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. తర్వాత ఐదు బంతులను వరుసగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతేకాకుండా ఓడిపోయే మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయాన్ని అందుకుంది. అప్పటివరకూ విజయంపై ధీమాతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ఒక్కసారిగా బిక్కమొహం వేసింది. రింకూసింగ్ 21 బంతుల్లో 48 పరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. కెకెఆర్‌కు సూపర్ విక్టరీని అందించాడు. 205 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్ జట్టుకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫామ్‌లో ఉన్న గుర్బాజ్ 15, తొలిమ్యాచ్ ఆడుతున్న జగదీశన్ ఆరు పరుగులతో వెంట వెంటనే ఔట్ అయ్యారు. ఈ దవలో ఇంపాక్ట్‌ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లో 83 పరుగులుచేసాడు. ఎనిమిది ఫోర్లు ఐదు సిక్స్‌లతో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ నితీష్‌రాణా 29 బంతుల్లో 45పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు మూడు సిక్స్‌లతోకలిపి మూడో వికెట్‌కు 100 పరుగులుజోడించాడు. అక్కడినుంచి కెకెఆర్ వరుస వికెట్లు నష్టపోయింది. రస్సెల్ ఒకే ఒక్కపరుగుతో మరోసారి నిరాశపరిచాడు. 17వ ఓవర్‌వేయడానికి వచ్చిన రషీద్‌ఖాన్ ఐపిఎల్ 2023లో తొలి హ్యాట్రిక్‌నమోదుచేసాడు. వరుసబంతుల్లో రస్సెల్, సునీల్‌నరైన్, శార్దూల్ ఠాకూర్‌లను పరుగులులేకుండానే పెవిలియన్‌కుపంపించాడు. దాంతో కెకెఆర్ ఆశలు ఆవిరయ్యాయి. రింకూ సింగ్ చివరి ఓవర్‌లో సిక్సర్లమోత మోగించి ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించాడు. అంతకుముందు బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 204 పరుగులుచేసింది. విజయ్‌శంకర్ 24 బంతుల్లో 63 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు ఐదు సిక్సర్లతో రెచ్చిపోయి ఆడాడు. మరో బ్యాటర్ సాయిసుదర్శన్ కూడా తన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. మరోసారి అర్థసెంచరీతోమెరిసాడు. 38 బంతుల్లో 53 పరుగులతోకీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెకెఆర్‌బౌలర్ సునీల్‌నరైన్ మూడు వికెట్లతో రాణించాడు. అనారోగ్యంతో ఉన్న హార్థిక్ పాండ్యాకు గుజరాత్ టైటాన్స్ రెస్ట్ ఇచ్చింది. తాత్కాలిక కెప్టెన్‌గా టాస్‌కు రషీద్‌ఖాన్ వచ్చాడు. ముందుజాగ్రత్తగానే పాండ్యాకు రెస్ట్ ఇచ్చినట్లు తర్వాత మ్యాచ్‌కు హార్థిక్ తిరిగిజట్టుతోకలుస్తాడని రసీద్‌ఖాన్ స్పష్టంచేసాడు.

## రింకూసింగ్ విధ్వంసంతో కెకెఆర్‌కు రికార్డ్

**అహ్మదాబాద్:** టి20 మ్యాచ్‌లో ఉండే మజా ఎలా ఉంటుందో కెకెఆర్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ రుచిచూపించింది. ఊహకందని మలుపులతో ఎవరి ఊహకందని విధంగా సాగిన మ్యాచ్‌లో కెకెఆర్ అద్భుత విజయం నమోదుచేసింది. అసాధ్యాన్ని సుసాధ్యంచేసి రియల్ హీరోగా నిలిచాడు రింకూసింగ్. ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టి ఐపిఎల్ చరిత్రలో కెకెఆర్‌కు మరిచిపోలేని విజయం తెచ్చాడు. 18 ఓవర్లు ముగిసేసరికి కెకెఆర్‌స్కోరు ఏడు వికెట్ల నష్టానికి 162 పరుగులుగా ఉంది. కెకెఆర్



గెలవాలంటే 12 బంతుల్లో 43పరుగులు కావాలి. జోషువా లిటిల్‌వేసిన 19వ ఓవర్‌లో ఒక సిక్స్, ఫోర్‌సాయంతో 12 పరుగులు వచ్చాయి. దీనితో కెకెఆర్‌కు చివరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం అయ్యాయి. యష్‌దయాల్‌వేసిన చివరి ఓవర్ తొలి బంతిని ఉమేస్‌యాదవ్ సింగిల్‌తీసి రింకూసింగ్‌కు స్ట్రైక్ ఇచ్చాడు. అక్కడినుంచే రింకూ విధ్వంసం చేసాడు. ఎదుర్కొన్న రెండు బంతులు సిక్సర్లుగా మలిచాడు. అయినా కెకెఆర్‌కు గెలుపు కష్టమే. కానీ చివరి మూడు బంతులను కూడా ఐదు సిక్సర్లుగా మలిచి కెకెఆర్‌కు చరిత్రలో గుర్తుండే విజయం అందించాడు. ఈ క్రమంలో రింకూ సింగ్ 21 బంతుల్లోనే 48 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అయితే 17వ ఓవర్‌లో రషీద్ ఖాన్ హ్యాట్రిక్‌నమోదుచేసి గుజరాత్‌వైపు మ్యాచ్‌ను టర్న్‌చేసాడు. యశ్‌దయాల్ చివరి ఓవర్‌లో చెత్తగాబౌలింగ్‌చేసి ఓటమికి కారణం అయ్యాడు. అంతకుముందు ఇంపాక్ట్ ప్లేయర్గఆ వచ్చిన వెంకటేశ్ అయ్యర్ 40 బంతుల్లోనే 83 పరుగులుచేసి కెకెఆర్ విజయానికి బాటలువేసాడు.



స్టేడియంలో బాక్సర్ నిఖత్ తదితరులు



ఆదివారం ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్- పంజాబ్ కింగ్స్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న అభిమానులు

# ఇలా ఐతే ఐపిఎల్‌లో ఆడొద్దు!

## వార్నర్‌కు సెహ్వాగ్ వార్నింగ్



**ముంబయి:** ఐపిఎల్‌లో సన్‌రైజర్స్‌ను ఛాంపియన్లుగా నిలిపిన ఆసీస్ టాప్ బ్యాటర్ డేవిడ్ వార్నర్‌ప్రస్తుత సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కి ఇప్పటివరకూ ఒక్క విజయం కూడా సాధించలేకపోయాడు. రెగ్యులర్ సారథి రిషబ్‌పంత్ రోడ్డుప్రమాదానిక ఇగురై ఈసీజన్‌కు దూరం కావడంతో వర్నార్‌కు జట్టు పగ్గాలు అప్పగించారు. బ్యాటింగ్‌లోనూ మునుపటి దూకుడు కనిపించడంలేదనే విమర్శలువచ్చాయి. తాజాగా రాజస్థాన్‌చేతిలోను 57 పరుగుల తేడాతో ఢిల్లీ కేపిటల్స్ ఓటమి చవిచూసింది. వార్నర్‌రాజస్థాన్‌మీద 55 బంతు ల్లో 65 పరుగులుచేసాడు. ఈ క్రమంలో డేవిడ్ వార్నర్ ఆటతీరు నాయకత్వంపై టీమిండియా మాజీ వీరేంద్రసెహ్వాగ్ తీవ్ర విమర్శలుచేసాడు. వేగంగాపరుగులు చేయకపోతే మాత్రం ఐపిఎల్‌లో ఆడొద్దని సూచించాడు. డేవిడ్ వార్నర్‌కు చెప్పాల్సిన సమయం ఇదేనని భావిస్తున్నట్లు చెప్పిన సెహ్వాగ్ మరింతగా హెచ్చరిస్తూ ఉత్తమ ఆటతీరు చూపించాలని, 25 బంతుల్లో 50 పరుగులుచేయాలేకానీ మరి నిదానంగా ఆడకూడదన్నాడు. యువబ్యాటర్ యశస్విజైస్వాల్‌ను చూసి నేర్చుకోమని సలహా ఇచ్చాడు. కేవలం పాతికబంతుల్లోనే అర్థసెంచరీచేసాడు. అలా ఆడలేకపోతే వార్నర్ నువ్వు ఇక్కడికి రావొద్దని, ఐపిఎల్‌లో ఆడొద్దని చెపుతానన్నాడు. డేవిడ్ వార్నర్ 55 బొంతుల్లో 65 పరుగులుచేసేకన్నా 30ల్లోనే ఔట్ అయితే జట్టుకు మేలు కలుగుతుందని అన్నాడు. వెనుక ఉన్న రోవ్‌మన్ పావెల్, ఇషాన్‌పోరెల్‌లు కొంతముందొచ్చి ఆడే ఛాన్స్ ఉంటుందని, అపుడు ఫలితాలు మారే ఛాన్స్‌కూడా ఉంటుందని అన్నాడు. భారీ హిట్టింగ్‌చేయల బ్యాటర్లకు తగినన్ని బంతులు వదిలేస్తే జట్టును గెలిపిస్తారని అన్నారు. అనుభవం ఉండి కూడా డేవిడ్ వార్నర్ నిదానంగా ఆడటాన్ని భారత మాజీ ఆటగాడు రోహన్ గవాస్కర్ కూడా అభ్యంతరం తెలిపాడు. ఆరువేలకుపైగా పరుగులుచేసిన సీనియరేనా ఇలా ఆడుతున్నాడని అనిపించేలా ఉందని తీవ్రస్వరంతో హెచ్చరించాడు.

## ధోనీ పాదాలను తాకిన వాంఖడే ఉద్యోగి!

**ముంబయి:** ఐపిఎల్ ఆరంభ వేడుకల్లో అరుదైన సంఘటనలు చాలా జరిగాయి. ధోనీని చూడగానే ఆనాడు ప్రముఖ బాలివుడ్ సింగర్ ఆరిజిత్‌సింగ్ ఆతని పాదాలు తాకాడు. ధోనీ ఆతడిని లేపి కౌగలించుకున్నాడు. ఇందుకు సంబంధించిన విడియో, ఫో టోలు వైరల్ అయ్యాయి. ధోనీ ఆడుతున్నరోజుల్లో కూడా చాలా మంది ఫ్యాన్స్ మైదానంలోకి దూసుకొచ్చిమరీ ధోనీ పాదాలు తాకిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఐపిఎల్ 16వ సీజన్ ఆటగాడిగా ధోనీకి చివరి ఐపిఎల్ అని వార్తలు వస్తున్నాయి. వచ్చే ఏడాదినుంచి ఐపిఎల్ ఆడటంలేదన్న వార్తలు వినిపిస్తున్నాయి. చెన్నై ఏజట్టుతో మ్యాచ్ ఆడుతున్నా ఫ్యాన్స్ ధోనీ ఆటచూసేందుకు ఇష్టపడతారు. ఆతడు మైదానంలోకిరావాలని డిమాండ్‌చేస్తారు. తాజాగా వాంఖడేలో కూడా అదేజరిగింది. దోనీ మ్యాచ్‌లో ఉన్నపుడే వాంఖడే స్టేడియంలోకి వచ్చి గ్రౌండ్ సిబ్బంది ఒకరు ఆయన కాళ్లపై పడ్డాడు. క్రికెట్‌కు వీడ్కోలు చెప్పవద్దని, మళ్లీమళ్లీ స్టేడియంలోకిరావాలని పదేపదే కోరాడు. వియ్‌వాంట్ ధోనీ అంటూ గ్రౌండ్ సిబ్బందికూడా ఫ్యాన్స్‌తోకలిసి నినాదాలుచేసారు. దీనితో ఆతని అభిమానానికి ఫిదా అయిన ధోనీ ఆతడిని ఆలింగనంచేసుకున్నాడు.





## సిఎస్కే జట్టుకు గాయాల షాకులు!

**చెన్నై:** నాలుగుసార్లు ఐపిఎల్ ఛాంపియన్ అయిన చెన్నై సూపర్ కింగ్స్ ఈసీజన్‌లో గాయాల బెడద వెంటాడుతోంది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్ సందర్భంగా హ్యాంస్ట్రింగ్ ఇంజూరీ తిరగబెట్టడంతోరూ.14 కోట్లతో కొనుగోలుచేసిన ఆటగాడు దీపక్ చాహర్ లీగ్‌లో తర్వాత మ్యాచ్‌ల్లో కొనసాగడం అనుమానంగా మారుతోంది. తాజాగా మరో ఆటగాడు రూ.16.25 కోట్ల ప్లేయర్ బెన్‌స్టోక్స్ బొటనవేలి గాయంకారణంగా వారంరోజులు లీగ్‌కు దూరంగా ఉంటాడని తెలుస్తోంది. సిఎస్కే మేనేజ్‌మెంట్ చాహర్ నాలుగైదు మ్యాచ్‌లకే దూరంగాఉంటాడని చెపుతున్నప్పటికీ ఆతని గాయం తీవ్రత అధికంగా ఉందని సమాచారం. చాహర్ ఇదే గాయం కారణంగా గతసీజన్‌మొత్తానికి దూరమైన నేపథ్యంలో ఈసీజన్‌పరిస్థితి ఏమోనని సిఎస్కే యాజమాన్యం ఆందోళన చెందుతోంది. చాహర్ గురించే తలలుపట్టుకుంటున్న సిఎస్కేకు బెన్‌స్టోక్స్ మరో స్ట్రోక్ ఇచ్చాడు. అంతేకాకుండా కోట్లుపోసి కొనుగోలుచేసి నమరో ఆటగాడు మొయిన్ ఆలీకూడా ఆనారోగ్యంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆతడుతదుపరి మ్యాచ్‌లకు దూరమైతే సిఎస్కే విజయావకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ టెన్షన్స్‌మధ్య ముంబైతో మ్యాచ్‌లో రహానె రాణించడం ఒక్కటే సిస్కేకు ఊరటనిచ్చింది.

# రూ.1.25 లక్షల కోట్లకు దమానీ టర్నోవర్!

**ముంబై, ఏప్రిల్ 9:** రాధాకిషన్ దమానీ అంటే దేశీయ స్టాక్ మార్కెట్లలో తెలియని వారు ఉండరు. ఎందుకంటే ఆయన దివంగత బిగ్‌బుల్ గురువు. విజయవంతమైన స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్. పైగా ప్రస్తుతం ఆయన స్థాపించిన





డీమార్ట్ సూపర్ మార్కెట్లు దేశంలో విపరీతంగా పాపులర్ అయ్యాయి. వీటిని ఆయన అవెన్యూ సూపర్ మార్కెట్ పేరుతో నిర్వహిస్తున్నారు. తాజాగా ఇండియాకు చెందిన ఫోర్బ్స్ జాబితాలో సంపన్నుడిగా 8వ స్థానంలో నిలిచారు. అతను ఒక గది ఇంటి నుంచి, గ్రాడ్యుయేషన్‌ను సగంలోనే నిలిపేసిన స్థాయి నుంచి రోజు కోట్లు సంపాదించే స్థాయికి ఆయన చేరుకున్నారు. దీనికి కారణం ఆయన సొంత పెట్టుబడి సంస్థ బ్రైట్ స్టార్ ఇన్వెస్ట్‌మెంట్స్ ద్వారా సంపాదిస్తున్న లాభం. ఆయన మొత్తంఆస్తులవిలువ రూ.1.25 లక్షల కోట్లుగా ఉంది. ముంబై విశ్వవిద్యాలయం నుంచి తన బికామ్ చదువు మధ్యలోనే ముగించి, తండ్రికి వ్యాపారంలో సాయం చేయడం ప్రారంభించారు. తండ్రి మరణం తర్వాత స్టాక్‌బ్రోకర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించి, ఇన్వెస్టర్‌గా మారారు. ట్రేడింగ్‌లో గొప్ప లాభాలను సంపాదించారు. 1990 చివర్లో మార్కెట్ నుంచి రిటైల్ రంగానికి మారారు. మొదట నవీ ముంబైలోని అప్నా బజార్ ఫ్రాంచైజీని తీసుకోవడం ద్వారా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలోనే విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదిగారు. దమానీ సెంచరీ సిల్క్స్, ఇండియన్ సిమెంట్, విఎస్‌టి ఇండస్ట్రీస్, టివి టుడే నెట్‌వర్క్, బ్లూడార్ట్, సుందరం ఫైనాన్స్ 3ఎం ఇండియా వంటి కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. ఇప్పటికీ ఆయన పోర్ట్‌ఫోలియోను చాలా మంది ఇన్వెస్టర్లు గమనిస్తూ అనుకరిస్తూనే ఉంటారు. తొలి డీమార్ట్ స్టోర్ 15 మే 2002న ముంబైలోని పొవైలో ప్రారంభించారు. అప్పుడు ప్రారంభమైన ఆయన ప్రయాణం ఇప్పుడు ఈ సూపర్ మార్కెట్స్ దేశంలోని మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లకు విస్తరించాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 306 స్టోర్లను డీమార్ట్ కలిగి ఉంది. గత ఆర్థిక సంవత్సరం రూ.10,300 కోట్ల కంటే ఎక్కువ ఆదాయాన్ని నమోదు చేసిన మొత్తంగా రూ.589 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది.

## ఆర్‌బిఐ నిర్ణయంతో కొన్ని స్టాక్స్‌కు లాభాలే


**ముంబై, ఏప్రిల్ 9:** మే 2022 నుంచి ఇప్పటి వరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన ద్రవ్య పరపతి విధానంలో రెపోరేటును పెంచుతూనే వచ్చింది. ఈ క్రమంలో వడ్డీరేట్లను 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు ఈ విధానాన్ని ఇప్పటివరకు ఆర్‌బిఐ అవలంబిస్తూ వచ్చింది. అయితే కొత్త ఆర్థిక సంవత్సరంలో జరిగిన తొలి సమావేశంలో మాత్రం రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. వడ్డీరేట్లను మరింతగా పెంచితే ఆర్థిక వ్యవస్థలో లిక్విడిటీ సరఫరా ఇబ్బందులు ఏర్పడతాయని అవి పరోక్షంగా డిమాండ్, ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారి తీస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసిన వేళ శక్తికాంతదాస్ కూడా అందుకు అనుగుణంగా చర్యలుతీసుకున్నారు. ఈ క్రమంలో కొందరు స్వల్పంగా రేట్ల పెంపు చేయడం జరగవచ్చని భావించారు. వడ్డీరేట్ల పెంపుపై రిజర్వ్ బ్యాంకు తాజాగా తీసుకున్న బ్రేక్ కొన్ని కంపెనీలకు మాత్రం భారీగా కలిసొచ్చే అంశంగా ఉంది. ద్రవ్యోల్బణం క్రమంగా చల్లబడుతుందని సెంట్రల్ బ్యాంకు గట్టి సంకేతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇది కొన్ని రంగాలకు సానుకూలంగా మారనుంది. ఆర్‌బిఐ రేట్లను పెంచకూడదని తీసుకున్న నిర్ణయం, ప్రధానంగా పెద్ద డెట్ కంపెనీలు, గ్రోత్ స్టాక్స్, స్మాల్ అండ్ మిడ్ క్యాప్ స్పేస్ కంపెనీలు మధ్యస్థ కాలంలో కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియల్‌ఎస్టేట్ వంటి రంగాలకు కొంత ఉపశమనం లభించనుంది. ఈ కారణంగా మార్కెట్లోని కొన్ని కంపెనీల షేర్లు స్వల్ప కాలంలో తమ ఇన్వెస్టర్లకు దాదాపు 15 శాతం లాభాన్ని అందించనున్నాయి. ఐసిఐసిఐ బ్యాంకు, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ముత్తూట్‌ఫైనాన్స్, పిఎఫ్‌సి, ఆదిత్య బిర్లా కేపిటల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, టాటా మోటార్స్ కంపెనీల షేర్లు లాభాలను అందిస్తాయని బ్రోకరేజ్ సంస్థలు అభిప్రాయ పడుతున్నాయి.





## రెడ్‌క్రాస్‌లో 1500 మందిపై వేటు!

**ముంబై, ఏప్రిల్ 9:** ఆర్థిక మాంద్యం వస్తుందన్న అంచనాతో చాలా కంపెనీలు ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఇందులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇప్పటికే పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కొంత మందిని తొలగించాయి. ఐటి సంస్థలే కాకుండా ఇతర రంగాల్లో కూడా తొలగింపులు కొనసాగుతున్నాయి. తాజాగా అత్యవసర పరిస్థితుల్లో సాయం చేసే రెడ్‌క్రాస్ సంస్థ పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. వచ్చే సంవత్సరం నాటికి మొత్తం 1500 మంది ఉద్యోగులను తొలగించబోతున్నట్లు రెడ్‌క్రాస్ వెల్లడించింది. నిధుల కొరత కారణంగా సంస్థ ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది. గత కొద్ది కాలంగా రెడ్‌క్రాస్ లేఆఫ్స్ నిధులు కొరత ఎదుర్కొంటుంది. అందుకే ఖర్చులను తగ్గించుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇనిస్టిట్యూట్ తన ఖర్చులో కోట్లను తగ్గించుకోవడానికి వచ్చే యేడాది నాటికి 1500 మంది ఉద్యోగులను తొలగించాలని నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని ఓ ప్రకటనలో తెలిపింది. మార్చి 30న జరిగిన బోర్డు సమావేశంలోనే ఈ రిట్రెంచ్‌మెంట్ నిర్ణయానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రెడ్‌క్రాస్ వివరించింది. రెడ్‌క్రాస్ ప్రపంచ వ్యాప్తంగా 20 ప్రదేశాలలో నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ అన్ని నిర్ణయాల ద్వారా రెడ్‌క్రాస్ తన నిధులను ఆదా చేయడానికి ప్రయత్నం చేస్తోంది. ప్రపంచ మాంద్యం కారణంగా రెడ్‌క్రాస్ వంటి సంస్థలకు ఈ సారి తక్కువ నిధులు అందుతున్నాయి. అందుకే ఖర్చులను తగ్గించుకోవాలనుకుంటున్నారు. రెడ్‌క్రాస్ సంస్థ యుద్ధం లేదా విపత్తు ప్రభావిత ప్రాంతాలలో ఉన్న ప్రజలకు మానవతా సహాయం అందించే అంతర్జాతీయ సంస్థగా గుర్తింపు పొందింది.





## వేతనాల్లో కోతకు మెక్ డొనాల్డ్స్ సిద్ధం!

**చికాగో, ఏప్రిల్ 9:** ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంట్ కంపెనీ మెక్ డొనాల్డ్స్ ఇటీవల ఉద్యోగుల తొలగింపునకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసిందే. అయితే ఇప్పుడు అదనంగా కంపెనీలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగుల వేతనాలను తగ్గించనున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఒక నివేదిక వెల్లడించింది. ఉద్యోగాల కోతలతో పాటు, జీతాల తగ్గింపు ద్వారా ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కోవచ్చని కంపెనీ భావిస్తోంది. కంపెనీ ఇప్పటికే అమెరికాలోని అన్ని కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేసింది. ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తారో కంపెనీ ప్రకటించనప్పటికీ, నివేదికల ప్రకారం ఈ తొలగింపుల సంఖ్య వందల్లో ఉంటుందని తెలుస్తోంది. కార్పొరేట్, ఇతర కార్యాలయాలు అలాగే కంపెనీ యాజమాన్యంలో నిర్వహించబడే రెస్టారెంట్లలో 1,50,000 మంది ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. చికాగో ప్రధాన కార్యాలయంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఫీల్డ్ ఆఫీసులలో, మార్కెటింగ్ సహా అన్ని విభాగాలలో ఉద్యోగుల తొలగింపులు ఉండనున్నట్లు సమాచారం.



## వాణిజ్యం

## టెక్ స్టార్టప్‌లకు తగ్గిన నిధులు

**ముంబై, ఏప్రిల్ 9:** భారత టెక్ స్టార్టప్ కంపెనీలు నిధుల కొరత సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నియంత్రణ మార్పులు, నిధుల లభ్యత తగ్గడం, పెరుగుతున్న వడ్డీరేట్లు, పశ్చిమ దేశాల్లో నెలకొన్న మాంద్యం, సరఫరా ఆందోళనల కారణంగా పెట్టుబడిదారులు భారత వ్యాపారాలలో పెట్టుబడులకు దూరంగా ఉన్నారు. మార్కెట్ పరిశోధనా సంస్థ ట్రాక్సన్ తాజా గణాంకాల ప్రకారం, 2023 మొదటి త్రైమాసికంలో టెక్ విభాగంలో మొత్తం రూ.23 వేల కోట్ల విలువైన నిధులు వచ్చి చేరాయి. ఇది 2022 నాటితో పోలిస్తే 75శాతానికిపైగా క్షీణించాయి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల మధ్య ఖర్చు నియంత్రణ కలిగిన బలమైన వ్యాపారవ్యూహం, లాభదాయకతపై దృష్టిసారించిన కంపెనీలకు మాత్రమే నిధులు వచ్చే వీలుందని ప్రముఖ వెంచర్ కేపిటల్ సంస్థ 35 నార్త్ వెంచర్స్ వ్యవస్థాపకుడు మిలన్ శర్మ తెలిపారు. కంపెనీలు వ్యయాన్ని నియంత్రిస్తూ, సామర్థ్యాన్ని మెరుగుపరిచి, పెట్టుబడులను ఆకర్షించే విధంగా వినియోగదారు సంతృప్త వాతావరణాన్ని కలిగి ఉండాలని కూడా పేర్కొన్నారు.





## రికార్డుస్థాయికి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**బెంగళూరు, ఏప్రిల్ 9:** మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రికార్డుస్థాయిలో రూ.85 వేల కోట్లకుపైగా విలువైన స్మార్ట్ ఫోన్‌లను ఎగుమతి చేసినట్లు పరిశ్రమ గణాంకాలు శనివారం వెల్లడించాయి. ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసిఇఎ) నివేదిక ప్రకారం, స్థానికంగా తయారీకి లభిస్తున్న ప్రోత్సాహం, ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్‌ల ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 10 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులను అధిగమించినట్లు ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ నివేదిక పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే భారత దేశం నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. ప్రధానంగా భారత్ నుంచి మొబైల్ ఫోన్‌లు ఎగుమతి అవుతున్న దేశాల్లో యుఎఇ, ఎస్, నెదర్లాండ్స్, యుకె, ఇటలీ మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. ప్రస్తుతం భారత్‌లో అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్‌లలో 97శాతానికిపైగా స్థానికంగా ఉత్పత్తి అవుతున్నవే ఉన్నాయి. ఇప్పుడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ తయారీదారుగా ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ఈ యేడాది దేశీయ మొబైల్‌ఫోన్ ఎగుమతులు రూ.లక్ష కోట్లు దాటుతుందని 2023 సంవత్సరం ఒక మైలురాయిగా ఉంటుందని ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.



## ఆతిథ్య రంగంలో పెరుగుతున్న కొలువులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** గత కొన్ని నెలలుగా వివిధ రంగాల్లో తొలగింపుల కారణంగా చాలా మంది ఉద్యోగాలు కోల్పోతున్న సమయంలో దేశీయ ఆతిథ్య రంగం వేలాది మందిని నియమించుకుంటోంది. కరోనా మహమ్మారి ప్రభావం తగ్గిపోవడం, వ్యాపార కార్యకలాపాలు మెరుగుపడిన నేపథ్యంలో సంస్థలు కొత్త వారిని తీసుకుంటున్నాయి. ఇటీవల కొత్తహోటళ్ల ప్రారంభం ద్వారా కొవిడ్ సమయంలో తొలగించిన వారి స్థానాలను తిరిగి భర్తీ చేస్తున్నాయి. కొత్త నియామకాల్లో అత్యధికంగా మహిళా ఉద్యోగులను తీసుకుంటున్నట్లు కంపెనీలు చెబుతున్నాయి. ప్రముఖ లెమన్ ట్రీ హోటల్స్ హెచ్ఆర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ యేడాది తాము కొత్తగా 2వేల మందిని నియమించనున్నట్లు చెప్పారు. అలాగే 2024 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 15శాతం, 2026 సమయానికి 30శాతం మహిళలే ఉండేలా ప్రణాళిక కలిగి ఉన్నట్లు ఆయన తెలిపారు. విస్తరణలో భాగంగా 800-900 మంది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని లీలా ప్యాలెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.